




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త








epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

8-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 98 పేజీలు: 10+4 వెల: 6.50







మంగళవారం సాయంత్రం హైదరాబాద్ వచ్చిన ప్రధాని మోడీని రాజ్‌భవన్‌లో కలుసుకున్న పివి కుటుంబ సభ్యులు వాణిదేవి, రాజేశ్వరరావు తదితరులు

# చీకటి ఒప్పందం

>>సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ సంస్థల అధిపతులైన ఆదాని, అంబాలనీలకు కట్టబెట్టారని మోడి ప్రభుత్వంపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. దేశంలోని రైతంగాన్ని మోడి మోసం చేసి నల్ల చట్టాలను తీసుకొచ్చారని అన్నదాతలు తిరగబడితే నల్ల చట్టాలను రద్దు చేశారని సంవత్సరానికి రెండు కోట్ల ఇస్తానన్న మోడి నిరుద్యోగులను నిండాముంచారని ప్రతి నిత్యవసర వస్తువుపైన జీఎస్టీ పేర పన్నులు విధించారని శ్రీరామున్ని పేటెంట్‌గా మార్చుకొని దేశ ప్రజలను ఓట్లు అడుగుతున్నారని, సెక్యులర్‌గా ఉన్న భారతదేశాన్ని మతవిద్వేశాలు రెచ్చగొట్టే ఆర్ఎస్ఎస్ చేతుల్లో మోది, హమీద్‌షాలు కీలుబొమ్మలు అయ్యారని సీఎం రేవంత్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. దేశంలో ఉన్న సహజ వనరులను విధ్వంసం చేయడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలను ప్రధాని మోడి మోసం చేశారని, భారత దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ఒక ఉన్నత స్థానంలో ఉన్న ప్రధాని మోడి హమీద్‌షాలు రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసమో ప్రజలు ఆలోచించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. రాజ్యాంగాన్ని సైతం అపహాస్యం చేస్తూ మూడోసారి మోది ప్రధాని మోడి అయితే భారతరాజ్యాంగాన్ని రద్దు చేస్తారని పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రధాని నరేంద్రమోడి కేవలం గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికే కృషి చేశారని దేశానికా మోడి ప్రధాని తన సొంత రాష్ట్రానికా అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.నేడు ఓరుగల్లుకు వస్తున్న ప్రధాని ఓరుగల్లు ప్రజలకు సమాధానం చెప్పిన తర్వాతే అడుగు పెట్టాలని, కాజిపేటకు రైల్వే కోచ్ ప్యాక్టరీ ఇస్తామని చెప్పి తన సొంత రాష్ట్రానికి తరలించారని పది సంవత్సరాలలో మామునూరు ఏయిర్‌పోర్టు పునరుద్దరణను విస్మరించారని బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మిస్తామని మాట తప్పారని జిల్లాకో నవోదయ పాఠశాలను ఇస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం మాట తప్పిందని విద్యా, వైద్యాన్ని విస్మరించారని మోడీ ప్రభుత్వంపై రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. ఓరుగల్లులో భూములు కాజేసిన అనకొండ గత పది సంవత్సరాలలో వర్దన్నపేటలో శాసన సభ్యునిగా కొనసాగిన ప్రస్తుత బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్‌తో గులాభి పార్టీ కొమ్మక్కై దిష్టిబొమ్మలాగా డాక్టర్ సుధీర్‌కుమార్‌కు బిఆర్ఎస్ టిక్కెట్ ప్రకటించి బలిపశువును చేశారని వరంగల్ పార్లమెంట్‌లో బిఆర్ఎస్ వాళ్లు కమలం గుర్తుకు ఓట్లు వేయాలని కుట్ర పన్నుతున్నారని ఆ కుట్రలను బిఆర్ఎస్ కార్యకర్తలు సైతం తిప్పి కొట్టాలని ఇక్కడ మాజీ మంత్రి ఎర్రబెల్లి, కేటిఆర్, కేసిఆర్‌లు ఆరూరి రమేష్‌ను గెలిపించాలని చూస్తున్నారని కాని ఓరుగల్లు చైతన్యవంతమైన ఓరుగల్లు ప్రజలు లక్ష మెజార్టీ గైపా కడియం కావ్యకు ఇబ్బబోతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మే 13న జరుగు లోక్‌సభ ఎన్నికల్లో కడియం కావ్యను గెలిపించడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని డిసెంబర్‌లో జరిగిన సెమీ ఫైనల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు గెలిపించారని ఆదమరిచి ఉండవద్దని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుకు సీఎం రేవంత్‌రెడ్డి చురకలు అంటించారు. ఈ నాలుగు రోజులు కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# నడి వేసవిలో కుండపోత

>> ఆ సమయంలో టెంట్ల కింద కార్యకర్తలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. వర్షం కారణంగా సిఎం సభ వాయిదా పడింది. అయితే ఇదే రోజు మంథనిలో బిజెపి బహిరంగ సభను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ హాజరవుతుండగా, అన్ని ఏర్పాట్లు చేశారు. కొద్దిసేపట్లో ఆయన ప్రసంగిస్తారని భావిస్తున్న తరుణంలో భారీ ఈదురుగాలులతో టెంట్లు మొత్తం కూలిపోయాయి. మరోపక్క కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మండలాల్లో భారీ ఈదురుగాలులు వీచాయి. ఆకాశం మేఘావృతమై ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. గతకొన్ని రోజులుగా ఎండవేడిమితో కూడిన వర్షం కురిసింది. దీంతో అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. కరీంనగర్‌తో పాటు హుజురాబాద్‌లో ఒక్కసారిగా ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. నిన్న మొన్నటిదాకా 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైన నల్లగొండ, సూర్యపేట, ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు కొద్దిగా దిగొచ్చాయి. ఆయా జిల్లాల్లోని ఒకరెండు చోట్ల మాత్రమే 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైతే... మిగతా చోట్ల 44 లోపే రికార్డ్ అయ్యాయి. అయితే నార్త్‌లో మాత్రం హీట్ ఏమాత్రం తగ్గలేదు. ముఖ్యంగా కోల్‌బెల్ట్ జిల్లాల్లో టెంపరేచర్లు 46 డిగ్రీలకు పైగానే నమోద య్యాయి.

మండువేసవిలో భాగ్యనగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. నిన్నటి వరకు భానుడి భగభగలతో అల్లాడిన నగరవాసులకు ఉపశమనం లభించింది. నగరంలోని చాలా ప్రాంతాల్లో రాత్రి పొద్దుపోయే దాక ఈదురుగాలులు,వడగండ్ల వానతో భారీ వర్షం కురిసింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీసాయి. హైదరాబాద్‌ను భారీ వర్షం,ఈదురుగాలులు అతలాకుతలం చేశాయి. జిహెచ్ఎంసీ పరిధిలోని శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి పరిధిలో మొదట వాన మొదలైంది. అక్కడి నుంచి గచ్చిబౌలి, పటాన్‌చెరు, నిజాంపేట, బాచుపల్లి, ముసాపేట్, చందానగర్, కూకట్‌పల్లి, జూబ్లీహిల్స్, మియాపూర్ సర్కిళ్లకు విస్తరించింది. అటు తార్నాక,ఓయు క్యాంపస్, లాలాపేట్,హబ్సిగూడ,నాచారం, మల్లాపూర్‌లతో సహా పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. అంబర్‌పేట, నల్లకుంట,నాచారం పరిధిలోనూ వాన ముంచెత్తింది. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, పాతబస్తీలోని చార్మినార్, బార్కాస్, బహదూర్ పురా ప్రాంతాల్లోనూ కుండపోతగా వర్షం పడింది. భారీగా వీచిన ఈదురుగాలలతో పలు చోట్ల విరిగిపడ్డాయి. విద్యుత్ తీగలు తెగిపడటంతో చాలా సర్కిళ్లలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఈదురుగాలులతో సికింద్రాబాద్, బోడుప్పల్, పిర్జాదిగూడ, రాయదుర్గం,షేక్‌పేట,య ఖాజా గూడ, సుచిత్ర ఏరియాల్లో సరఫరా నిలిచిపో యింది. చాలాచోట్ల విద్యుత్ సిబ్బంది ముందుగానే కరెంట్ సరఫరా ఆపేశారు. యూసుఫ్‌గూడా శ్రీకృష్ణ నగర్‌లో తన బైక్ కొట్టుకుపోతుండగా ఇతరుల సహాయంతో అతి కష్టం మీద కాపాడుకున్నాడు. నగరంలో భారీ వర్షాల కారణంగా లింగంపల్లి ఫలక్‌నుమా ఎంఎంటిఎస్ రైళ్లు రద్దయ్యాయి. ఇదే సమయంలో నగరంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ప్రజలు ఇళ్లలోకి చేరుకోవడానికి చాలా సమయం పట్టింది. శేరిలింగంపల్లిలో అత్యధికంగా 10.8, సికింద్రాబాద్‌లో 8.4,కెపిహెచ్‌బికాలనీలో 7,గాజుల రామారంలో 4 సెం.మీ. వర్షం కురిసింది. భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. రోడ్లపైనా నీరు నిలిచిపోయింది.

## తక్షణమే సహాయక చర్యలు చేపట్టండి

### జిహెచ్ఎంసి, ట్రాన్స్‌కో, పోలీసు అధికారులకు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే7:** భారీ వర్షం,ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం,ట్రాఫిక్ సమస్యలు,విద్యుత్ అంతరాయాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. వరంగల్ పట్టణంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్కడి నుంచే జిహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్,సిటీ పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ట్రాన్స్‌కో సిఎండి ఎస్.ఏ.ఎం రిజ్వీ,ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. భారీ వర్షాలు,ఈదురుగాలులతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన చేయూతను అందించాలని సూచించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లీయర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు,సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని, సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు.



మంగళవారం అహ్మదాబాద్‌లో ఓటువేసినట్లు చూపుతున్న అమిత్‌షా, కుటుంబ సభ్యులు

# 64.4% పోలింగ్

>>గణాంకాలప్రకారం 61.45 శాతం పోలింగ్ నమోదయినట్లు వెల్లడి అయింది. అయితే క్యూల్లో ఇంకా ఓటర్లు నిలిచి ఉండటంతో పూర్తి అయిన తర్వాత మరింతగాపెరిగే అవకాశం ఉంది. మూడోదశతో మొత్తం 543 లోక్‌సభ నియోజకవర్గాల్లో సగానికిపైగా పూర్తి అయ్యాయి. మహారాష్ట్రలో 48 స్థానాల్లో 11 స్థానాలు మంగలవారం పోలింగ్‌కు వచ్చాయి. బారామతిలో పవార్‌వర్సెస్‌పవార్ వర్గాలుపోటీపడుతున్నాయి. అసోంలో నాలుగు, బీహార్‌లో ఐదు, ఛత్తీస్‌ఘర్‌లో ఏడు, గోవాలోరెండు, గుజరాత్‌లో 25, కర్ణాటకలో 14, మధ్యప్రదేశ్‌లో ఎనిమిది, మహ రాష్ట్రలో 11, ఉత్తరప్రదేశ్‌లో పది, పశ్చిమ బెంగాల్‌లోనాలుగు, దాద్రా నాగర్ హవేలి, డామన్ డయ్యూల్లో రెండు స్థానాల్లో మూడో విడత పోలింగ్ జరిగింది. మాయావతి బహుజన్ సమాజ్‌పార్టీ బేతుల్ అభ్యర్థి మృతిచెందడంతో రెండో విడత జరగాల్సిన ఎన్నిక ఈరోజు జరిగింది. మూడో విడత ఎన్నికల్లో అస్సాం, గోవా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో అత్యధిక శాతం పోలింగ్ జరగింది. 75.01, 74.22శాతం, 73.93శాతం పోలింగ్ నమోదయింది. మధ్యప్రదేశ్‌లో ఒక పోలింగ్‌కేంద్రానికి మొదటిసారి ఓటు హక్కుసాధించిన ఓటర్లు ఒక ప్రత్యేకరథంలో తరలి వచ్చారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు సాంప్రదాయ దుస్తులు ధరించి గిరిజన నృత్యాలతో ఎక్కువప్రదర్శనలు చేసారు. గుజరాత్‌లోని దహోద్‌లో సాంస్కృతిక ప్రదర్శనలతో ఓటర్లకు అభివాదంచేసారు. కొత్తగా పెళ్లి అయిన వారుకూడా పోలింగ్‌కేంద్రాలకు తరలివచ్చారు. కర్ణాటకలో మంత్రి ప్రియాంక్ ఖర్గే సేదామ్, చిత్తాపూర్ నియోజకవర్గాల్లో బిజెపి ఓటర్లకు డబ్బులు పంపిణీచేసిందని ఆరోపించారు.పోలింగ్‌కేంద్రంలో ఎన్సీపీ అభ్యర్థి రూపాలి చకాంకర్ పూజలుచేయడంపై వివాదం చెలరేగింది. పూణె సిటీ పోలీసులకు అందిన ఫిర్యాదుతో కేసు నమోదుచేసారు. చకాంకర్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్, అజిత్‌పవార్ ఎన్సీపీ రాష్ట్ర మహిళా విభాగం ఛైర్మన్‌గా ఉన్నారు.

# నిధులకు బ్రేక్

>>నిధులను విడుదల చేయాలని ఆదేశించింది. మరోపక్క ఇప్పటికే కొనసాగుతున్న పథకాలకు సంబంధించి నగదు బదిలీకి ఎలాంటి ప్రచారం లేకుండా గతంలో అనుమతించినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. గత శాసన సభ ఎన్నికల సమయంలో కూడా అప్పటి ఆర్థిక మంత్రి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గాను రైతు బంధు చెల్లింపులకు అనుమతి నిలిపివేసినట్లు వెర్కొంది. కాగా 5 ఎకరాల పైబడి సాగు భూమి ఉన్న రైతులకు ఈ నెల 6వ తేదీన రైతు బంధు నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు గతంలోనే చెల్లింపులు జరిపింది. ఈ నేపథ్యంలో ఐదు ఎకరాలకు పైబడిన వారికి కూడా రైతు బంధు నిధుల చెల్లింపు ప్రారంభించింది. ఈ మేరకు రైతు ఖాతాల్లో నగదును ప్రభుత్వం జమ చేసింది. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం 2 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు విడుదల చేసింది. మార్చి 28 నాటికి ప్రభుత్వం 64,75,320 మంది లబ్దిదారులకు రైతు బంధు సొమ్ము కింద 5,575 కోట్ల రూపాయలను జమ చేసింది. తాజాగా మిగిలిన రైతులకు నిధులు విడుదల చేయడంలో భాగంగా ఇంత వరకూ మొత్తం 1,11,39,534 ఎకరాలకు సాయం జమ చేసింది.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:07/05/24

DAY - SINGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 843126
2nd Prize Rs.7000/- 12363
3rd Prize Rs.3500/-
03148 04823 08768 19836 32234
46724 62890 80546 83267 93537
4th Prize Rs.200/-
0811 1950 3256 3986 4497 6303 6881
7141 8312 8546
5th Prize Rs.100/-
1721 1919 4645 4798 5244 5342 6139
6537 8344 8697
6th Prize Rs.50/-
0078 2320 4027 6115 7730 8587 9299
0395 2328 4230 6132 7775 8626 9381
0401 2372 4340 6236 7792 8665 9389
0499 2476 4394 6360 7873 8720 9477
0560 2504 4481 6455 7879 8838 9632
0644 2702 5102 6740 8045 8841 9802
0886 2752 5186 6972 8052 8861 9839
0933 2786 5334 7118 8129 8871 9910
1314 2896 5570 7147 8142 8932 9927
1417 3115 5616 7162 8197 8962 9943
1707 3365 5619 7398 8221 9075
2081 3416 5727 7407 8260 9087
2122 3496 5888 7492 8298 9100
2140 3631 6060 7512 8482 9157
2269 3791 6068 7555 8487 9165

DAY - KUIL SERIES Dr No:238
1st Prize Rs.100000/- 291639
2nd Prize Rs.7000/- 41730
3rd Prize Rs.3500/-
10043 20800 28801 32176 33195
48921 55543 73067 83583 97593
4th Prize Rs.200/-
1508 2222 3546 4125 5293 5961 6212
7667 8173 9001
5th Prize Rs.100/-
0096 0574 1260 1319 2013 2301 3186
4003 6874 8804
6th Prize Rs.50/-
0127 1355 2507 3889 5538 6739 8890
0142 1411 2540 4041 5632 6830 8916
0173 1467 2570 4270 5736 7332 8953
0201 1734 2651 4336 5922 7430 9157
0507 1846 2774 4351 6014 7462 9241
0534 1891 2811 4517 6056 7465 9386
0888 1914 2847 4599 6130 7557 9512
0898 1979 3280 4610 6311 7743 9580
0980 1992 3293 4688 6325 7756 9705
1144 2075 3334 5016 6441 7765 9832
1218 2136 3446 5066 6461 8114
1233 2180 3585 5187 6473 8233
1239 2283 3681 5198 6555 8465
1261 2352 3724 5434 6615 8721
1333 2428 3805 5535 6636 8875

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:07/05/24

DAY - ROSA SERIES Dr No:238
1st Prize Rs.100000/- 345599
2nd Prize Rs.7000/- 16824
3rd Prize Rs.3500/-
16545 19739 31448 53390 55304
61447 62693 68711 85945 99767
4th Prize Rs.200/-
1070 1609 2894 3775 4436 6668 7765
8198 8882 8888
5th Prize Rs.100/-
0407 1965 3955 4826 5999 7185 7353
9029 9765 9992
6th Prize Rs.50/-
0004 1615 3350 4545 6734 7681 9013
0075 1668 3367 4616 6917 7814 9019
0091 1866 3509 4991 6974 7839 9067
0302 1913 3618 5038 7013 7901 9073
0315 1991 3652 5166 7224 7980 9114
0587 2020 3703 5305 7266 8027 9132
0588 2243 3880 5582 7296 8057 9336
0591 2361 3903 5685 7338 8060 9343
0635 2367 3938 6000 7358 8116 9779
0845 2475 4047 6411 7382 8183 9895
0860 2713 4110 6437 7426 8194
1056 2754 4178 6485 7428 8421
1133 2957 4352 6586 7448 8564
1200 3087 4416 6627 7473 8906
1204 3344 4542 6726 7548 8930

DAY - DEAR SERIES Dr No:238
1st Prize Rs.100000/- 982570
2nd Prize Rs.7000/- 22345
3rd Prize Rs.3500/-
03583 06446 10934 20926 27539
30787 46104 82093 89405 95607
4th Prize Rs.200/-
0052 0262 1380 1502 1702 2554 3612
5704 9781 9995
5th Prize Rs.100/-
1105 1275 1476 2154 2773 3065 3335
4341 5481 8770
6th Prize Rs.50/-
0127 1617 2930 4241 5407 7241 9177
0255 1655 2939 4259 5424 7284 9398
0289 1832 2964 4263 5436 7317 9441
0531 1846 2982 4275 5523 7700 9493
0569 2115 3027 4419 5666 8187 9549
0638 2293 3098 4800 5726 8309 9568
0860 2301 3197 4914 5828 8367 9900
0932 2408 3261 4923 5884 8437 9907
1015 2465 3381 4924 6132 8498 9929
1034 2466 3387 4953 6621 8501 9999
1041 2596 3598 4975 6731 8625
1079 2648 3676 4980 6737 8652
1253 2748 3714 5177 6785 8758
1317 2754 3739 5231 6867 8842
1418 2810 3960 5255 6928 9043

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:07/05/24

DAY - THANGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 446448
2nd Prize Rs.7000/- 78567
3rd Prize Rs.3500/-
26239 27439 30258 58277 62593
84522 88022 90711 95906 97828
4th Prize Rs.200/-
1991 2777 3879 4345 4769 5129 5962
7767 8318 8583
5th Prize Rs.100/-
0747 2263 3887 5497 5699 5945 6236
7598 8292 8632
6th Prize Rs.50/-
0177 2003 3914 5023 6403 7821 8819
0298 2472 3917 5030 6476 7911 8881
0316 2486 4039 5037 6496 8017 9343
0413 2626 4054 5076 6500 8126 9412
0552 2770 4127 5267 6569 8174 9442
0622 2889 4326 5321 6593 8253 9486
0733 3040 4361 5387 6607 8260 9498
0897 3081 4364 5537 6654 8327 9616
1349 3143 4390 5969 6760 8398 9781
1356 3551 4645 5990 6787 8482 9814
1413 3600 4653 6154 6973 8537
1451 3677 4727 6197 7122 8673
1475 3735 4821 6295 7540 8723
1546 3756 4940 6297 7648 8744
1983 3787 5012 6386 7698 8763

DAY - VAIRAM SERIES Dr No:97
1st Prize Rs.50000/- 638818
2nd Prize Rs.7000/- 67132
3rd Prize Rs.3500/-
04964 05272 29314 33326 41919
50777 61160 74344 74679 82166
4th Prize Rs.200/-
0639 0872 2352 2441 2870 3984 4881
5905 7774 9153
5th Prize Rs.100/-
1403 1984 2081 2667 2671 2886 4012
7121 7135 9240
6th Prize Rs.50/-
0090 1619 2481 3801 5507 7411 8527
0158 1648 2483 3953 5557 7524 8634
0188 1665 2566 4101 5602 7555 8715
0220 1690 2859 4150 6227 7595 8746
0373 1701 2869 4305 6273 7631 8877
0376 1896 3145 4368 6457 7794 8944
0447 2021 3154 4480 6735 7824 9308
0836 2029 3184 4481 6778 7883 9320
0944 2092 3245 4548 6818 7921 9396
1306 2151 3346 4784 6852 8003 9645
1331 2283 3392 4790 6894 8113
1488 2293 3444 4899 6999 8255
1505 2335 3588 5076 7027 8264
1543 2448 3666 5119 7329 8273
1614 2471 3741 5174 7350 8440

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:07/05/24

DAY - NALLANERAM SERIES Dr No:238
1st Prize Rs.50000/- 176936
2nd Prize Rs.7000/- 42270
3rd Prize Rs.3500/-
07833 24210 24299 35075 39949
40317 47651 63114 73543 75501
4th Prize Rs.200/-
1464 2424 5595 6512 7086 7923 8393
8565 8697 9445
5th Prize Rs.100/-
0393 1779 1821 4248 5090 6223 6437
6549 8009 8116
6th Prize Rs.50/-
0151 1994 3533 4987 6162 7168 8583
0247 1998 3578 4998 6210 7169 8669
0257 2079 3742 5141 6273 7213 8753
0373 2134 3746 5302 6324 7459 8789
0507 2190 3786 5402 6461 7927 8808
0629 2569 3847 5435 6533 7972 8918
0633 2732 3879 5520 6708 7980 8950
0641 2806 4183 5547 6782 8094 8982
1015 2927 4186 5561 6804 8131 9190
1138 3027 4263 5652 6818 8151 9449
1188 3099 4335 5792 6863 8220
1190 3205 4518 5803 6944 8263
1462 3295 4752 5832 7001 8354
1646 3304 4907 5873 7138 8363
1906 3385 4969 5978 7157 8498

DAY - MANI SERIES Dr No:97
1st Prize Rs.50000/- 527324
2nd Prize Rs.7000/- 57342
3rd Prize Rs.3500/-
06427 36527 38047 55247 55267
65453 70284 72723 82773 97084
4th Prize Rs.200/-
0953 1667 2685 4106 6364 6808 7769
9089 9243 9323
5th Prize Rs.100/-
0164 1824 3541 4725 5220 6504 6964
8703 9737 9937
6th Prize Rs.50/-
0391 1455 2768 4392 5183 7007 8376
0484 1544 2864 4402 5212 7059 8591
0573 1622 3089 4405 5486 7110 8681
0608 1650 3094 4411 5500 7116 8939
0679 1654 3166 4580 5719 7228 9036
0722 2003 3181 4608 5759 7409 9216
0801 2219 3210 4709 5856 7473 9298
0854 2350 3291 4741 5924 7500 9425
1070 2433 3445 4751 5989 7631 9532
1082 2438 3461 4767 6124 7824 9956
1091 2466 3495 4849 6245 7985
1107 2550 3846 4878 6271 8096
1138 2648 3890 4967 6286 8131
1233 2683 3967 5086 6754 8138
1265 2691 4187 5110 6824 8200

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:07/05/24

DAY - KUMARAN SERIES Dr No:238
1st Prize Rs.50000/- 746892
2nd Prize Rs.7000/- 13635
3rd Prize Rs.3500/-
10485 19836 33420 46653 48148
52574 60306 66351 78192 99336
4th Prize Rs.200/-
0019 0367 3295 5071 5966 6281 7193
7701 7776 9574
5th Prize Rs.100/-
0803 1103 2040 2483 3949 5530 5901
5995 6487 9716
6th Prize Rs.50/-
0040 1555 3641 4911 6089 6953 8963
0088 1578 3708 4961 6103 7082 9011
0145 1606 3710 4971 6114 7407 9022
0159 1723 3796 5044 6307 7495 9068
0371 1758 3848 5235 6331 7559 9233
0424 1787 3889 5265 6418 7564 9263
0753 2016 3916 5281 6510 7678 9353
0772 2053 4236 5359 6517 7916 9354
0919 2195 4298 5517 6640 7936 9507
0924 2218 4456 5526 6693 7980 9974
0967 2763 4477 5598 6713 8035
1137 2796 4577 5664 6731 8188
1210 2817 4608 5815 6768 8641
1328 3158 4651 5937 6856 8672
1516 3314 4731 6006 6906 8838

DAY - VISHNU SERIES Dr No:238
1st Prize Rs.50000/- 578935
2nd Prize Rs.7000/- 94639
3rd Prize Rs.3500/-
01451 07417 13651 27458 36480
39147 40629 44491 71707 72699
4th Prize Rs.200/-
0060 0614 1250 1446 5059 5210 5705
6336 7866 8075
5th Prize Rs.100/-
2115 2135 2435 2760 4208 4563 5263
5325 6621 8575
6th Prize Rs.50/-
0093 1623 2928 4191 5894 7146 9376
0116 1670 2999 4321 5915 7234 9461
0191 1720 3020 4592 6247 7267 9472
0338 1947 3081 4605 6270 7335 9554
0682 2007 3275 4638 6344 7560 9606
0703 2017 3420 4790 6389 7922 9680
0709 2101 3440 4955 6445 8019 9684
0752 2433 3476 5114 6462 8165 9900
0850 2438 3578 5445 6689 8281 9948
1052 2444 3660 5469 6751 8371 9978
1139 2580 3724 5619 6772 8597
1145 2731 3842 5680 7004 8661
1162 2741 3860 5766 7046 8726
1192 2796 3870 5782 7085 8864
1201 2886 3992 5872 7130 8916

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:07/05/24

SWARNALAXMI SERIES Dr No:238
1st Prize Rs.50000/- 241761
2nd Prize Rs.7000/- 37493
3rd Prize Rs.3500/-
13732 25770 34872 44744 59797
63407 71456 81231 92644 99781
4th Prize Rs.200/-
2088 2578 5279 5403 5535 6892 7178
7767 9316 9785
5th Prize Rs.100/-
0452 2212 2510 2801 2929 3370 4589
5151 8102 9047
6th Prize Rs.50/-
0134 1725 2474 3823 5697 7448 9553
0151 1888 2574 3989 5846 7522 9573
0344 1948 2592 4082 5887 7664 9752
0378 1949 2600 4134 6244 7859 9885
0403 1980 2667 4169 6338 7875 9894
0484 1993 2833 4313 6581 7879 9918
0697 2023 2849 4314 6663 8034 9936
1021 2122 2905 4370 6702 8089 9944
1032 2143 3059 4694 6736 8385 9989
1041 2166 3157 4971 6920 8571 9993
1069 2321 3192 4997 7011 8596
1078 2337 3350 5153 7108 8772
1470 2405 3461 5467 7216 9004
1472 2409 3608 5537 7266 9044
1531 2419 3729 5636 7304 9245

DAY - LION SERIES Dr No:97
1st Prize Rs.50000/- 638887
2nd Prize Rs.7000/- 47239
3rd Prize Rs.3500/-
13650 24805 38476 46464 53456
65927 73461 77749 86757 95788
4th Prize Rs.200/-
0158 0502 0768 0878 3706 4201 4370
7464 7663 8719
5th Prize Rs.100/-
2140 2288 2367 2741 5359 5560 7740
8813 9226 9299
6th Prize Rs.50/-
0024 1220 2748 4182 5714 7311 8950
0049 1314 2752 4293 5725 7390 8956
0084 1352 2756 4367 5754 7662 8990
0230 1360 2957 4670 5791 7757 9056
0271 1483 2995 4676 5796 7768 9439
0557 1668 3233 4732 6012 7787 9584
0585 1693 3450 4828 6138 7802 9685
0671 1751 3520 4897 6241 7840 9875
0723 1970 3527 4912 6265 7911 9888
0762 2100 3661 5017 6463 8361 9974
0831 2139 3752 5116 6473 8504
0972 2160 3762 5219 6484 8594
1049 2334 3765 5433 6509 8611
1090 2542 3970 5468 7068 8644
1168 2615 4105 5548 7100 8827

## మే 13, జూన్ 4న వేతనంతో కూడిన సెలవులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే7:** తెలంగాణలో మే 13న పార్లమెంట్ ఎన్నికలు,సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికకు పోలింగ్ జరగనున్న విషయం తెలిసిందే. కాగా, ఫలితాలు జూన్ 4న తేలనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కారు ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఈ రెండు రోజులను వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లు,జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. అయితే, రాష్ట్ర వ్యాప్తంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఇటీవల ఇసి పోలింగ్ సమయాన్ని ఉదయం 7 గంటల నుంచి 6 గంటల వరకు పొడిగించిన విషయం తెలిసిందే. ఇక సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసే వారిపై సీరియస్ యాక్షన్స్ ఉంటాయని ఇసి తాజాగా హెచ్చరించిన విషయం తెలిసిందే.

# ప్రచారం గరం.. గరం

>>కరీంనగర్ జనజాతర సభ రద్దు అయినప్పటికీ, సాయంత్రం వరంగల్ ఈస్ట్ రోడ్ షో, వరంగల్ ఈస్ట్ రోడ్‌షోలకు,కార్నర్ మీటింగ్‌లకు హాజరయ్యారు. 8న ఆర్మూర్,నిజామాబాద్ నియోజకవర్గాల్లో పర్యటించి రోడ్‌షోలకు,కార్నర్ మీటింగ్‌లకు హాజరు కానున్నారు. ఇదిలా ఉండగా, 9న రాహుల్‌గాంధీ, 10న ప్రియాంక గాంధీ తెలంగాణలో ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. రాహుల్‌గాంధీ నర్సాపూర్ జనజాతర సభ,సరూర్‌నగర్ స్టేడియంలో జనజాతర సభలకు హాజరవుతున్నారు.ప్రియాంక ఉదయం నుంచే ప్రచార సభల్లో పాల్గొంటారు, ఆ రోజు కామారెడ్డి జనజాతర, తాండూరు జనజాతర సభలలో పాల్గొంటారు. తర్వాత కూకట్‌పల్లి,శేరిలింగంపల్లి,మణికొండ రోడ్‌షోలలో పాల్గొంటారు. 11న పఠాన్‌చెరులో కార్నర్ మీటింగ్‌లో సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొంటారు. అదే రోజు మక్తల్‌లో జనజాతర సభలో పాల్గొని తన ప్రచారాని ముగిస్తారు.

ఏపీలో అసెంబ్లీతో పాటు లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఏపీలో టిడిపి, బిజెపి,జనసేన కలిసి పోటీ చేస్తున్నాయి ఈనేపథ్యంలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కలిసి ప్రచారం చేస్తున్నారు. వారికి తోడుగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా కూడా వచ్చి ప్రచారం చేయడంతో ఎపిలో రాజకీయ హీట్ పెరిగింది. ఎపిలో ప్రస్తుత ముఖ్యమంత్రి, వైఎస్సార్సీ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి తన పార్టీని ఒంటరిగానే బరిలోకి దింపినప్పటికీ ఎక్కడా ప్రచార హోరు తగ్గకుండా చూసుకుంటున్నారు. కాంగ్రెస్ ఎపి అధ్యక్షురాలు షర్మిల కూడా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం జోరుగా ప్రచారం చేస్తున్నారు.

# నష్టం ఎంతెంత?

>> పరిశీలించారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో జరిగిన వైఫల్యాలను అదేవిధంగా పనిచేసి ఇంజనీరింగ్‌అధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. దాదాపు మూడు గంటల పాటు బ్యారేజీ వద్ద ఉన్న చంద్రఘోష్ కమిటి పూర్తివివరాలు సేకరించారు. అదేవిధంగా బ్యారేజీకి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం చంద్రఘోష్ కమిటీ ఎన్‌టిపిసిలో బసచేసి నేడు బుధవారం అన్నారం బ్యారేజీని పరిశీలించనున్నారు.

**ఎన్‌డిఎస్ఎ మధ్యంతర నివేదిక**

మేడిగడ్డ బ్యారేజి పునాదికి ఉపయోగించిన సెకాంట్‌పైల్,పామెట్రిక్ జాయింట్ ఎగువ,దిగువ ప్రవాహ దిశలో ఉన్న నిర్మాణాల పటిష్టతను మదింపు చేసి నిర్ధారణచేసుకొని ఋతుపవనాలు వచ్చేలోగా బ్యారేజికి మరింత నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని ఎన్‌డిఎస్ఎ మధ్యంతర నివేదిక రాష్ట్ర నీటి పారుదల శాఖకు పంపింది. ప్లింత్‌స్లాబ్ దెబ్బతిన్నది,కూలిపోయినది,మిగిలి ఉన్నది మొత్తం కూడా తొలగించాలని నది గర్భంలో తొలగిపోయిన ఇసుక కారణంగా ఏర్పడిన లోపాలు ఇన్వర్టడ్ ఫిల్టర్ ఏర్పాటు చేసి అవసరానికి సరిపడునట్లుగా దానిని లెవల్ చేయాలి సూచించారు. వర్షాకాలంలో గేట్లపై ఒత్తిడి తగ్గించడానికి వాటిని పూర్తిగా ఎత్తి వుంచాలని సూచించారు.రేడియల్ గేట్లలోని స్కిన్‌ప్లేట్, గిర్డర్, ట్రూనియన్ బ్రాకెట్ ట్రూనియన్ వంటి అనేక సరిచూసుకోవాలని చెప్పారు. బ్యారేజి ఎనిమిది బ్లాకుల్లో నుంచి నీటి ప్రవాహం సాఫీగా సాగేందుకు ఎగువ దిగువ ప్రాంతాల్లో అడ్డంకులు ఏవైనా వుంటే తొలగించాలని సూచించారు. మేడిగడ్డ బ్యారేజి గేట్లు వర్షాకాలంలో ఎత్తి వుంచాలని సూచించారు. మేడిగడ్డ బ్యారేజిలో నీళ్ల నిలిపి వుంచరాదని తెలిపారు.అన్నారం,సుందిళ్ల బ్యారేజిలకు ఎగువన 5 కిమి దిగువన 5కి.మి నది ప్రవాహం అంతర్గత నదిలో ఉన్న తనిఖీ చేయాలని సూచించారు. మేడిగడ్డ బ్యారేజికి మరింత నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలు జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికారసంస్థ చంద్రశేఖర్ అయ్యార్ నేతృత్వంలో నిపుణులకమిటి మధ్యంతర నివేదికలో పేర్కొంది. పూర్తి నివేదిక రావడానికి సమయం పడుతుండటంతో వర్షాకాలంలో తాత్కాలిక మరమ్మతులు చేయకపోతే బ్యారేజికి మరింత నష్టం వాటిల్లే పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు అన్నారం బ్యారేజి దెబ్బతిన్న సిసి బ్లాక్‌లుకూడా తొలగించాలని సూచించింది.

## వారం - వర్జ్యం

తేది : 08-05-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
అమావాస్య ఉ.8.52, భరణి మ.1.33
వర్జ్యం రా.12.44-2.13,
దు.సా.ఉ.11.47-12.38
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామితో స్వల్ప స్పర్థలు చోటు చేసుకుంటాయి.మీలోని ఉత్సాహాన్ని మరింతగా పెంచుతాయి.

**వృషభం :** వ్యాపారంలో ఒడి దుడుకులు చోటు చేసుకుంటాయి. పలువురి ప్రశంసలను అందుకుంటారు.

**మిథునం:** ఆర్థిక వ్యవహారాలు సానుకూలంగా ఉండటం ఊరటను కలిగిస్తాయి. మీకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పరచుకుంటారు.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులు అండగా నిలుస్తారు. సాంకేతిక పరమైన ఇబ్బందులు చోటు చేసుకుంటాయి.

**సింహం :**ఆర్థిక వ్యవహారాలు సానుకూలంగా ఉండటం ఊరటను కలిగిస్తుంది. రాజకీయాలు అమితంగా ఆకర్షిస్తాయి.

**కన్య :** శత్రువుల వ్యూహాలను భగ్నం చేస్తారు. నూతన వ్యక్తుల తోటి పరిచయాలు ఏర్పడతాయి.

**తుల :** పూర్వపు మిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:**పనులలో ఎదురైన పనులలో ఆటంకాలు తొలగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులలో సన్నిహితుల సహాయం తీసుకుంటారు. మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం :** సంఘంలో గౌరవం లభిస్తుంది. చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కుంభం :** ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ది పొందుతారు. బంధువుల ద్వారా శుభవార్తలు వింటారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది. ఋణాలు తీరుస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

8-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 98 పేజీలు: 10+4 వెల: 6.50

నిలిచిపోయిన సునీత రోదసి యాత్ర

నేను ముస్లింలకు వ్యతిరేకం కాదు: ప్రధాని మోడీ

5లో

# నడివేసవిలో కుండపోత



మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్‌లోని రహదారులు చెరువుల్లా మారిన దృశ్యం

## హైదరాబాద్ సహా రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షం

## రాజధానిలో కూలిన చెట్లు, తెగిన విద్యుత్ తీగలు

## సభలకు బ్రేక్.. పార్టీలను కలవరపెట్టిన ఈదురుగాలులు

## కరీంనగర్‌లో సిఎం, బిజెపి సభలు రద్దు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే7:** తెలంగాణ రాష్ట్ర మంతటా మంగళవారం సాయంత్రం ఉన్న పళంగా వాతావరణం మారిపోయింది. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో అల్లాడుతున్న రాష్ట్ర ప్రజలకు వరుణిడిరాక ఉపశమనం కలిగించింది. ఒక్క సారిగా వాతావరణం చల్లబడటంతో వేసవి తాపం నుంచి ప్రజలకు ఊరట కలిగించింది. హైదరాబాద్‌తో సహా తెలంగాణ లోని పలు జిల్లాల్లో ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పలుచోట్ల ఈదురుగాలులతో ఒక్కసారిగా వాతా వరణం మారిపోయింది. ఎన్నికల వేడి పుంజుకున్న తరుణంలో భారీ ఈదురుగాలు పార్టీలను కలవరపెడుతున్నాయి. ఉమ్మడి కరీంనగర్,కుమురం భీమ్ ఆసిఫాబాద్, ములుగు జిల్లాల్లో పలు చోట్ల ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షం పడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మానుకొండూర్, హుజురాబాద్, పెదపల్లి,మల్యాల,పెగడపల్లి,వేములవాడలో,ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోని వాజేడు, వెంకటాపురం, మంగపేట,ములుగు జిల్లా లోని ఏటూరునాగారం,తాడ్వాయి మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొనాల్సిన కాంగ్రెస్ జనజాతర సభ కోసం కరీంనగర్ ఎస్‌ఆర్‌ఆర్ డిగ్రీ కాలేజీ మైదానంలో ఏర్పాటుచేసిన టెంట్లు కుప్పకూలాయి. ఈదురు గాలులు ధాటికి కుర్చీలు చెల్లా చెదురయ్యాయి. >>2

# వెల్లడైన మోడీ, కెసిఆర్ చీకటి ఒప్పందం

## ఢిల్లీలో మోడీని, తెలంగాణలో కెసిఆర్‌ను తరిమి కొట్టండి

## అదానీ, అంబానీలకు కేంద్రం ఆస్తులను కట్టబెట్టి, తెలంగాణకు మొండిచేయి చూపిన మోడీ

## ఓరుగల్లును అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా

## హన్మకొండ చౌరస్తా మీటింగ్‌లో సిఎం రేవంత్



మంగళవారం హన్మకొండ చౌరస్తా మీటింగ్‌లో మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** కడియం కావ్యను ఓరుగల్లు ప్రజల భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధిలో ఓరుగల్లును పరుగులు పెట్టించేందుకు సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మోడి, కేసిఆర్ చీకటి ఒప్పందాన్ని తెలంగాణ ప్రజలు గుర్తించారని ఢిల్లీలో మోడిని, తెలంగాణలో కేడి కేసిఆర్‌ను బండకేసి కొట్టాలని ఓరుగల్లు పార్లమెంట్ ప్రజలకు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలప్రచారంలో భాగంగా బుదవారం సాయంత్రం హన్మకొండ చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి ఓరుగల్లు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర విభజనల హామీలను విస్మరించి కేంద్ర ప్రభుత్వ ఆస్తులను >>2

# రైతుబంధు నిధులకు బ్రేక్

## పోలింగ్ తర్వాతే విడుదల చేయాలన్న ఇసి

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతు బంధు పెట్టుబడి సాయంతో కేంద్ర ఎన్నికల సంఘం బ్రేక్ వేసింది. లోక్ సభ ఎన్నికల తర్వాతే రైతులకు నిధులను విడుదల చేయాలని తెలంగాణ సర్కార్‌ను ఆదేశించింది. కాగా ఈ నెల తొమ్మిదవ తేదీ లోపు అందరికీ రైతు బంధు పెట్టుబడి నిధులను చెల్లింపులు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై ఎన్ వేణుకుమార్ అనే వ్యక్తి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీంతో రైతు బంధు ఆర్థిక సాయంపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యల వివరాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నుండి కేంద్ర ఎన్నికల సంఘం నివేదికను తెప్పించుకుంది. సిఎం రేవంతరెడ్డి తొమ్మితో తేదీ లోపుగా రైతు బంధు చెల్లింపులు పూర్తి చేస్తామని చెప్పడం ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కిందికి వస్తుందని కేంద్ర ఎన్నికల సంఘం తేల్చి చెప్పింది. ఈ నెల 13వ తేదీన జరిగే లోక్ సభ ఎన్నికల పోలింగ్‌తర్వాతే రైతుబంధు >>2

# ప్రచారం గరం.. గరం

## హైదరాబాద్ చేరుకున్న ప్రధాని మోడీ

## నేడు వేములవాడ, వరంగల్ సభలకు హాజరు

## రేపు రాహుల్‌గాంధీ, 10న ప్రియాంక రాక

## 11న కెసిఆర్ భారీ బహిరంగ సభ

## రాష్ట్రంలో పతాక స్థాయికి చేరిన ప్రచారాలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే7:** మంగళవారం మూడో దశకు సంబంధించి దేశంలో 11 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 93 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. నాల్గోవ దశకు సంబంధించి మన తెలుగు రాష్ట్రాలతో సహా మరికొన్ని రాష్ట్రాల్లో ఈనెల 13న పోలింగ్ జరగనుంది. నిబంధనల మేరకు ఆంధ్రప్రదేశ్,తెలంగాణలో ఈనెల 11న సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగియనుంది. దీంతో రెండు రాష్ట్రాల్లో ప్రచార హోరు పతాక స్థాయికి చేరుకుంది. మరో నాలుగు రోజులు మాత్రమే ప్రచారానికి సమయం ఉండటంతో వేగంగా ఆయా పార్టీల అధినేతలు, అగ్రనేతలు, స్థానిక నేతలు,అభ్యర్థులు జోరుగా తమనే గెలిపించండీ అంటూ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. బిజెపికి సంబంధించి ఢిల్లీ నుంచి ప్రధాని నరేంద్రమోడీతో సహా పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల నుంచి ముఖ్యమంత్రులు వచ్చి తెలుగు రాష్ట్రాల్లో ప్రచారం చేస్తున్నారు. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు మాత్రమే జరుగుతున్నా కూడా కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ ప్రచార హోరు పెంచాయి. తెలంగాణ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ మంగళవారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరకున్న ప్రధాని నేరుగా రాజ్‌భవన్‌కు వెళ్లారు. అనంతరం పివి నరసింహారావు కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. మంగళవారం రాత్రి రాజ్‌భవన్‌లోనే ప్రధాని బస చేశారు. బుధవారం వేములవాడ, వరంగల్ జిల్లాల్లో నిర్వహించే బహిరంగ సభల్లో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. కాగా, మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న పురస్కారాన్ని ప్రదానం చేసినందుకు పీవీ కుటుంబ సభ్యులు ప్రధాని మోడీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆలస్యంగానైనా తన తాత పీవికి న్యాయం జరిగిందని,ఇందుకు ప్రధాని మోడీకి తమ కుటుంబం రుణపడి ఉంటుందని బిజెపి సీనియర్ నేత,పీవీ నరసింహారావు మనవడు ఎన్వీ సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లోనే పలు మార్గాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. బిఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థుల గెలుపు కోసం ఆ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రచారం చేసేందుకు ఏకంగా బస్సు యాత్రను నిర్వహిస్తున్నారు. ఆపార్టీ నేతలు కెటిఆర్,హరీశ్‌రావులు జిల్లాల్లో తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. ఆఖరు రోజు (11వ తేదీన) సిద్దిపేటలో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించేందుకు బిఆర్ఎస్ ఏర్పాట్లు చేస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అలుపెరగకుండా ప్రచారం చేస్తున్నారు. రోజుకు రెండు సభలు, మూడు,నాలుగు కార్నర్ మీటింగ్‌లకు హాజరవుతున్నారు. మంగళవారంనాడు వర్షం కారణంగా >>2

# కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో మంగళవారం నాడు ఓవైపు బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత జుడిషియల్ కస్టడీని మరోసారి పొడిగించారు.. కవిత బెయిల్ పిటిషన్‌ను సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) సోమవారం తిరస్కరించడం తెలిసిందే. కాగా మంగళవారం నాడు కవిత జుడిషియల్ కస్టడీ గడువు ముగియడంతో తీహార్ జైలు అధికారులు ఆమెను భద్రత మధ్య సిబిఐ ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. ఇప్పటి వరకు వర్చువల్‌గా కోర్టుకు హాజరైన కవిత మంగళవారం నాడు కోర్టు అనుమతితో నేరుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇడి అధికారులు వాదనలు వినిపిస్తూ ఈ కేసులో కవిత పాత్రపై వారం రోజుల్లో ఛార్జిషీట్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలిపారు. కవితను అరెస్టు చేసి రెండు నెలలు కావస్తున్నందున ఈలోపే ఛార్జిషీట్‌ను దాఖలు చేస్తామని, లిక్కర్ స్కాంలో కవిత పాత్ర గురించి అన్ని వివరాలను అందులో పొందుపరుస్తామని ఈడీ అధికారులు వెల్లడించారు. అప్పటి వరకు కవితకు బెయిల్ ఇవ్వడం సరైంది కాదని, ఆమె జుడిషియల్ కస్టడీ పొడిగించాలని వారు కోరారు. ఇడి వాదనలతో ఏకీభవించిన కోర్టు కవిత జ్యుడీషియల్ కస్టడీని మరో వారం రోజుల పాటు పొడిగించారు. అనంతరం కవితను తీహార్ జైలు అధికారులు తిరిగి జైలుకు తరలించారు.



మంగళవారం కవితను సిబిఐ కోర్టుకు హాజరుపరుస్తున్న పోలీసులు

**ప్రజ్వల్ రేవణ్ణపై కవిత ఘాటూ వ్యాఖ్యలు**

కాగా సిబిఐ ప్రత్యేక కోర్టుకు హాజరైన సమయంలో కవిత మీడియాతో మాట్లాడుతూ కర్నాటకలో మాజీ సిఎం కుమారస్వామి అన్న కుమారుడు ప్రజ్వల్ రేవణ్ణ మహిళల పట్ల అనుచిత ప్రవర్తన గురించి చెబుతూ అలాంటి వ్యక్తిని దేశం దాటించారని అన్నారు. ప్రజ్వల్ రేవణ్ణ అంతటి దుర్మార్గుడిని ఎలా దేశం దాటనిచ్చారని ఆమె ప్రశ్నించారు. తనలాంటి మహిళను అకారణంగా జైల్లో బంధించారని ఆమె ఆవేదన చెందారు.



మంగళవారం మేడిగడ్డ బ్యారేజీని పరిశీలిస్తున్న జస్టిస్ చంద్రఘోష్ బృందం

# మూడో విడతలో 64.4% పోలింగ్

## 93 నియోజకవర్గాల్లో ఎన్నికలు

## ప్రధాని సహా ఓటువేసిన పలువురు ప్రముఖులు

**న్యూఢిల్లీ, మే 7:** దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లో జరిగిన మూడో విడత సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో 64.4శాతం నమోదయి నట్లుతేలింది. మొత్తం 93 నియోజకవర్గాల్లో పోలింగ్ జరిగింది. మూడో విడత పోలింగ్‌లో అత్యధికంగా బిజెపికి పట్టున్న రాష్ట్రాలే ఉన్నాయి. 2019 ఎన్నికల్లో 93 స్థానాలకుగాను 72 స్థానాలను బిజెపి గెలిచింది. వాటిలో 26స్థానాలుఒక్క గుజరాత్‌లోనే ఉన్నాయి. జమ్ముకాశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌రాజౌరి నియోజకవర్గా నికి జరగాల్సిన ఎన్నిక మాత్రం ఈనెల 25వ తేదీకి వాయిదాపడింది. రాత్రి ఎనిమిది గంటలతర్వాత ఎన్నికల కమిషన్ విడుదలచేసిన >>7



మంగళవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఓటువేసిన ప్రధాని మోడీ

# మేడిగడ్డ బ్యారేజ్‌లో నష్టం ఎంతెంత?

## పరిశీలించిన జస్టిస్ చంద్రఘోష్

## నేడు అన్నారం బ్యారేజ్ తనిఖీ

**మంథని, మే7, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ బ్యారేజ్‌లో పలు పియర్స్ కుంగిపోవటంతో ప్రాజెక్టు ఉనికి ప్రశ్నార్థకం కావటంతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నియమించిన జస్టిస్ చంద్రఘోష్ కమిటీ మంగళవారం మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించారు. హైదదరాబాద్ నుండి ప్రత్యేక వాహనాల్లో మహదేవపూర్ మండలంలని మేడిగడ్డ బ్యారేజీ వద్దకు చేరుకున్న చంద్రఘోష్ కమిటీ బ్యారేజీకిందికి దిగి డ్యామేజ్ అయిన పిల్లర్లను పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు అధి కారులను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రాజెక్టు కార్యాలయం నుండి రికార్డులు తెప్పించుకుని వాటిని క్షుణ్ణంగా >>2

# బిజెపి గెలిస్తే పెట్రోలు రూ. 400 పైనే

## ఎన్నికల ప్రచారంలో మాజీ సిఎం కెసిఆర్



మంగళవారం కామారెడ్డిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే7:** అబ్‌కా బార్ చార్ సౌ పార్ అని బిజేపోళ్లు గ్యాస్ చెబుతున్నారని, కేంద్రంలో మళ్లీ బిజెపి గెలిస్తే పెట్రోల్,డీజీల్ ధరలు 400 అవుతుందని బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ఇందులో అనుమానమే అవసరం లేదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని కామారెడ్డి నియోజకవర్గంలో కెసిఆర్ రోడ్‌షో చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశం మనది, రాష్ట్రం మనది, దయచేసి ఆలోచించి ఓటు వేయాలని యువతను కోరారు. ఈసారి కేంద్రంలో రాబోయేద సంకీర్ణ ప్రభుత్వమే అని తెలిపారు. బిజెపికి 200 సీట్లు కూడా రావని పేర్కొన్నారు. మనం ఇచ్చిన కరెంట్ పోయింది. మంచినీళ్లు పోయినయ్, రైతుబంధు పోయింది, రైతు బీమా కూడా ఉంటదో పోతదో తెలియదు, బిఆర్ఎస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వట్లేదు, కెసిఆర్ పోగానే కట్క బంద్ చేసినట్లే కరెంట్ బంద్ అయితదా? నల్లాలు బంద్ అయితయా? డబ్బులన్నీ ఎక్కడికి పోతున్నాయ్. ఏం జరుగుతుం దనేది ఆలోచన చేయాలని ప్రజలకు సూచించారు. మోడి చెప్పిన అచ్చేదిన్ రాలేదు,కానీ సచ్చేదిన్ అయితే వచ్చినయ్ అన్నారు. రూపాయి విలువ పడిపోయింది, అంతర్జాతీయంగా దేశ ప్రతిష్ట మంట గలిచిందన్నారు.

# కోమటిరెడ్డి, దామోదర, మహేష్ కుమార్‌పై కెసివి ఆగ్రహం

**హైదరాబాద్,మే7,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల నుంచి మొదలుకొని కార్యకర్తవరకు లోక్‌సభ ఎన్నికల్లో పనిచేసిన తీరును ప్రామా ణికంగా తీసుకొని పదవులు పునర్వ్యవస్థీకరణ చేస్తామని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ స్పష్టం చేశారు.మంగళవారం ఢిల్లీ నుంచి కాన్ఫరెన్స్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల తీరుపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రులు ఎమ్మెల్యేలు చిత్తశుద్ధితో లోక్‌సభ అభ్యర్థుల విజయంకు పనిచేయనివారిని గుర్తిస్తున్నామని కొంత మంది కాన్ఫరెన్స్‌కు కూడా హాజరుకానంత బిజిగా వున్నారని కెసివేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. >>7

వార్త


మనిషి ఆకలితో ఉన్నప్పుడు అభిమానం, కులం, విద్య, జ్ఞానం, హోదా, అనురాగం అన్నీ మర్చిపోతాడు.

-అవ్వైయార్

# ప్రజాస్వామ్యమా! పైసల స్వామ్యమా?

ఎన్నికల సందర్భంగా దేశంలో పంపిణీ అవుతున్న డబ్బు, ఏరులైపారుతున్న మద్యం, కొందరు అభ్యర్థులు పెడుతున్న ఖర్చు ప్రజాస్వామ్య వాదులకే విస్మయం కలిగిస్తున్నది. ఇది ప్రజాస్వామ్యమా? పైసల స్వామ్యమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకపక్క కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నా మరోపక్క జంకుబొంకు లేకుండా నిరాటంకంగా ఈ పంపిణీ కార్యక్రమాలు జరిగిపోతున్నాయి.ఎన్నికల సంఘం ఎన్ని హెచ్చరికలు చేసినా, మరొక పక్క ఆకస్మిక దాడులు నిర్వహించి పెద్దఎత్తున మద్యం, డబ్బు స్వాధీనం చేసుకొని కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు. అయినా ఇవేమీ ఆగడం లేదు. తాజాగా జార్ఖండ్ రాజధాని రాంచీలోని ఒక ఫ్లాట్‌లో సోమవారం ఇడి అధికారులు చేసిన దాడిలో గుట్టలు గుట్టలుగా నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఆ ఇంట్లో ఏ మూల వెతికినా కరెన్సీ నోట్ల కట్టలు బయటకు వచ్చాయి. అలాగే ఈ రాష్ట్రంలో మరో రెండుచోట్ల జరిపిన దాడుల్లో మూడు కోట్ల రూపాయలకుపైగా నగదును పట్టుకున్నారు. గత యేడాది అవినీతి ఆరోపణలపై అరెస్టు అయిన జార్ఖండ్ గ్రామీణ విద్యుత్‌శాఖ చీఫ్ ఇంజినీర్ వీరేంద్రకుమార్ రామ్‌కు సంబంధించిన హవాలా కేసు దర్యాప్తులో భాగంగా ఆరుచోట్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు నిర్వహించింది. ఇందులో భాగంగా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఆలంగీర్ ఆలం ప్రైవేట్ కార్యదర్శి సంజీవ్ లాల్ పనిమనిషి జహంగీర్‌ఆలం నివాసంలో సోదాలు జరిగాయి. ఈ సోదాల్లో విస్తుపోయేలా ఆ పనిమనిషి ఇంట్లో ముప్పైఐదు కోట్లకుపైగా నగదు పట్టుబడింది. ఇక్కడే కాదు ఎన్నికల సందర్భంగా రోజూదేశంలో ఎక్కడో ఒక చోట కోట్లాది రూపాయలు పట్టుబడుతూనే ఉన్నాయి. గత నెలలో తమిళనాడులో ఎన్నికల సందర్భంగా దాదాపు పదమూడువందల అరవై ఒక్క కోట్లకుపైగా డబ్బు, వివిధ రకాల వస్తువులు సీజ్ చేశారు. చెన్నై నుంచి తిరునెల్వేలికి రైలులో తరలిస్తున్న నాలుగుకోట్ల రూపాయలను అధికారులు పట్టుకున్నారు. అది ఒక రాజకీయ పార్టీకి చెందినదని దర్యాప్తులో బయటపడింది. అలాగే అన్నాడిఎంకె మద్దతుదారు పంచాయతీరాజ్ అధ్యక్షురాలు ఇంట్లో జరిపిన దాడిలో కోటికిపైగా డబ్బు సీజ్ చేశారు. ఇక వేలాది చీరలు, బహుమతుల కింద ఇచ్చేందుకు నిలువ చేసిన చిన్నచిన్న బంగారు ఆభరణాలు కూడా ఇలా పట్టుబడిన వాటిలో ఉన్నాయి. తమిళనాడులోనే కాదు అటు కర్ణాటకలోనూ భారీఎత్తున డబ్బు పట్టుబడింది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఇప్పటికే వందలాది కోట్ల రూపాయల నగదు, మద్యం పట్టుకున్నారు. చెక్‌పోస్టులు పెట్టి గట్టి నిఘాఏర్పాట్లు చేసినట్లు అధికార యంత్రాంగం ప్రకటిస్తున్నా ఈ పంపిణీ కార్యక్రమం ఆగే పరిస్థితి కన్పించడం లేదు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒక మార్గం ద్వారా పంపిణీ కార్యక్రమం చేస్తున్నారు. ఆశ్చర్యకరంగా కొన్ని ప్రాంతాల్లో అంబులెన్స్‌ల్లో రోగుల్లాగా కొందరిని పడుకోబెట్టి ఆక్సిజన్ సిలిండర్లు కూడా ఏర్పాటు చేసి పెద్దఎత్తున డబ్బు తరలించే కార్యక్రమం జరుగుతున్నట్లు చెప్తున్నారు. ఇలా రకరకాలుగా డబ్బును పంపిణీ చేసేందుకు మార్గాలు అన్వేషణలో ఉన్నారు. వాస్తవంగా పట్టుబడుతున్న డబ్బు కానీ, మద్యం కానీ పంపిణీ అవుతున్న దాంట్లో పదో వంతు కూడా ఉండకపోవచ్చునని అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. ఫలితంగా ప్రజాస్వామ్యస్ఫూర్తికి ధన ప్రభావం తూట్లు పొడుస్తున్నది. దీనిని కట్టడి చేసేందుకు ఎన్నికల కమిషన్ ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. వాస్తవంగా ఆర్థిక స్తోమతతో సంబంధం లేకుండా అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు వారి ఎన్నికల ప్రచారఖర్చుపై ఇసి నియంత్రణ పెట్టింది.ఒక అభ్యర్థి తన ఎన్నికల ప్రచారం కోసం చట్టబద్ధంగా వెచ్చించదగిన వ్యయపరిమితిని నిర్ణయించారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 77(1) ప్రకారం అభ్యర్థులు తమ ప్రచార ఖర్చుకు సంబంధించిన లెక్కలు పక్కాగా నిర్వహించాలి. నామినేషన్ వేసిన తేదీ నుంచి ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు వీటినే కొనసాగించాలి. ఇందులో బహిరంగ సభలు, ర్యాలీలు, ప్రకటనలు పోస్టర్లు, బ్యానర్లు వాహనాలకు సంబంధించిన ఖర్చును నమోదు చేయాలి. అయితే అభ్యర్థుల ప్రచార ఖర్చులపై మాత్రమే పరిమితిని నిర్ణయించిన ఇసి ఎన్నికల కోసం రాజకీయ పార్టీలు చెల్లించే మొత్తాలపై ఎలాంటి ఆంక్షలు లేకపోవడంతో ఖర్చు అదుపు తప్పిపోతున్నది. స్వతంత్ర భారతంలో 1951-52లో జరిగిన తొలి ఎన్నికల్లో లోక్‌సభ అభ్యర్థికి వ్యయపరిమితి ఇరవైఐదువేలుగా నిర్ణయించారు. ఆ తర్వాత దశలవారీగా పెంచుకుంటూ ప్రస్తుతం లోక్‌సభ అభ్యర్థి తొంభైఐదు లక్షలుగా వ్యయపరిమితిని నిర్ధారించారు. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం దాన్ని డెబ్బైఐదు లక్షలుగా నిర్ణయించారు. ఇక అసెంబ్లీ స్థానాలకు సంబంధించి ప్రస్తుతం పెద్ద రాష్ట్రాల్లో నలభై లక్షలు, చిన్న రాష్ట్రాల్లో ఇరవైఎనిమిది లక్షల వరకు ఖర్చుపెట్టవచ్చు. కానీ అభ్యర్థులు ఖర్చుపెడుతున్న కొన్ని స్థానాల్లో వందలాది కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఇలా కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనవారు తాము పెట్టిన పెట్టుబడికి రెండింతలు సంపాదించి మళ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఇలాగ రాజకీయాలు జీవన సరళిగా సాగించే కుటుంబాలు కనుమరుగైపోతున్నాయి. ఇలాగే పరిస్థితి కొనసాగితే ప్రజాసేవకే అర్థం మారిపోతుంది. ప్రజాస్వామ్యానికి ప్రమాదం వాటిల్లుతుంది.

చదువుని మించిన ధనం అన్నది లేనేలేదు. అది మంచి రోజుల్లో ఆభరణంగా ఉంటూ చెడు రోజుల్లో ఆశ్రయాన్ని కల్పిస్తుంది.



అరిస్టాటిల్

తెలివిగల వ్యక్తికి తప్పనిసరిగా ఎల్లప్పుడు ఉండే లక్షణం ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే ఆతృత.



శామ్యూల్ జాన్సన్

# రాజకీయాల్లో ఫలించని 'అనుకరణ'!

**రాజకీయాల్లో ఎప్పుడు కూడా శాశ్వత మిత్రత్వాలు, శాశ్వత శత్రుత్వాలు వుండవు. కాబట్టి సామాన్యపౌరుడికి 'జర భద్రం కొడుకో' అని మరొక్కసారి గుర్తు చేయాలి. ఎవరు ఎవరితో చేతులు కలిపారు, ఎవరు ఎవరికి అమ్ముడైపోయారు, ఎవరు ఎవరి జెండా భుజాలకెత్తుకున్నారు, ఎవరు ఎవరిని గుండెల్లో పెట్టుకున్నారు. మొదలైన విషయాలన్ని బహిర్గతం కావాలన్నా, సామాన్యుడు చేయబోయే అసమాన్యకార్యాన్ని చూడాలన్నా ఇంకా కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.**



డా. ఉడుము ఝాన్సీ

ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమించేదే వారసత్వం.ఇంకొక మాటలో చెప్పాలంటే ఒక మూలపురుషుడి నుండి పరంపరగా వచ్చేది అని చెప్పవచ్చు. అది సంతతి కావచ్చు, ఆస్తి కావచ్చు,పేరు ప్రఖ్యాతులు కావచ్చు. ఒక వంశానికి చెందిన మూలపురుషుడు పెద్దగా ఏమి సాధించలేకపోతే,ఆ తరువాతి తరం వారు,ఆ మూల పురుషుని వారసులమని చెప్పుకోవడానికి అసలు ఇష్టపడరు.ఒకవేళ అదే గొప్ప విజయాలు సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహిస్తే, కొన్నితరాలపాటు అతనిని తమ మూలపురుషుడిగా, వంశోద్ధారకుడిగా చెప్పుకుంటారు.అతని పేరు పెట్టుకుని తద్వారా లబ్ధి పొందేవారిని సమాజంలో చూస్తూ వుంటాము. దాదాపు ఏ రంగం కూడా దీనికి అతీతం కాదు. అది సాహిత్య, సంగీత, సినిమా, రాజకీయం ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతీరంగం ఈ వారసత్వపు మూసలో ఇమిడిపోతుంది. బహుశా ఇలాంటి సంప్రదాయం నుండే 'చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకోవడం" అని సామెత పుట్టిందేమో అనిపిస్తుంది. ఈ వివరణంతా అక్షరానుసారమైన లేదా భౌతికమైన వారసత్వానికి సంబంధించినది. అయితే నిజమైన వారసత్వం అనేది 'గొప్పగుణలక్షణాలతో' కూడినది. ఈ రోజుల్లో అనేకమంది భౌతికమైన వారసత్వాన్ని చెప్పుకుని పబ్బం గడుపుకునే ధోరణి కనిపిస్తోంది. ప్రస్తుత ఎన్నికల పోరులో ఉన్న రాజకీయ నేతలను చూస్తుంటే ఈ విషయం మనకు ప్రస్ఫుటమౌతోంది. ఈ సందర్భంలో అసలైన వారసులు ఎవరు అనే అంశాన్ని లోతుగా పరిశీలిస్తే, అక్షరార్థమైన వారసత్వం కంటే, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కలిగి, ప్రజల హృదయాలలో చోటు సంపాదించుకోవడానికి కారణమైన గుణలక్షణాలను పుణికిపుచ్చుకుని, ఆ మహనీయుల తదనంతరం కూడా వారు కలలుకన్న 'నవసమాజ స్థాపనకై' శ్రమించే వారే నిజమైన వారసులు. అదే నిజమైన వారసత్వం, అదే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని నిర్మోహమాటంగా చెప్పొచ్చు.నేటి సమాజంలో అనేకమంది స్వతంత్రించుకుంటున్న లేదా అందిపుచ్చుకుంటున్న కొన్ని వారసత్వాల గురించి చూద్దాం. మొదటిగా అంబేద్కరిస్టుల గురించి చూద్దాం. ప్రపంచ స్థాయి మేధావుల వరుసలో ప్రప్రథమంగా చెప్పుకోదగినవాడుఅంబేద్కర్. నేటికీ అనేకమంది కులమతాలకు అతీతంగా, ఆయనకున్న జ్ఞానాన్ని బట్టికావొచ్చు, కార్యదక్షతను బట్టి కావొచ్చు, ఇంత గొప్ప రాజ్యాంగాన్ని నిర్మించినందుకు కావొచ్చు, అట్టడుగు వర్గాల కోసం తీసుకొచ్చిన రిజర్వేషన్ వ్యవస్థ గురించి కావచ్చు, అన్నింటికంటే మించి 'సామాజిక న్యాయం' కావచ్చు, ఇలా రకరకాల కారణాల వల్ల ఆయనను అభిమానించే వారు, అంబేద్కర్‌ని తమ నాయకుడిగా చెప్పుకుంటూ, అంబేద్కరిస్టులమని అంటూ తమను తాము సగర్వంగా అభివర్ణించుకుంటూ వుంటారు. మంచిదే. అయితే, అంబ్కేరిస్టులమని చెప్పుకునేవారు. ఆయన ఆశయసాధనకై ఎంతవరకు పాటుపడుతున్నారు? బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాన్ని ఎంతవరకు కార్యాచరణలోపెడుతున్నారు?అసమానతలు లేని సమాజ స్థాపనకై ఎంతమంది కృషి చేస్తున్నారు. అనేది ఆలోచించాల్సిన విషయం.అయితే ప్రస్తుతం వై.యెస్.ఆర్.సీ.పీ 'అంబేద్కర్ భావజాలంలో' ముందుకు వెళ్తున్నట్లు స్పష్టం మౌతుంది. రెండవది గాంధేయ వాదులు. స్వాతంత్ర్య సమరంలో గాంధీ పాత్ర ఎంతో గొప్పది. ఆయన తదనంతరం అనేక మంది గాంధేయవాదులమని బయలుదేరారు. అయితే వారు పేరుకు మాత్రమే గాంధేయ వాదులుగా కనిపిస్తున్నారు. కానీ రాజకీయ లబ్ధి కోసం హింసాత్మక ధోరణిప్రదర్శిస్తున్నారు.వీరు గాంధీకలలు కన్న 'గ్రామ స్వరాజ్యస్థాపకులు' ఎలా అవుతారు? గాంధేయులు ఎలాఅవుతారు? సంఘ విద్రోహశక్తులు స్త్రీ ప్రాణ మానాలకే 'గంగలో కలిపివేస్తున్నా, నిమ్మకు నీరెత్తినట్లున్నారు ఎందుకు?



ఇవన్నీ ప్రశ్నార్థకాలుగా మిగిలిపోతున్నాయి. ఆనాటి ప్రముఖ నాయకులైన నెహ్రూ,ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ,వారసులమని చెప్పుకుని, కొంత మంది ఆ మహనీయుల త్యాగఫలాన్ని పొందారు కానీ, ఆ తరువాత కాలంలో, దాన్ని కొనసాగించలేకపోయారు. తద్వారా ప్రజల నమ్మకాన్ని పోగొట్టుకున్నారు. 'కాంగ్రెస్ అడ్డా'గా పేరొందిన సొంత నియోజకవర్గాలైన అమేథి, రాయ్‌బరేలీ గడ్డపై కాంగ్రెస్‌కి ఓటమి తప్పలేదు. ప్రజలు విశ్వసనీయతను పొంది,దానిని కాపాడుకోలేకపోతే, ప్రజలు దానికి తగిన తీర్పు ఇస్తారు. ఎవరైనా ఎంతకాలం ముందు తరాలలో ఉన్న గొప్పనాయకుల పేర్లు చెప్పుకుంటూ నెట్టు కొస్తారు? అలా చెప్పుకుని ఒకసారి, లేదా రెండుసార్లు గెలవగలమేమో కానీ ఎప్పుడూ అదే మంత్రం జపిస్తే, పని జరిగిపోతుంది అనేది అపోహ మాత్రమేమని నేతలు గ్రహించాలి. తండ్రి పేరు పెట్టుకునో, స్టార్ ఫ్యామిలి అనో,సెంటిమెంటల్ పొలిటిక్స్ అనో, తండ్రి లాంటి హావభావాలు ప్రదర్శిస్తేనో ఓటరన్న దయదలచడు. ఓటరన్నకి కావలసింది నాయకుడు' ప్రజల కోసం ఏమి చేశాడు' అనేదే ముఖ్యమైన విషయం. ఓటరు నాయకుని 'పనితనం' చూస్తాడు. 'ఇంకానా.. ఇక సాగదు అంటూ' ఓటరు,విశ్వసనీయతకు పట్టం కట్టే రోజు దగ్గరవుతుంది. రాష్ట్రఎన్నికలు చూస్తే కొన్ని పార్టీలు 'అస్తిత్వ సంక్షోభం'లో ఉన్నట్లు స్పష్టమౌతోంది. పార్టీ ప్రచార సభలు ఎద్దేవ సభలుగా, బూతుపురాణంగా, కుటుంబ,వ్యక్తిగత విషయాలే పార్టీ అజెండానేమో' అన్నట్లు వున్నాయి. పొలిటికల్ ఓనర్‌షిప్ అనేది'పేటెంట్' హక్కుకాదు. సర్వకాలా లలో, సర్వఅవస్థల్లో అదిమారుతూనే ఉంటుంది. ఉత్తర భారతదేశ రాజకీయాల్లో కొంతమంది మోడీని ఛాయ్‌వాలా అని తక్కువచేసి మాట్లాడారు కానీ 'నవ్విన నాపచేనే పండునన్న రీతి'గా ప్రజలు, మోడీకి పట్టంకట్టారు. పొలిటికల్ ఓనర్‌షిప్ అనేది 'పేటెంట్' హక్కులకాదు అనే విషయం సుస్పష్టమౌతోంది. దాన్ని ఒప్పుకుని తీరాల్సిందే. ఇంటిరచ్చ ఇంటిలో తేల్చుకోవాలి.దాన్ని ప్రజానీకంపై రుద్దడంవల ప్రజలు విని, విని విసిగి వేసారిపోతున్నారు. ముఖ్యంగా కడపజిల్లా పులివెందుల రాజకీయాలు చూస్తుంటే ఈవిషయం సుస్పష్టమౌతోంది.ప్రచారసభలో మాట్లాడడానికి ఎన్నో అంశాలున్నాయి. అవన్నీవదిలేసి, ఇంటిపోరునే రాష్ట్రపోరుగా మార్చేయడం ఎంతవరకు సబబు?నార్లశతకంలో చెప్పినట్టు 'కొత్తనీరు రాని కోనేరు పసరెక్కు అన్నట్లు ఎవరైన ఎంతకాలం 'పాత చింతకాయ పచ్చడి' మాటలు చెప్పుకుని బతుకు తారు కొత్త నీరు రావాలి. కొత్తబ్రాండ్ రావాలి. బ్రాండ్‌కి తగిన పాలన సాగాలి.'రాజకీయ జీవితం' అనేది ఎప్పటికీ వారసత్వం కాదు, కాకూడదు.ఇది ఎవరికివారు కృషివలుడిలా కష్టించి పనిచేసి, స్వతంత్రించుకోవాలి. ప్రజల ఆదరాభిమా నాలు పొందాలి.అప్పుడే ప్రజలు బ్రహ్మరథం పడతారు. సాహిత్య పరిభాషలో చెప్పాలంటే, వర్షాకాలం కప్పల్లాగ 'ఎన్నికల సమయంలో' బెకబెక మన్నంత మాత్రాన ఒరిగే దేమీ వుండదు.ఒక రాష్ట్ర ఎన్నికలు ముగిసేసరికి మరొకరాష్ట్రంలో గుడారం వేసుకున్నంత మాత్రాన ఏమైనా ప్రయో జనం చేకూరుతుందా? తెలుగులో మనకి 'పండిత పుత్ర పరమ, శుంఠ' అని ఒక నానుడివుంది. పండితుడి కడుపున పండితుడే పుడతాడు.పామరుడి కడుపున పామరుడే పుడతాడు అనే సిద్ధాంతం యేమిలేదు. ఏ రంగంలోనైనా, స్వతహాగా శక్తిసామర్థ్యాలు లేకపోతే పైకిఎదగడం కష్టం మరీముఖ్యంగా ప్రజా నాయకుడిగా వెలుగొందాలంటే,నాయకత్వపు లక్షణాలు తప్పనిసరి. 'అనుకరణ' అనేది అన్ని వేళల ఫలభరితం కాదు అనేవిషయం ఇప్పటికే చరిత్రలో చాలాసార్లు రుజువైంది.ఒక సినీనాయకుడిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ముఖ్యమంత్రిని చేసినప్రజలే, మరో సినీనాయకుడి పార్టీని తట్టాబుట్టా సర్దించేశారు. ఎవరికి వారే ప్రత్యేకమైన వారు. ఎవరిది వారిదే ప్రత్యేకమైన శైలి. ఒకరు మరొకరిని చూసి అనుకరించాలనుకుంటే అది 'పులినిచూసి నక్కవాతలు పెట్టుకున్నట్టే'. ఇది చరిత్రలో అనేకసార్లు రుజు వైంది. రుజువైన ఈ పాఠం,వ్యక్తిగత 'గుణపాఠం' కాక ముందే ఎవరికి వారు గ్రహిస్తే మంచిది. ఇక మిగిలిన ఈ కొద్ది సమయంలోనైనా నేర్పరితనంతో వ్యవహరిస్తే కొంతైనా ఫలితందక్కొచ్చు. రాజకీయాల్లో ఎప్పుడు కూడా శాశ్వతమిత్రత్వాలు, శాశ్వత శత్రుత్వాలు వుండవు. కాబట్టి సామా న్యపౌరుడికి 'జర భద్రం కొడుకో' అని మరొక్కసారి గుర్తు చేయాలి. ఎవరు ఎవరితో చేతులు కలిపారు,ఎవరు ఎవరికి అమ్ముడైపోయారు, ఎవరు ఎవరి జెండా భుజాలకెత్తుకున్నారు,ఎవరు ఎవరిని గుండెల్లో పెట్టుకున్నారు. మొదలైన విషయాలన్ని బహిర్గతం కావాలన్నా, సామాన్యుడు చేయబోయే అసమాన్య కార్యాన్ని చూడాలన్నా ఇంకా కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. ●

# ఉచితాలతో సంపద సృష్టి సాధ్యమేనా?


జోస్యుల వేణుగోపాల్

మన తెలుగు రాష్ట్రాలలోనే కాదు దేశం మొత్తం మీద సంపద సృష్టి చేయగలిగిన ఆర్థిక బ్రహ్మగా, నాయకుణ్ణి నేనేనంటూ చెప్పుకుంటున్న నాయకులు, వారికి వంతపాడే ఆర్థిక మేధావులు కోకొల్లలు. దశాబ్దాలుగా ఎన్నికల ముందు సభల్లో సహస్రనామార్చనలా వినపడే ఈ సంపద మాత్రం అధికారంలోకి రాగానే వారికి వినపడని నిశ్శబ్ద తంత్రమై సుదీర్ఘకాలం తాము అధికారంలో ఉన్నా కూడా పేదల బతుకుల్లోకి ఈ సంపద జొరబడదు. పరిధి దాటిన అప్పుల కుప్పలతో జీతాలు కూడా ఇవ్వలేని స్థితిలో ఖజానా ఖాళీగా దర్శనమిస్తుంటుంది. ఇక కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న జిఎస్టీ, ఏక పన్ను వివిధ రాష్ట్రాల్లో విభిన్న విశ్వరూపమై ఏది కొన్నా, ఏది తిన్నా జేబులు ఖాళీ చేస్తోంది. ఇది కేవలం ప్రభుత్వాల మాత్రమే సంపద సృష్టి. కేంద్రం వివిధ పథకాలకు రాష్ట్రాల వాటా కింద ఇస్తున్న నిధులు పక్కదారి పట్టి ఏ ఖాతాలోనో సంపదగా పోగై ఉండవచ్చు. దేశంలోను, రాష్ట్రాల్లోను సామాజిక బాధ్యతగా మానవ వనరులు సద్వినియోగమై ఆర్థికంగా ప్రజలంతా దిగువ, మధ్యతరగతి గీతదాటి వస్తే సంపద సృష్టి జరిగినట్లే. జాతీయ ఆదాయం పెరిగినట్టే. ప్రభుత్వాల మనుగడ కోసం, స్వార్థపూరితమైన ఆలోచనలతో ఇసుక మొదలు, కరెంటు, వాటర్, ఆస్తి పన్నులు, నిత్యావసర వస్తువుల రేట్లు చుక్కలనంటించి, అన్ని శాఖల్లో పన్నులు విపరీతంగా పెంచి మద్యం ఏరులై పారించి, అదే సృష్టించిన సంపదని భ్రమింపచేస్తే ఆ భారాన్ని భరించలేక ప్రజలు ఇక్కట్లపాలవుతున్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలైతే, వృత్తిపన్నులు, చెత్తపన్నులు అంటూ కొత్త పన్నుల బాటపట్టాయి. దేశవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం జరిగి దశాబ్దాలు దాటుతున్నా కనీసం రిపేర్లకు నోచుకోకపోయినా టోల్‌టాక్స్‌తో తోలు తీసేస్తారు. ఇది చాలదన్నట్లు ఆస్తి వారసత్వపు సంపదపై కూడా పన్నులు విధించాలనేమెరుపులాంటి ఆలోచనను కూడా సంపద సృష్టిలో భాగస్వామ్యం చేద్దామనుకుంటున్నారు.



భూమి, అడవులు, సముద్ర నదీజలాలు, రవాణా, ఖనిజ సంపదలు దోపిడీకి గురవ్వకుండా సద్వినియోగం చేయగలిగితే సంపద సృష్టి జరుగుతుంది. ప్రపంచబ్యాంకుల నుండి అప్పులుతేవడం, పేదల భూములన్నీ తక్కువ రేటుకు లాక్కుని ప్రభుత్వ బిల్డింగులు కట్టడం, అదే సంపద సృష్టి అనుకుంటే దానికి అనుభవం అక్కరలేదు. నాణ్యమైన ఉచిత విద్యనందించడంతోపాటు విదేశీ విద్యకు తోడ్పాటునందిస్తే విదేశాల్లో ఉద్యోగాలు చేసి మనదేశానికి సంపదను పంపుతారు. నాణ్యమైన ఉచిత వైద్యం ప్రభుత్వమే అందించి, ప్రజలకు ఖర్చు తగ్గిస్తే ఆరోగ్యమైన సమాజంతోపాటు ప్రజలకు ఆర్థిక పరిపుష్టి కలుగుతుంది. సన్న,చిన్నకారు రైతులకు నాణ్యమైన సబ్సిడీ విత్తనాలు, సరికొత్త సేద్యపు విధానాలు, నిరంతర నీటి సరఫరా, పంటలకు గిట్టుబాటు ధరలపై ప్రభుత్వం శ్రద్ధపెడితే రైతేరాజై సంపదని సృష్టిస్తాడు. అంతేకాని ఆత్మహత్యల సౌధాలపై ఆర్థిక,జిడిపి లెక్కలు వేయకూడదు. ప్రభుత్వ ఖజానాలను కొల్లగొట్టి దివాలా తీయిస్తున్న ఉచిత పథకాల పునాదుల పిల్లర్లపై పార్టీలను, ప్రభుత్వాలను నిలబెట్టరాదు. అత్యధిక జనాభా కలిగిన దేశంగా ముందువరుసలో ఉన్న మనం ఐక్యరాజ్యసమితి 2019 లెక్కల ప్రకారం సుస్థిరాభివృద్ధి సాధన సూచికలో అమెరికా, డెన్మార్క్ లాంటివి 40వ స్థానం లోపలుంటే మనం 115వ స్థానంలో ఉన్నాం. ఇది మన పాలకుల సుదీర్ఘ కార్యనిర్వాహక సామర్థ్యం. ప్రణాళికబద్ధంగా మానవ వనరుల అభివృద్ధిచేసి వచ్చిన ఆదాయంలో నుంచి పేదవాళ్లకు ప్రభుత్వాలు పన్నురహిత ఉచిత సేవలు అందిస్తూ స్వయం ప్రకాశంగా ఎదిగేందుకు, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ప్రయత్నిస్తే అదే సంపదసృష్టి. ప్రభుత్వశాఖల్లో వారి జీతభత్యాలు, ఇతరత్రా ఉచిత సౌకర్యాలతోపాటు, పావలా పనిచేసి పదిరూపాయల ప్రచారం కోసం చేసే ప్రభుత్వ ఖర్చు, ఇవన్నీ తగ్గించే పొదుపు ద్వారా సంపద సృష్టి జరుగుతుంది.అపారమైన నీటివృథా అరికట్టడం, అటవీ వృక్ష సంపదను కాపాడడం ద్వారా ఔషధరూపంలో మందుల ఉత్పత్తి ఖర్చు తగ్గించవచ్చు. ఏదైన మామూలు మనిషి జీవనం మెరుగుపడే విధంగా చేస్తే అదే సంపద సృష్టి. ●

# ఒక్క ఓటుతో ఫలితాలు తారుమారు!



యేచన్ చంద్రశేఖర్

ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ 2023లో విడుదల చేసిన డెమోక్రసీ ఇండెక్స్ ప్రకారం ప్రపంచంలోని 167 దేశాలు ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థను అనుసరిస్తున్నాయి. భారత రాజ్యాంగంలోని 326 అధికరణం ప్రకారం దేశంలో లింగ, కుల, మత, వర్ణ, వర్గ విభేదాలు లేకుండా 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునికి ఓటు హక్కు రాజ్యాంగ హక్కుగా సంక్రమిస్తుంది. అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థి విజేతగా ప్రకటింపబడే మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్క ఓటు అత్యంత విలువైనది. వివిధ సందర్భాల్లో కేవలం ఒకే ఒక్క ఓటుతో పరిస్థితులు తారుమారైన దృష్టాంతాలు చరిత్రలో కోకొల్లలు. 2024లో కర్ణాటక శాసనసభ ఎన్నికలలో సంతేమారహళ్లి రిజర్వుడు నియోజకవర్గం నుండి జనతా దళ్(ఎస్)కు చెందిన ఏఆర్ కృష్ణమూర్తికి 40,751 ఓట్లు రాగా ఆయన ప్రత్యర్థి కాంగ్రెస్‌కు చెందిన ఆర్ ధృవనారాయణ్ 40,752 ఓట్లు దక్కించుకుని కేవలం ఒకే ఒక్క ఓటు ఆధిక్యంతో గెలుపొందారు. 2008 రాజస్థాన్ శాసనసభ ఎన్నికలలో నాథ్వారా నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి సిపి జోషి 62,215 సాధించగా ఆయన ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కళ్యాన్ సింగ్ 62,216 దక్కించుకుని కేవలం ఒకే ఒక్క ఓటు ఆధిక్యంతో విజయం సాధించారు. అయితే ఇక్కడ ప్రత్యేకంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగానే కాక ముఖ్యమంత్రి అభ్యర్థిగా బరిలో నిలిచిన సిపి జోషి తన పార్టీకి విజయం సాధించిపెట్టినప్పటికీ, వ్యక్తిగతంగా ఒకే ఒక్కఓటు తేడాతో పరాజయం పాలయ్యారు. అయితే తన ప్రత్యర్థి భార్య రెండు పోలింగ్ బూత్‌లలో ఓటు వేశారని ఆయన న్యాయ పోరాటం చేసి హైకోర్టులో విజయం సాధించినప్పటికీ సుప్రీం కోర్టులో ఓడిపోవడంతో ఊరట లభించలేదు. అంతేకాదు 2013లో టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం ప్రకారం ఆ ఎన్నికలలో సిపి జోషి తల్లి, సోదరి, డ్రైవర్ కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోలేదట. అలాగే 2004లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు డ్రైవర్ పర్మిషన్ కోరినప్పటికీ అందుకు ఏ ఆర్ కృష్ణమూర్తి నిరాకరించడంతో విని



యోగించుకోలేకపోయాడట. 2018లో మిజోరంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో తీవాల్ నియోజకవర్గం నుండి బరిలో నిలిచిన మిజోరం నేషనల్ ఫ్రంట్ అభ్యర్థి లాల్ చంద్ రాల్టే సిట్టింగ్ కాంగ్రెస్ అభ్యర్థి ఆర్ఎల్ పియాన్మావియాపై కేవలం మూడు ఓట్ల తేడాతో గెలుపొందారు. రాల్టేకు 5,027 ఓట్లు పోలవగా పియాన్మావియాకు 5,204 ఓట్లు వచ్చాయి. అయినా ఆయన రీ కౌంటింగ్ కోరినప్పటికీ లెక్క సరిగ్గా ఉందనితేలడంతో నిరుత్సాహపడక తప్పలేదు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా 1989లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అనకాపల్లి నియోజకవర్గం నుండి కె. రామకృష్ణ, 1998లో బీహార్‌లోని రాజ్‌మహల్ నియోజకవర్గం నుండి సోమ్ మరాండీ కేవలం తొమ్మిది ఓట్ల ఆధిక్యతతో, 2014లో లడఖ్ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి థూప్ స్తాన్ ఛేవాంగ్ 36 ఓట్ల ఆధిక్యతతో తమ ప్రత్యర్థులపై విజయం సాధించారు.ఉద్యోగ, వ్యాపార తదితర కార్యకలాపాల నిమిత్తం వివిధ దేశాల్లో నివసిస్తున్న ప్రవాస భారతీయులు 'స్వర్గదపీ గరీయసీ' పదం స్ఫూర్తితో అందుబాటులో ఉన్న ప్రతిఅవకాశాన్ని వినియోగించుకుంటూ మాతృ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ తమ మమకారాన్ని చాటుకుంటున్నారు.విదేశాలలో తాము ఆర్జిస్తున్న సంపదను మాతృదేశంలో పెట్టుబడుల రూపంలోనే కాకుండా పలు సామాజికాభివృద్ధి కార్యక్రమాలకు స్వచ్ఛందంగా విరాళాల రూపంలో అందిస్తున్నారు. అంతేకాదు స్వదేశంలో ఓటు హక్కుగల ప్రవాస భారతీయులు ప్రజాస్వామ్యంపై ఎంతో గౌరవంతో ఎన్నికల సమయంలో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సకుటుంబంగా భారతదేశానికి విచ్చేసి తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతోపాటు ఇతరులకు ప్రేరణగా నిలుస్తున్నారు. ప్రత్యేకించి 2024 ఎన్నికల కోసం దాదాపు 1,18,000పై చిలుకు ప్రవాస భారతీయులు ఇప్పటికే ఓటు హక్కును వినియోగించుకునేందుకు తమ పేర్లు నమోదు చేసుకోగా అందులో 22వేలమంది మలయాళీలు ఏప్రిల్26న జరిగిన రెండవదశలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో కొందరు 12 ఛార్టర్డ్ విమానాలలో భారత్ చేరుకోవడం వారి ప్రజాస్వామ్యస్ఫూర్తికి నిదర్శనం. మే 13, 2024 మూడవ దశలో భాగంగా తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాలకు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడుపై పేర్కొన్న ఉదంతాలను దృష్టిలో పెట్టుకుని, ప్రతి ఒక్కఓటు విలువ తెలుసుకుని,అలసత్వం వీడి, తమ లోక్ సభ నియోజకవర్గ అభివృద్ధికోసం విధిగా ఓటువేయాలి. ●

# ప్రజావాక్కు



## ఫార్మాస్యూటికల్ కంపెనీల హవా!

**బహుళజాతి** ఫార్మాస్యూటికల్‌కంపెనీలు భారతీయ మార్కెట్లో అధిక ధరలకు ఔషధాలను సులభతరంగా అమ్మడానికి కేంద్ర ప్రభుత్వం తన పేటెంట్ నిబంధనలను సవరించింది. పేటెంట్ అనేదికొత్తగా కనిపెట్టిన ఉత్పత్తులపైపెట్టుబడిదారీ కంపెనీలు అనుభవిస్తున్న గుత్తాధిపత్యం ఒక రూపం. ఒక ఫార్మా కంపెనీ కొత్త ఔషధం కోసం పేటెంట్ పొందినప్పుడు, ఆ ఔషధాన్ని ఉత్పత్తి చేసి విక్రయించే ఏదైనాఇతర కంపెనీలేదా వ్యక్తి విక్రయించిన ప్రతి యూనిట్‌కురాయల్టీ అనిపిలువబడే రుసుమును పేటెంట్ హోల్డింగ్ కంపెనీకి చెల్లించాలి. అందువలన పే టెంట్లు, పెట్టుబడిదారీ కంపెనీలు సృష్టించే ఏదైనా కొత్త ఉత్పత్తిపై గుత్తాధిపత్యాన్ని కొనసాగడానికి ఉపయోగపడతాయి.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

## 'టెక్'కు ఊతం భారతీయులే

**యేటేటా** అమెరికాకు భారతీయ విద్యార్థులు పోటెత్తుతున్నారు. విశ్వంలోని ఏ దేశానికి లేని క్రేజీ అమెరికాకే దక్కింది. ఎందుకు అనుకుంటే ఇక్కడ చదివి ఉద్యోగంపొందితే డాలర్ల పంటే. అయితే ప్రస్తుతం ఉద్యోగాలు కొంచం కష్టంగానే ఉన్నాయి.అయినాసరే విద్యార్థులు వేచిచూస్తున్నారు. అమెరికా వాళ్లు కూడా భారతీయులను, వారి పనితీరు విధానం, నడవడి చూసి ముగ్ధులవుతున్నారు. అదే భారతీయులను కట్టిపడేస్తున్నది. ఇక్కడ అధికులు తెలుగు వాళ్లే కనిపిస్తున్నారు. పేరెన్నికగల దిగ్గజ కంపెనీలలో భారతీయులదే హవా. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటికంపెనీలకు భారతీయులే నాయకత్వం వహించడం గొప్ప విషయం. ప్రపంచంలో ఏ దేశంలో కూడా భారతీయుల వంటి నిపుణులు లేరు.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

## సిబ్బందికి సౌకర్యాలు

**తీవ్రమైన** వడగాల్పులు, ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రస్తుత లోక్‌సభఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి తగినసౌకర్యాలు కల్పించాలి.మంచినీటి వసతి, తరచుగా బటర్ మిల్క్ విరివిగా అందించాలి. వడదెబ్బకు గురి కాకుండా ఎన్నికల ముందురోజు రిసెప్షన్ సెంటర్‌లలో కూలర్స్ ఏర్పాటు చేయాలి. ఎన్నికల విధులు నిర్వహించే పోలింగ్ కేంద్రాల్లో తప్పనిసరిగా ఫ్యాన్లు కానీ కూలర్లు కానీ అందుబాటులో ఉంచి సిబ్బంది ఉక్కపోతతో వడదెబ్బకు గురికాకుండా చూడాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

## భూసార పరీక్ష కేంద్రాల ఏర్పాటు

**రైతులు** ఏదైనా పంటను పండించాలంటే దానికి ముఖ్యంగా కావాల్సింది సాగు భూమి. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, నీరు.ఇవి ప్రధానమైనవి. వీటితోపాటు అప్పుడప్పుడు భూసార పరీక్షలు చేయడంకూడా చాలాఅవసరం. దీనికోసం భూమిలోని మట్టి నమూనాలను సేకరించి పరీక్షలుజరిపించాలి. ఇలా చేయడం వల్ల పంటలకు ఎంత మోతాదులో పోషకాలు అవసరమో తెలుస్తుంది. అలాగే ఎటువంటి ఎరువులను వినియోగించాలో, వాటిని ఏ మేరకు అందించాలో అన్నదాతలకు ఒక అవగాహన వస్తుంది. చాలామంది కర్షకులు భూసార పరీక్షలు చేయించకుండా అధిక మొత్తంలో రసాయనిక ఎరువులను వాడటం వల్ల పెట్టుబడి ఖర్చులు పెరిగి, పంట దిగుబడి తగ్గుతోంది. ఈ విధమైన వృధా ఖర్చులు తగ్గించుకోవాలంటే రైతులు దుక్కి దున్నడానికి ముందుగానే భూసార పరీక్షలు చేయడం చాలా అవసరం. తెలంగాణరాష్ట్రంలో పరీక్షకేంద్రాలు అందరికీ అందుబాటులో లేకపోవడం వల్ల అన్నదాతలు ఇటువంటి విషయాల్లో పెద్దగా ఆసక్తి చూపించడం లేదు.

-శ్రీనివాస్, హైదరాబాద్

## కళ్లు తిరిగే ఆస్తులు

**ఎన్నికల్లో** పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలు చూస్తుంటే కళ్లు తిరగకమానదు. అంతా కుబేరుడి వారసులుగానే కనిపిస్తున్నారు. ఎక్కువ మంది అభ్యర్థులు వందల కోట్ల ఆస్తులకు అధిపతులు. ఇవి అధికారికంగా ప్రకటించిన ఆస్తుల వివరాలు. ఇక అనధికారికంగా ఎంతఉంటాయో అంచనాలకు అందదు. వీరంతా రేపు ఎన్నికైన తర్వాత తమ ఆస్తులను కాపాడుకోవడానికి, వాటిని పెంచుకోవడానికి ప్రయత్నిస్తారు. అంతేతప్ప ప్రజాసమస్యలను పరిష్కరిస్తారని, ప్రజాసేవపై దృష్టి సారించగలరని విశ్వసించడం కష్టమే. ప్రజల్లారా ఓటు వేసే ముందు ఆలోచించండి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## చారిత్రక కట్టడాలను సంరక్షించాలి

చారిత్రక కట్టడాలను పూర్తిస్థాయిలో సంరక్షించాలి. వీటి గురించి వివిధ ప్రచార సాధనాల ద్వారా ప్రచారం చేయాలి. ఈ కట్టడాలు ఉన్న చోట పర్యాటకులు రాత్రిపూట బస చేయడానికి వసతి కూడా ఏర్పాటు చేయాలి. వారసత్వ సంపద అయిన చారిత్రక కట్టడాలను వాటి విశిష్టతను బయటి ప్రపంచానికి తెలిసే విధంగా కృషి చేయాలి. చిన్న చిన్న కట్టడాలను కూడా గుర్తించి వాటిని కూడా ఆదరణ లభించేలా కృషి చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నేను ముస్లింలకు వ్యతిరేకం కాదు: మీడియాతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 7:** ట్రిపుల్ తలాక్ రద్దు చేసినప్పుడు వారి ఆందోళనలను తాను అర్థం చేసుకున్నానని ముస్లిం సోదరీ మణులు భావించారని ప్రధాని మోడీవెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల సమరంలో వాడీవేడిగా జరుగుతోన్న తరుణంలో ఓ జాతీయ మీడియాతో మాట్లాడిన ఆయన ఈ విధంగా స్పందించారు. 'అది మా విధానం కాదు. నెహ్రూ కాలం నుంచే వారు ఈ కథనాలు ప్రచారం చేస్తున్నారు. ముస్లిం వ్యతిరేకులు అంటూ మాపై ఆరోపణలు చేస్తున్నారు. దాని నుంచి లబ్ధి పొందాలని చూస్తున్నారు. మమ్మల్ని వ్యతిరేకులుగా చూపించి.. తాము వారికి స్నేహితులమంటూ కపట ప్రేమను ప్రదర్శిస్తారు. కానీ ముస్లిం సమాజం చైతన్యవంతంగా మారింది. ట్రిపుల్ తలాక్ రద్దుచేసినప్పుడు వారి ఆందోళనపై నేను నిజాయితీగా ఉన్నానని ముస్లిం సోదరీ మణులు భావించారు. ఆయుష్మాన్ కార్డులు ఇచ్చినప్పుడు, కోవిడ్ వ్యాక్సిన్లు అందుబాటులోకి తెచ్చినప్పుడు వారు అలాగే భావించారు. నేను ఎవరిపైనా వివక్ష చూపడంలేదని వారు అర్థం చేసుకున్నారు. విపక్షాలు అబద్ధాలు బయటపడ్డాయి. అదే వారిబాధ. అందుకే తప్పుదోవ పట్టించేందుకు రకరకాల అబద్ధాలు చెప్తూనే ఉంటారు' అని మోడీ విరుచుకుపడ్డారు. కొద్దిరోజుల క్రితం ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజల సంపద అంతా మైనార్టీలైన ముస్లింలకు పంచుతుందని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. 'ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా 'పునఃపంపిణీ' చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చెప్పింది. ఆ మేరకు దేశ సంపదనంతా చొరబాటుదారులకు, ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి పంచుతారు' అని విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల్లో లబ్ధి కోసం ఒక వర్గానికి వ్యతిరేకంగా ఆయన ఇలాంటి వ్యాఖ్యాలు చేశారని విపక్షాలు తీవ్రంగా మండి పడ్డాయి. ఈ హక్కును వినియోగించుకోవాలని ముస్లిం వర్గానికి పిలుపు నిచ్చారు.



# ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపుల విడియోలు

## 25 వేల పెన్‌డ్రైవ్‌లలో రాష్ట్రం మొత్తం పంపిణీ
## కఠిన చర్యలేవని ప్రశ్నించిన కుమారస్వామి

**బెంగళూరు, మే 7:** హసన్‌ఎంపి ప్రజ్వల్‌రేవణ్ణ అనేకమంది మహిళలపై లైంగిక హింసకు పాల్పడ్డారన్న అభియోగాలపై కేసునడుస్తున్న వేళ కర్ణాటకలో మరో సంచలనం వెలుగులోకి వచ్చింది. ప్రజ్వల్‌రేవణ్ణ పాల్గొన్నారని చెపుతున్న మహిళలపట్లవేధింపుల వీడియోలను 25వేల పెన్‌డ్రైవ్‌ల్లోకి మార్చి హసన్‌నియోజకవర్గంలోను, రాష్ట్రంలోను పంపిణీచేసారని మాజీ సీఎం జెడిఎస్ అధినేత కుమారస్వామి ఆరోపించారు. ఈ కుట్ర వెనుక ప్రధాన హస్తం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె శివ కుమార్‌లే ఉన్నారని ఆయన అరోపించారు.



ఓపక్క ప్రత్యేక దర్యాప్తు కమిటీ విచారణచేస్తున్న తరుణంలో ఎన్నికల సమయంలో జెడిఎస్ పార్టీని, హసన్ నియోజకవర్గంలో తమ అభ్యర్థిని ఓడించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈకుట్రలకు పాల్పడుతున్నారని, ఇక సిట్‌ను ఏర్పాటుచేసి దర్యాప్తు చేయడందేనికని ఆయన ప్రశ్నించారు. అది స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ కాదని, సిద్దరామయ్య ఇన్వెస్టిగేషన్ టీమ్ అని జెడిఎస్ నేత ఆరోపించారు. తమ ఇంట్లో ఉన్న వంటమనిషిని లైంగిక వేధింపులకు గురిచేసారన్న ఆరోపణలపై ఎమ్మెల్యే హెచ్‌డి రేవణ్ణ, హసన్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణలపై కేసులు నమోదయ్యాయి. ఎమ్మెల్యే రేవన్న ఒకమహిళను కిడ్నాప్‌చేసారన్న ఫిర్యాదుపై అరెస్టుచేసారు. అంతేకాకుండా ఇదే కేసులో ప్రజ్వల "అత్యాచారానికి దిగారన్న కేసు కూడా నమోదయింది. 25వేల పెన్‌డ్రైవ్‌ల చెలామణిపై కుమారస్వామి మాట్లాడుతూ పోలీస్ అధికారులే పెన్‌డ్రైవ్‌లు పంపిణీచేసారని కాంగ్రెస్ ప్రతినిదులు వారిని బెదిరిస్తున్నారని ఆరోపించారు. బెంగళూరు రూరల్ నియోజకవర్గంలో పెన్‌డ్రైవ్‌ను సర్క్యులేట్‌చేసారని కాంగ్రెస్ అభ్యర్థి డికెసురేష్ పంపిణీచేసినట్లు తెలిందన్నారు. ఈ అభ్యర్థి డిప్యూటి సిఎం శివకుమార్ సోదరుడని గురుచేసారు. తమ పోలింగ్‌ఏజెంట్ పూర్ణచంద్ర జిల్లా డిసికి రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదుచేసారని జెడిఎస్‌నేత చెప్పారు. పూర్ణచంద్రకుఒకసందేశం వచ్చిందని ప్రజ్వల్ రేవణ్ణ వ్యవహారం మొత్తం వాట్సాప్‌ఛానల్‌లో వస్తోందిచూడమని చెప్పారన్నారు. నవీన్‌గౌడ అనే వ్యక్తి ఈ సందేశాలు పంపిస్తున్నట్లు తేలిందన్నారు. పూర్ణచంద్ర తన ఫిర్యాదులో నవీన్‌గౌడ, కార్తిక్ గౌడ, చేతన్ పుట్టరాజు అలియాస్ పుట్టిఅనే ఐదుగురి పేర్లను ఇచ్చారన్నారు. అయితే వీరిపై ఇప్పటివరకూ ఎలాంటి చర్యలుతీసుకోలేదని, మహిళల ఆత్మ గౌరవాన్ని కించపరుస్తూ వారిని అనవసరంగా బయటకీడ్చిన వీరిపై ముందు కేసులు నమోదుచేసి అరెస్టులు చేయాలన్నారు. మొత్తం 25వేలకుపైగా పెన్‌డ్రైవ్‌లు రాష్ట్రం మొత్తం చెలామణి అయ్యాయని తన వాదనకు బలంచేకూరుస్తూ స్థానిక మీడియా కథనాలను కూడా ఆయన ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రస్తుతం శివకుమార్ ఇన్వెస్టిగేషన్‌టీమ్, సిద్ధరామయ్య ఇన్వెస్టిగేషన్‌టీమ్‌లే నడుస్తున్నాయని ఆయన ఎద్దేవా చేసారు.

# 'పోల్' పదనిసలు



మంగళవారం మూడోవిడత పోలింగ్ సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు

## పోలింగ్ కేంద్రంలో ఐదుగురే ఓటర్లు
### 9గంటలకే 100శాతం పోలింగ్!

**ఛత్తీస్‌గఢ్,మే 7:** దేశంలో లోక్‌సభ ఎన్నికల మూడో దశ పోలింగ్ జరుగుతోంది. ఒక పోలింగ్ బూతులో 9గం. వందశాతం ఓటింగ్ నమోదైంది. ఇది వినేందుకు ఆశ్యర్యంగా అని పిస్తోంది. ఈ పోలింగ్ కేంద్రం ఛత్తీస్‌గఢ్‌లో ఉంది. వివరాల్లోకి వెళితే ఛత్తీస్‌గఢ్‌లోని షెర్డాండ్ పోలింగ్ స్టేషన్ నంబర్ 143లో మొత్తం ఐదుగురు ఓటర్లు తమ ఓటు వేశారు. దీంతో ఇక్కడ 100శాతం పోలింగ్ పూర్తయింది. ఎంపీని ఎన్నుకునేంకదు వీరంతా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. షెర్డాండ్ పోలింగ్ కేంద్రం కొరియా జిల్లాలోని సోనాహట్ జన్‌పాడ్ పంచాయతీ పరిథిలోని మారుమూల అటవీప్రాంతంలో ఉంది. ఐదుగురు ఓటర్ల కోసం ఇక్కడ పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ఇక్కడ ఓటింగ్ సమయం ఉదయం 7గం. నుంచి సాయంత్రం 6గంటల వరకు ఉండగా ఉంయ 9గం. లకే 100శాతం ఓటింగ్ నమోదైంది. జిల్లా ఎన్నికల అధికారి వినయ్‌కుమార్ లాంగే, సీఈవో డాక్టర్ ఆశుతోస్ చతుర్వేది. అదనపు



కలెక్టర్ అరుణ్ మార్కం. ఎస్టీఎం రాకేష్ సాహు తదితరజిల్లా అధికారుల పర్యవేక్షణలో ఈ ఓటింగ్ ప్రక్రియ జరిగింది. ఈ ఓటర్లకు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వినయ్ కుమార్ లాంగే కృతజ్ఞతలు తెలిపారు. నాంచల్ ప్రాంతంలో షెర్డాండ్‌లో మొత్తం ఐదుగురు ఓటర్లు ఉన్నారు. ఈ ఐదుగురిలో ఓటర్లలో ఇద్దరు మహిళలు, ముగ్గరు పురుషులు, ఈప్రాంతంలో కనీస సౌకర్యాలు లేవు. ఇక్కడికి చేరుకోవడానికి పక్కా రోడ్లు లేవు. గ్రామ పంచాయాతీ చందా నుంచి పోలింగ్ పార్టీలు ట్రాక్టర్లలో పోలింగ్ కేంద్రానికి చేరుకుని, ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు.

## ఓటర్లపై తేనెటీగల దాడి.. ఎనిమిది మందికి గాయాలు!

**ఛత్తీస్‌గఢ్, మే 7:** ఈ రోజు లోక్‌సభ ఎన్నికల్లోని మూడో దశ పోలింగ్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కొన్ని చోట్ల అనూహ్య ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని జషూర్‌లోని ఆరా పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో నిలుచున్న ఓటర్లపై తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ ఘటనలో గాయపడిన ఎనిమిది మంది ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. వీరిని ఆసుపత్రిలో జష్పూర్ ఎమ్మెల్యే పరామర్శించారు. మంగళవారం ఉదయం 7గం.కు జష్పూర్ జిల్లాలలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రారంభమైంది. తొలుత 85ఏళ్ల విద్యావతి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలోలన తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. పెట్రోలింగ్ బృందాన్ని నియమించారు. ఎండవేడిని దృష్టిలో ఉంచుకుని ఓటర్లకు నీడ కల్పించే ఏర్పాట్లు చేశారు. జషూనపర్ జిల్లా పరిధిలో 878 పోలింగ్ స్టేషన్లలో ఏర్పాటు చేశారు. ఒక్కోపోలింగ్ బూతులో నలుగురు ఉద్యోగల బృందం విధులు నిర్వహిస్తోంది.

# నిలిచిన సునీతా విలియమ్స్ రోదసి యాత్ర!

**వాషింగ్టన్,మే7:** సునీతా విలియమ్స్ చేపట్టాల్సిన మూడో రోదసి యాత్ర వాయిదా పడింది. రాకెట్‌లో తలెత్తిన సాంకేతిక లోపం వల్ల మిషన్‌ను నిలిపివేస్తున్నట్లు నాసా ప్రకటించింది. భారత కాలామానం ప్రకారం మంగళవారం ఉదయం 8.4గంటలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లాల్సి ఉంది. కానీ చివర్లో గుర్తించిన లోపం కారణంగా ప్రస్తుతానకి ఈ మిషన్‌ను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ప్రకటించింది. తిరిగి ఎప్పుడు చేపడతారనేది మాత్రం వెల్లడించలేదు. ఫ్లోరిడాలోని కేప్ కెనావెరాల్‌లో ఉన్న కెన్నెడీస్పేస్ సెంటర్ నుంచి బోయింగ్‌కు చెందిన అట్లాస్ వి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లడానికి సిద్ధమైంది. సరిగ్గా 90 నిమిషాల ముందు మిషన్‌ను ఆపేస్తున్నట్లు నాసా ప్రకటించింది. రాకెట్‌లోని ఆక్సిజన్ రిలీఫ్ వాల్వ్ పనితీరు అసాధారణంగా ఉన్నట్లు తెలిపింది. అప్పటికే వ్యోమనౌకలోకి ప్రవేశించిన సునీత విలియమ్స్‌తోపాటు మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్ సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. తాజా మిషన్‌లో భూకక్ష్యలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం వారం పాటు బసచేయాలనేది ప్రణాళిక. స్టార్‌లైనర్ అభివృద్ధిలో అనేక ఇబ్బందులు తలెత్తాయి. 2019 ప్రయోగాత్మకంగా చేపట్టిన స్టార్‌లైనర్ తొలి మానవరహిత యాత్ర ఐఎస్ఎస్‌ను చేరుకోలేకపోయింది. మరో యాత్రలో పారాచూట్ సమస్యలు తలెత్తాయి. దీని వల్ల ఈ ప్రాజెక్టులో చాలా సంవత్సరాలు జాప్యం జరిగింది. స్టార్‌లైనర్‌తో మానవసహిత యాత్ర నిర్వహించడం ఇదే మొదటిసారి. తాజాది విజయవంతమైతే ఐఎస్ఎస్‌కు వ్యోమగాములను చేరవేసే రెండో వ్యోమనౌక అమెరికాకు అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం స్పేస్ ఎక్స్ వ్యోమనౌక ఈ సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. మిషన్ పైలట్‌గా వ్యవహరించాల్సి సునీతకు ఇది మూడో అంతరిక్షయాత్ర గతలో ఆమె 2006,2012లో రోదసిలోకి వెళ్లారు. మొత్తం 50 గంటల 40నిమిషాల పాటు స్పేస్‌వాక్ నిర్వహించారు. 322 రోజుల పాటు అంతరిక్షంలో గడిపారు. మునుపటి యాత్రలో భగవద్గీతను తీసుకెళ్లాల్సిన ఆమె ఈసారి తన ఆరాధ్యదైవం గణపతి విగ్రహాన్ని వెంట పట్టుకెళ్లనున్నట్లు వెల్లడించారు స్టార్‌లైనర్‌కు ఇది మొదటి మానవ సహిత యాత్ర కావడం వల్ల ఒకింత ఆత్రతగా ఉందని అంతకు ముందు వెల్లడించారు. అయినప్పటికీ గాబారా పడిపోయి పరిస్థితి ఏమీ లేదని చెప్పారు.



## రష్యా దేశాధ్యక్షుడిగా పుతిన్ ఐదో సారి ప్రమాణం



**మాస్కో, మే 7:** రష్యా దేశాధ్యక్షుడిగా మంగళ వారం వ్లాదిమిర్ పుతిన్ ప్రమాణ స్వీకారం చేశారు. అయిదోసారి ఆయన ఆ బాధ్యతలను చేపట్టారు. మాస్కోలోని గ్రాండ్ క్రెమ్లిన్ ప్యాలెస్‌లో ప్రమాణస్వీకారోత్సవం వైభవంగా జరిగింది. తన వర్క్ ఆఫీసు నుంచి ప్రత్యేక కారు రైడ్‌లో 71 యేళ్ల పుతిన్ క్రెమ్లిన్ ప్యాలెస్‌కు వెళ్లారు. రాజ్యాంగానికి చెందిన ఒక ప్రత్యేక కాపీపై ఓ చేయి వేసి దేశానికి సేవ చేయనున్నట్లు ప్రమాణస్వీకారం చేసారు. 2020లో జరిగిన సవరణలతో కూడిన రాజ్యాంగ పుస్తకాన్ని ప్రమాణ స్వీకారం వేళ వినియోగించారు. జాతీయ పార్లమెంటుకు చెందిన చట్టసభ ప్రతినిధులు, న్యాయమూర్తులు ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు. చీఫ్‌జస్టిస్ వలెరి జోర్కిన్.. పుతిన్ అయిదోసారి అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని ధ్రువీకరించారు. దీంతో మరో ఆరేళ్లపాటు రష్యా అధ్యక్షుడిగా పుతిన్ కొనసాగనున్నారు. 2000, 2004, 2012, 2018 సంవత్సరాల్లో పుతిన్ ప్రమాణం చేశారు. ఈ యేడాది జరిగిన ఎన్నికల్లో పుతిన్ 87.28 శాతం ఓట్లతో గెలుపొందారు.

## గౌతమ్‌బుద్ధ వర్సిటీ వాటర్‌ట్యాంక్‌లో మహిళ మృతదేహం

**గ్రేటర్‌నోయిడా, మే 7:** నగరంలో ఉన్న గౌతమ్ భుద్ధ యూనివర్సిటీ సిబ్బంది క్వార్టర్లనుంచి ఒకమహిళ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆమె మృతి సంఘటనలో ఆమె భర్త, అత్తల ప్రమేయం ఉందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. కౌశల్ అనే మహిళ తన భర్త కపిల్‌తో కలిసి నివసిస్తోంది. అలాగే వీరితోపాటే ఆమె అత్తకూడా సమీపంలోనే ఉంటున్నది. దంపతులమధ్య తరచూ తగాదాలు జరుగుతుండేవి. ఈఘర్షణల నేపథ్యంలోనే భర్త, అత్త కలిసి భార్యనుహత్యచేసి అక్కడినుంచి పరారయ్యారని తెలుస్తోంది. యూనివర్సిటీ



క్వార్టర్‌లోని తన ఇంటిపైకప్పుపై ఉన్న వాటర్ ట్యాంక్‌లోనే 32 ఏళ్ల మహిళ మృతదేహం లభించిందని తమకు సమాచారం అందిందని ఆమెభర్త 33 ఏళ్ల వ్యక్తి పరారీలో ఉన్నట్లు గుర్తించామని, కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మహిళ భర్త జెఐఎంఎస్ ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు. తరచూ వారిద్దరి మధ్య ఘర్షణలు జరుగుతుండేవి. ముందురోజు కూడా వీరిద్దరిమధ్య ఘర్షణ జరిగిందని, రాను రాను ఈ వాగ్వాదం పెరిగి ఉంటుందని భర్త తన భార్యనుహత్యచేసి ఆమె మృతదేహాన్ని వాటర్‌ట్యాంక్‌లో పడేసినట్లు పోలీసులు అనుమాని స్తున్నారు. మృతదేహాన్ని పోలీసులు స్వాధీనంచేసుకుని పోస్టుమార్టంకకు పంపించామని భర్త, అత్తకోసం గాలిస్తున్నట్లు తెలిపారు. పిఆర్‌వి కంట్రోల్‌రూమ్‌కు వచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్నట్లు తెలిపారు.

## కేరళలో మరో కొత్త వైరస్: మూడు జిల్లాల్లో వెస్ట్‌నైల్ ఫీవర్ కేసులు నమోదు



**కోజికోడ్, మే 7:** కేరళ రాష్ట్రంలో ఇపుదు కొత్త విషజ్వరాలు నమోదవుతున్నాయి. వెస్ట్‌నైల్‌ఫీవర్ కేసులు ఎక్కువగా వస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరించారు. మాలాప్పురం, కోజికోడ్, త్రిశూర్‌జిల్లాల్లో కేసులునమోదయ్యాయని, అంతేకాకుండా ఇద్దరు మరణించినట్లు కూడా వెల్లడించారు. ఈ వైరస్ కేవలం దోమకాటువల్లనే వ్యాప్తిచెందుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆరోగ్య మంత్రి వీణాజార్జి మాట్లాడుతూ దోమలనిర్మూలన ఎక్కువ జరగాలని సూచించారు. మురుగనీటిని ఎక్కువ నిల్వ ఉండకుండాచర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే రుతుపవనాల సీజన్‌కావడంతో ఈవైరస్ మరింత వ్యాప్తిచెందే ప్రమాదం ఉందని వెస్ట్‌నైల్ జ్వరాలు మరింత ఉధృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వెస్ట్‌నైల్ జ్వరం అనేది కేవలం క్యూలెక్స్ అనే దోమకాటుతో సంభవిస్తుందని తేల్చారు. జపనీస్ ఎన్‌సైఫలిటిస్ లేదా జపాన్‌ఫీవర్ చిన్నపిల్లలకు సోకుతుందని, అయితే ఈ వెస్ట్‌నైల్ ఫీవర్ యువజనాభాకు ఎక్కువ సోకుతుందని స్పష్టం చేసారు. 1937లో ఈ వ్యాధిని మొట్టమొదటి సారి గుర్తించారు. ఆతర్వాత 2011లో కేరళలో గుర్తించారు. మొదటికేసు అలప్పూజలో గుర్తించారని వైద్య అధికారులు వెల్లడించారు. ఈ వ్యాధి సోకిన వెంటనే తలనొప్పి, జ్వరం, కండరాల నొప్పులు, మందకొడితనం, జ్ఞాపకశక్తి క్షీణిస్తుండటం వంటివి లక్షణాలుగా ఉంటాయి. వెస్ట్‌నైల్ ఫీవర్‌సోకిన వెంటనేకొంతమందిలో శరీరతత్వాన్ని బట్టి బయటికి కనిపించదు. అయితే తీవ్రతపెరిగే కొద్దీ లక్షణాలు బయట పడతాయని వైద్య అధికారులు చెపుతున్నారు. వెంటనే సమీపంలోని వైద్యులను సంప్రందించి చికిత్సలు తీసుకోవాలనికేరళ ఆరోగ్యశాఖ సూచనలు జారీచేసింది. దోమల నివారణకోసం ఇళ్లలో దోమతెరలు, మస్కిటో కాయిల్స్, రెపెల్లెంట్ వంటివి వాడుకోవాలని వైద్యశాఖ ప్రజలకు సూచనలు జారీచేసింది.

# పతంజలిపై కేసువేసి మీరు చేస్తున్నదేమిటి?
## ఐఎంఎ అధ్యక్షుడి ఇంటర్వ్యూపై సుప్రీం చురకలు

**న్యూఢిల్లీ, మే 7:** ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యాపార ప్రకటనలుజారీచేస్తూ అల్లోపతి వైద్యం, చికిత్స మందులను కించపరిచే ప్రకటనలు జారీచేసిన పతంజలి ఆయుర్వేద సంస్థ కేసులో పిటిషనర్లు భారతీయ వైద్యమండలి (ఐఎంఎ)కు సుప్రీం బెంచ్ చురకలు వేసింది. తప్పుదోవ పట్టించేవిధంగాప్రకటనలు ఇచ్చారని కేసులు దాఖలుచేస్తున్న మీరుచేస్తున్న పనేమిటి? కేసు కోర్టులో నడుస్తుండగా మీరు ఇంటర్వ్యూలు ఇవ్వడం ఏమిటి? ఇలా ఎందుకు జరిగింది అంటూ పిటిషనర్ తరపు న్యాయవాదిని సుప్రీం తీవ్రంగా మందలించింది. జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ ఎ అమానుల్లాలతో ఉన్న బెంచ్‌పై ఈ ఇంటర్వ్యూ ఇచ్చి గౌరవ న్యాయస్థానాన్ని సైతం ధిక్కరించారని, ఐఎంఎ అధ్యక్షునిపై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ పతంజలి బాలకృష్ణ దాఖలుచేసిన పిటిషన్‌పై సుప్రీం బెంచ్ విచారణకు స్వీకరించి ఐఎంఎ తీరును ప్రశ్నించింది. ఐఎంఎ తరపున సీనియర్‌న్యాయవాది పిఎస్ పట్వాలియా తన వాదనలు వినిపిస్తూ ఐఎంఎ అధ్యక్షుడు అశోకన్ సుప్రీం విచారణను ప్రశంసిస్తూనే ఉన్నారని, అయితే ఒక ప్రముఖ ప్రశ్న వేయడంతో వాటికి జవాబుగా మాత్రమే స్పందించారనిఅన్నారు. విచారణలో ఉండగా మీ క్లయింటు మీడియా ఇంటర్వ్యూలకు వెళుతున్నారు ఇది కోర్టు ధిక్కరణ కిందకు రాదా అని ప్రశ్నించారు. ఐఎంఎ అధ్యక్షుడి వివరణకోసం వచ్చే విచారణవరకూ గడువు ఇవ్వాలనిసీనియర్ న్యాయవాదికోరారు. అంతేకాకుండా కోర్టు విచారణలో ఉన్నంతవరకూ నోరుమూసుకుని ఉండాలని చెపుతామని, అంతేకాకుండా తమ క్లయింట్ సారి చెపుతారని కూడా అన్నారు. ఒకకేసు విచారణలో ఉన్నపుడు ప్రతివాదికి వర్తించేఅన్ని అంశాలు పిటిషనర్‌కు కూడా వర్తిస్తాయన్నది గుర్తుంచుకోవాలని సుప్రీం మందలించింది. పతంజలి ఎండి బాలకృష్ణ ఐఎంఎ అధ్యక్షుడు ఇచ్చిన ఇంటర్వ్యూను ప్రస్తావిస్తూ పిటిషన్ దాఖలుచేసారు. కోర్టు విచారణాంశాల్లోనేరుగా జోక్యంచేసుకున్నట్లుగా ఆయన ఇంటర్వ్యూలున్నాయని, కోర్టు హుం దాతనాన్ని గౌరవానికి భంగం కలిగించేదిగా ఉందని, ప్రజల్లో న్యాయస్థానాల పట్లచుల కనభావం



ఏర్పరిచేవిధంగా ఉందని ఫిర్యాదు చేసారు. అంతేకాకుండా ఐఎంఎ అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. హరిద్వార్ కేంద్రంగా పనిచేస్తున్న పతంజలి ఆయుర్వేద జారీచేసినవ్యాపారప్రకటనల్లో అల్లోపతి వైద్యంకంటే ఆయుర్వేదం తమ ఉత్పత్తులు వాడితే చురుగ్గా నయం అవుతుందని చెపుతూ ప్రకటనలుజారీచేసిఅల్లోపతి వైద్యం, మందుల వల్ల ఉపయోగం లేదన్న రీతిలో ప్రకట నలు ఇచ్చి ప్రజల్లో అల్లోపతి వైద్యం పట్ల అపో హాలు కలిగించే విధంగా వ్యవహరించారని చెపుతూ పిటిషన్ దాఖలు చేసారు.

## ఆభరణాలతో ఉన్న కంటైనర్ బోల్తా
### డ్రైవర్, సెక్యూరిటీ గార్డుకు గాయాలు

**ఈరోడ్(తమిళనాడు), మే 7:** వందలకోట్ల రూపాయల విలువచేసే బంగారు ఆభరణాలను తరలిస్తున్న కంటైనర్ బోల్తాపడిన సంఘటన తమిళనాడులో చోటుచేసుకుంది. తమిళనాడులోని ఈరోడ్ సమీపంలో చిటోడేలో 810 కిలోల పసిడితో వెళుతున్న ఒకప్రైవేటు కంటైయినర్ సోమవారం రాత్రి బోల్తా పడినట్లు పోలీసులు వెల్లడించారు. అందులో ఉన్న బంగారు ఆభరణాల విలువ 666 కోట్లు ఉంటుందని అంచనావేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలప్రకారం ఓప్రైవేటు లాజిస్టిక్స్ సంస్థకు చెందిన కంటెయినర్ బంగారు ఆభరణాలను లోడ్‌చేసుకునికోయం బత్తూరు నుంచి సేలంకు బయలుదేరింది. సమతువపురం సమీపంలోకిరాగానేడ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో వాహనం అదుపు తప్పి బోల్తాపడింది. ఈఘటనలోడ్రైవర్ శశికుమార్‌తో పాటు సెక్యూరిటీగార్డు బాల్‌రాజ్ కిందపడిపోవడంతో గాయపడ్డారు. అయితే కంటెయిర్‌లోపల ఉన్న ఆభరణాలు సురక్షితంగానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు చిటోడే పోలీసులు తెలిపారు.

# కాషాయ గూటికి చేరిన రాధిక!

**న్యూఢిల్లీ, మే 7:** ప్రముఖ నటుడు శేఖర్ సుమన్, కాంగ్రెస్‌పార్టీ మాజీ ప్రతినిధి రాధిక ఖేర బీజేపీలో బీజేపీలో చేరారు. మంగళవారం న్యూఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో వారిద్దరికి ఆ పార్టీ నేత వినోద్ తావ్డే కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. అనం తరం రాధిక ఖేడా మాట్లాడుతూ అయోధ్యలోని రామ మందిరాన్ని దర్శించిన అనంతరం కాంగ్రెస్ పార్టీలోని అగ్రనేతలు తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపిం చారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో న్యాయయాత్ర చేస్తున్న సమయంలో పార్టీలోకి కీలక నేత సుశీల్ ఆనంద్ సుక్ తనతో వ్యవహరించిన తీరును వివరించారు. ఈ



అంశాన్ని పార్టీలోని సీనియర్ నేతలు సచిన్ పైలెట్, జైరాం రమేష్‌కు దృష్టికి తీసుకు వెళ్లి ఫిర్యాదు చేశానని తెలిపారు. కానీ సుశీల్ ఆనంద్‌పై వాళ్లు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆమె ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు సచిన్ పైలెట్‌కు ఫోన్‌చేస్తే.. తనతో మాట్లాడేందుకు ఆయన ఇష్టపడలేదన్నారు. అయోధ్యలోని రామమందిరాన్ని ఇటీవల రాధిక సందర్శించారు. అందుకు సంబంధించిన పొటోలు, వీడియోలు..సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ తనను లక్ష్యంగా చేసుకొందని రాధిక ఖేడాఆరోపిస్తున్నారు. ఇక శేఖర్ సుమన్ బీజేపీలో చేరడంతో ఆయన రాజకీ యాల్లో సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించినట్లు అయింది. 2009లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పాట్నా సాహెబ్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేశారు. ఆయన ప్రత్యర్థిగా బీజేపీ అభ్యర్థి, ప్రముఖ నటుడు శతృఘ్న సిన్హాబరిలో నిలిచారు. అయితే ఈ ఎన్నికల్లో శతృఘ్న సిన్హా విజయం సాధించారు. 2012లో శేఖర్ సుమన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాటి నుంచి ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

**BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 25 of 2024**
HDFC Bank Ltd. ...Applicant
And
M/s. Arrow Impex and Others ...Defendant(s)

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**M/s.** Arrow Impex, 8-3-820/1/2, Sri Sai Complex, 5th Floor, Srinagar Colony, Main Road, Yella Reddy Guda, Ameerpet, Hyderabad - 500073, Telangana State. E-Mail: arrowipex7@gmail..com. ...Defendant No. 1
**Also at:** M/s. Arrow Impex, 1B, 2nd Floor, D. No. 15-505, Venkataramapuram, Main Road, SPS Nellore 524001, Andhrapradesh State, Ph. No.: 99892 84111.
**2. Mr. Haribabu Deepaga,** S/o. Chinna Penchalaiah, Age: 34 Years, Occ: Business, Ramannagari palli, Harijanawada, Chintalapalem Post, Chintalapalem, SPS Nellore - 524343, Andhrpradesh. ...Defendant No. 2
**3. Mr. Mohanrao Amarthaluru,** S/o. Dasaradharamaiah, Age: 52 Years, Occ: Business, 27-3-482, Usman Sahebpet, Ramnagar, SPS Nellore - 524002, Andhrpradesh. ...Defendant No. 3 ...Defendants

Please take the summons in the above **O.A. No. 25 of 2024** filed by the Applicant for Recovery of money of **Rs. 1,85,13,291.33 PS** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vartha""** Telugu Daily, newspaper and posted the matter to **11-06-2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **11.06.2024 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
(By order of the Court)
**Asst Registrar**
**Debts Recovery Tribunal - II**
**Hyderabad.**

# దేశానికి మోడీ పాలనే శ్రీరామ రక్ష

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ


కొడంగల్‌లో మాట్లాడుతున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు

**కొడంగల్, మే 7, ప్రభాతవార్త:** భారతదేశానికి నరేంద్రమోడీ పాలనే శ్రీరామ రక్ష అని ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయమని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డికె. అరుణ అన్నారు. మంగళవారం రాత్రి కామారెడ్డి, గోషామాల్ బీజేపీ ఎమ్మెల్యేలు వెంకటరమణరెడ్డి, రాజాసింగ్‌లతో కలిసి కొడంగల్‌లో ప్రసంగించారు. హిందూ ధర్మం బతకాలంటే మోడీ మూడోసారి ప్రధాని కావాలని అన్నారు. కేంద్రంలో మోడీ 10 యేళ్ల పాలనలో ఒక్క అవినీతి లేదని, తెలంగాణ అభివృద్ధి కోసం మోదీ అనేక నిధులు మంజూరీ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. పీఎం మోడీ చేసిన అభివృద్ధి పనులను చెప్తు గెలిపిస్తే చేసే పనులను చెప్తు ప్రజలను ఓట్లు అడుగుతున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు వివరిస్తు ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు.గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో కొడంగల్ అభివృద్ధి అనేక నిధులు మంజూరీ చేశానని చెప్పారు.కొడంగల్ ఎవరి జాగిరి కాదని,ఇది మా గడ్డ,,ఇది నా అడ్డా అంటూ ప్రజలు ఎవ్వరు అధైర్యపడవద్దని,అండగా తాను ఉంటానని భరోసా ఇచ్చారు.తమ కుటుంబం 60 ఏళ్లుగా రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబంగా ప్రజలకు సేవ చేస్తున్నామని,తన తండ్రి,సోదరుడు ప్రజా సేవలోనే తూటాలకు బలైయ్యారని గుర్తు చేశారు.ఎంపీగా తనకు అవకాశం కల్పిస్తే జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.తాను ఒక మహిళను అని చూడకుండా సీఎం రేవంత్‌రెడ్డి తనపై విమర్శలు చేస్తు మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నడని అన్నారు.ప్రజా సంక్షేమాన్ని విస్మరించడంతోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ప్రజలు ఫాంహౌజ్‌కు పంపారని, రేవంత్‌రెడ్డి అభద్రతా భావంలో నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడని,ఇలాగే వ్యవహరిస్తే త్వరలోనే ఆయనకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేశాకే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు.సమావేశంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## వాణిజ్య పన్నుల అధికారుల అధికారాలు కట్

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త :** జీఎస్టీ (వస్తు సేవల పన్ను) రిఫండ్ విషయంలో జరిగిన అక్రమాలు, అవకతవకల నేపథ్యంలో శాఖ పనితీరును సంస్కరించాలని ఆ శాఖ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఇందులో భాగంగా కమర్షియల్ టాక్స్ అధికారుల (సిటిఒ)లకు ఉన్న అపరిమిత అధికారాల్లో కోత పెట్టేందుకు నిర్ణయించారు. ప్రధానంగా జీఎస్టీ రిఫండ్‌పై అధికారులకు ఉన్న స్క్రూటినీ పరిమితిని తగ్గించింది.

దీనికి సంబంధించి అంతర్గతంగా నోట్ పంపినట్లు తెలియవచ్చింది. జీఎస్టీ రిఫండ్‌కు సంబంధింది లక్ష రూపాయల ఓపు ఉన్న క్లములను మాత్రమే కమర్షియల్ టాక్స్ అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. లక్ష రూపాయల నుండి కోటి రూపాయల వరకూ క్లయిములను పరిష్కరించే బాధ్యతను జాయింట్ కమిషనర్లకు అప్పగించారు. అలాగే కోటి రూపాయలకు పైబడి రిఫండ్ దరఖాస్తుల స్నింటినీ కమిషనర్ వద్దకు పంపాలని స్పష్టం చేశారు. ఇందువల్ల జీఎస్టీ రిఫండ్ విషయంలో అక్రమాలు కొంత అయినా తగ్గే అవకాశాలు ఉంటాయని భావిస్తున్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలపై సమగ్ర నివేదిక

### రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని సంక్షేమ శాఖలకు చెందిన హాస్టళ్లలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర సర్కార్‌ను ఆదేశించింది. ఈ నివేదికను జూన్ 10వ తేదీ లోగా సమర్పించాలని స్పష్టం చేసింది. సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు సక్రమంగా లేవంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్ కుమాఠ్ ధర్మాసనం విచారణ జరిపింది. హాస్టళ్లలో కలుషిత ఆహారం తిని 60 రోజుల్లో ముగ్గురు విద్యార్థులు మరణించడంతో పాటు, మరో 100 మంది అనారోగ్యానికి గురయ్యారని పిటీషనర్ల తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రంలోని 2,800 హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో 7.58 లక్షల మంది సాంఘిక, గిరిజన, వెనుకబడిన, మైనార్టీ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఆయా హాస్టళ్లు, పాఠశాలోలన 52 వేల మరుగుదొడ్లు, 30 వేలకు పైగా బాత్‌రూములను ఏర్పాటు చేయాల్సిన అసరం ఉందని వివరించారు. దీనిపై హాస్టళ్లల్లో వసతుల కొరత ఉన్న మాట వాస్తవమేనని రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనపు అడ్వకేట్ జనరల్ మహ్మద్ ఇమ్రాన్ ఖాన్ అంగీకరించారు. వేసవి సెలవులు ముగిసే లోగా ఈ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. దీంతో ధర్మాసనం విచారణను జూన్ 10వ తేదీకి వాయిదా వేసింది.

## ఎడ్ సెట్-2024 దరఖాస్తు గడువు పెంపు

### 10 వరకు అపరాధ రుసుం లేకుండా స్వీకరణ

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 2 సంవత్సరాల బిఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2024 దరఖాస్తు గడువును పెంచారు. ఎటువంటి అపరాధరుసుం లేకుండా ఈ నెల 10 వరకు స్వీకరించనున్నారు. ఎడ్‌సెట్-2024 నోటిఫికేషన్‌ను మార్చి 6న జారీ చేశారు. మార్చి 6 నుంచి ఈ నెల 6 వరకు అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించారు. అభ్యర్థుల నుంచి వచ్చిన వినతుల మేరకు దరఖాస్తు గడువును ఈ నెల 10 వరకు పొడిగించినట్టు ఎడ్‌సెట్-2024 కన్వీనర్ సీనియర్ ప్రొఫెసర్ మృణాళిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎడ్‌సెట్‌ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. అపరాధ రుసుంతో మే 13 వరకు స్వీకరిస్తారు. మే 23న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు.

## మిర్చికి రికార్డు స్థాయిలో రూ.35 వేలు ధర

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త :** తెలంగాణలోని వివిధ మార్కెట్లలో దేశీ మిర్చికి రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది. ప్రస్తుత ఈ వేసవి సీజనులో ఇంట్లో వాడకంతో పాటు, మామిడి పచ్చళ్ల సీజన్ కావడంతో దేశీ మిర్చికి గిరాకీ ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో మిగిలిన మిర్చి రకాల కన్నా యూఎస్ 341 దేశీ మిర్చికి డిమాండ్ పెరిగింది. ఫలితంగా ఏప్రిల్‌మొదటి వారంలో క్వింటాలు 26 వేల రూపాయలు పలికిన మిర్చికి ఇప్పుడు 10 వేల రూపాయలకు పైగా పెరుగుదల చోటు చేసుకుంది. దీంతో ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాలుకు 35 వేల రూపాయలకు పైగా ధరకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. అలాగే తేజ రకం మిర్చి క్వింటాలుకు 17 వేల రూపాయకు పైనే రేటు పలుకుతోంది. అయితే ఇదే సమయంలో సింగిల్ పట్టి మిర్చి రకం ధర మాత్రం భారీగా పతనమైంది. ఏప్రిల్ మొదటి వారంలో సింగిల్ పట్టి మిర్చి క్వింటాల్‌కు 45 వేల రూపాయలు ఉండగా, ప్రస్తుతం దారుణంగా 7 వేల రూపాయల నుండి 5 వేల రూపాయలే పలుకు తోందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# డిమాండ్ మేరకు బీర్ల సరఫరాకు చర్యలు తీసుకోవాలి

## ఎక్సైజ్ కమిషనర్‌కు వైన్‌షాప్ నిర్వాహకుల విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త :** తెలంగాణలో బీరు ప్రియులకు కష్టకాలం వచ్చింది. వేసవి కాలంలో బీర్ల కొరత ఏర్పడటంతో చాలి నన్ని బీర్లు దొరకక మద్యం ప్రియులు అసంతృప్తి చెందుతున్నారు. ఎండలు, పెరగడం, ఐపీఎల్, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీర్లకు భారీగా డిమాండ్ ఏర్పడింది. అయితే, డిమాండ్‌కు తగిన విధంగా సప్లై లేకపోవడంతో రాష్ట్రంలోని చాలా చోట్ల వైన్ షాపుల ఎదుట నో స్టాక్ బోర్డులు దర్శనమనిస్తున్నాయి. ఇదే అదనుగా కొన్ని చోట్ల అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మద్యం ప్రియులు కోరుతున్నారు. ఎండాకాలం చల్లని బీరు తాగేందుకు మద్యం ప్రియులు ఎక్కువగా ఆసక్తి చూపిస్తారు. దానికి తోడు ఐపీఎల్ రావడంతో మధ్యాహ్నం నుంచే మ్యాచ్‌లు వీక్షిస్తూ బీర్లు సేవిస్తున్నారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం కూడా బీర్లకు డిమాండ్ అధికంగా పెరగడానికి కారణమైంది. బీరు ప్రియుల డిమాండ్ మేరకు సరఫరా లేకపోవడంతో వైన్ షాపుల నిర్వాహకులు నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు. స్టాక్ ఎంత వచ్చినా రెండు గంటల్లోపే బీర్లన్నీ అమ్ముడవుతున్నాయని వైన్ షాపుల నిర్వాహకులు పేర్కొంటున్నారు. బీర్లు చల్లగా లేకపోయినా కొనుగోలు చేసి తీసుకుని వెళుతున్నారంటే ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో బీర్లు సరిపడా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలంటూ ఎక్సైజ్ శాఖ కమిషనర్‌ను కలిశారు వైన్ షాపుల నిర్వాహకులు. రోజుకు ఒక్క వైన్ షాపులో కనీసం 1200 నుంచి 1500 ల బీర్లు సరఫరా చేస్తామనీ, కానీ తమకు ఎక్సైజ్ డిపో నుంచి కేవలం 200 నుంచి 240 బీర్లు మాత్రమే సరఫరా అవుతున్నాయని కమిషనర్‌కు తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఏడాదికి ఒక్కో వైన్ షాపుకు రూ.కోటి 10 లక్షలు లైసెన్స్ ఫీజు రూపంలో ప్రభుత్వానికి చెల్లిస్తున్నామనీ, బీర్ల సరఫరా లేని కారణంగా తాము నష్టపోవాల్సి వస్తున్నదని పేర్కొన్నారు. బీర్లు ఎక్కువగా ఫిబ్రవరి, మార్చ్, ఏప్రిల్, మే, జూన్ నెలలోనే డిమాండ్ ఉంటుందనీ, ఈ సమయంలో ఎక్సైజ్ శాఖ డిమాండ్ మేరకు సరఫరా చేయకపోవడంతో బీర్లను అమ్మలేకపోతున్నామనీ, డిమాండ్‌కు అనుగుణంగా బీర్ల సరఫరా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.



# గ్రామపంచాయతీలకు వచ్చేది కేంద్ర నిధులే

### మహిళలకు 30శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రభుత్వం బిజెపి

### రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అటకెక్కాయి

### బిఆర్ఎస్ పార్టీ ఖాళీ.. మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయం

### రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ

**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** రాష్ట్రాలలో గ్రామపంచాయతీలకు వచ్చే నిధులన్ని కేంద్ర ప్రభుత్వ నిధులే .. ఆ నిధులను సద్వినియోగం చేసుకుంటూ వేరే పార్టీలు మేము నిధులు కేటాయిస్తున్నామని మాయమాటలు చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్నారని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ అన్నారు. కోదాడ పట్టణంలోని బీజేపీ జన జాతర సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, చౌడ శ్రీనివాసరెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావు, మల్లెబోయిన అంజి యాదవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భజన్‌లాల్‌శర్మ మాట్లాడుతూ ... గత పది సంవత్సరాల నుంచి కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కానీ, ఉగ్రవాదుల అరాచకాలు గాని జరగట్లేదంటే కేవలం నరేంద్రమోడీ నాయకత్వం అని అన్నారు. రాష్ట్రాలలో గ్రామాలు అబివృద్ధి చెందుతున్నాయి అంటే కేంద్ర ప్రభుత్వం నిధులే కారణమని ఆయన అన్నారు. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ వారికి ఈ సభ వేదికగా నేను చెప్పేది ఒక్కటే నరేంద్రమోడీ రాజ్యాంగ బద్ధంగా పరిపాలన చేస్తున్నాడని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అటకెక్కినాయని, రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని, అయినా సరే పట్టించుకోకుండా వారికి ఓట్లే ముఖ్యం అనుకుంటూ ప్రచారాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అనంతరం బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ.2500లు ఇస్తానని ఇవ్వకుండా మహిళలను మోసం చేసిందని అన్నారు. కౌలు రైతులకు పైసలు ఇస్తా అని రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు నన్ను నల్గొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా గెలిపిస్తే హైద్రాబాద్ టూ విజయవాడ ఫాస్ట్ ట్రైన్ రైలు మార్గం నరేంద్రమోడీ నాయకత్వంలో వేయిస్తానని అన్నారు. కేంద్రంలో బీజేపీకు 400ల సీట్లతో మూడోసారి నరేంద్రమోడీ ప్రధానమంత్రి అవుతాడని అన్నారు. హుజూర్‌నగర్ కోదాడ నియోజకవర్గం కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చికోటి ప్రవీణ్‌కుమార్, కనగాల నారాయణ, శ్రీలతరెడ్డి, బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, యాద రమేష్, కోట కొమ్ముల భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నితావసరాల ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఉండాలి

### రూ. 30,000.. 30 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి: టిఎస్ యుటిఎఫ్

### రూ. 35,000.. 50 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి: పిఆర్‌టియు టిఎస్

### జూలై 1, 2023 నుంచే అమలుచేయాలి

### పిఆర్సీ చైర్మన్‌కు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నిత్యవసర ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఉండేలా చర్యలు తీసుకోవాలని పీఆర్సీ ఛైర్మన్‌కి ఉద్యోగ, ఉపాధ్యా సంఘాలు విజ్ఞప్తి చేశాయి. రాష్ట్ర జీఎస్‌డీపీ అభివృద్ధికి అనుగుణంగా వేతనాలు ఉండాలని.. కనీస వేతనం రూ. 30వేలుగా నిర్ణయించాలని టీఎస్ యూటీఎఫ్ నేతలు మంగళవారం పీఆర్సీ ఛైర్మన్‌కి విజ్ఞప్తి చేశారు. ఫిట్‌మెంట్ 30 శాతం ఇవ్వాలని, ఆర్థికలాభం జులై 1, 2023 నుంచి నిర్ణయించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి పీఆర్సీ ఛైర్మన్‌కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు కనీస వేతనం రూ. 35,00గా నిర్ణయించాలని.. అలాగే 50 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని అమలు చేయాలని, పీఆర్సీని జులై 1, 2023 నుంచే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాలన రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డిలు కలిశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. 5,10,15,20,25 సంతవ్సరాలకు అప్రయత్న పదోన్నతి ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు. సీపీఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన కోరారు. కనీసం వేతనం రూ. 32,000 ఉండాలని.. 40 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వతరెడ్డి, రాష్ట్రన ప్రధాన కార్యదర్శి జి సందానందం గౌడ్ పీఆర్సీ ఛైర్మన్‌కి విజ్ఞప్తి చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. వార్షిక ఇంక్రిమెంట్ రేట్ 2.62 శాతం నుంచి 3 శాతం ఉండేలా చూడాలని కోరారు. రూ. 35,000 కనీస వేతనం ఇవ్వాలని.. 51 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని కోరుతూ టీఎన్‌జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్ పీఆర్సీ ఛైర్మన్‌ని కోరారు. 2వ పీఆర్సీని జులై 1, 2023 నుంచే అమలు చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి.. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు.

# హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతం ఆలోచన లేదు

### కాంగ్రెస్ హామీలు నెరవేరాలంటే ఐదు రాష్ట్రాల బడ్జెట్ అవసరం

### తెలంగాణలో అత్యధిక స్థానాలు గెలవనున్న బిజెపి

### మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 7:** హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయవచ్చుననే ప్రచారంపై తెలంగాణ మాజీ గవర్నర్,బిజెపి నేత తమిళిసై సౌందరరాజన్ స్పందించారు. మంగళవారం ఆమె హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.... హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. బిజెపిపై కెటిఆర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తాను చెన్నై సౌత్ నుంచి తప్పకుండా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడులో బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేశామన్నారు. తెలంగాణలో తాము అత్యధిక లోక్‌సభ స్థానాలు గెలుస్తామన్నారు. తెలంగాణ ప్రజలతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. ప్రధాని మోడీ తెలంగాణలో 22సార్లు పర్యటించారని, ఎక్కువగా అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలకే హాజరైనట్లు చెప్పారు. ప్రధానంగా కాంగ్రెస్,బిజెపి మధ్యనే పోటీ నెలకొందన్నారు. కొన్ని చోట్ల మాత్రమే బిఆర్ఎస్‌తో పోటీ ఉందన్నారు. బిఆర్ఎస్ చాలా బలహీనపడిందన్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు ప్రధాని మోడీ పర్యటనకు కూడా దుమ్మా కొట్టారని గుర్తు చేశారు. గవర్నర్ కార్యాలయానికి మర్యాద ఇవ్వలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు చేయాలంటే ఐదు రాష్ట్రాల బడ్జెట్ అవసరమని విమర్శించారు. ముఖ్యంగా ప్రతి మహిళకు రూ.2500 హామీ అమలు చేయడం కష్టమన్నారు. వృద్దులకు రూ.4వేల పెన్షన్, విద్యార్థినులకు స్కూటీ వంటి హామీలు అమలు చేయాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి కాకముందే తెలంగాణ ఆర్థిక పరిస్థితి తెలుసునని అయినప్పటికీ హామీలు ఇచ్చారన్నారు. ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. ఎకరాకు రూ.15వేల రైతు భరోసా అమలు కావాల్సి ఉందన్నారు. రిజర్వేషన్లు ఎత్తేస్తారని రాహుల్‌గాంధీ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అర్థిక పరిస్థితి తెలిసి కూడా కాంగ్రెస్ హామీలు ఇచ్చిందన్నారు.

## రూ.54 కోట్లు చెల్లించండి

### ఎక్సైజ్ శాఖకు వాణిజ్య పన్నుల శాఖ నోటీసులు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త :** వ్యాట్, జీఎస్టీ చెల్లింపుల విషయంలో పన్నుల ఎగవేతకు పాల్పడుతున్నదన్న అభియోగంతో ఎక్సైజ్ శాఖకు వాణిజ్య పన్నుల శాఖ నోటీసులు ఇవ్వడంతో వివాదం రోజురోజుకూ పెరుగుతోంది. తాజాగా హాలోగ్రామ్‌ల అమ్మకాలపై రూ.54 కోట్ల జీఎస్టీ చెల్లించాలని నోటీసులు ఇవ్వడం రెండు శాఖల మధ్య అంతరాన్ని మరింత పెంచినట్లయింది. 2023 24 ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాలపై ఆశించిన మేర వ్యాట్ రాలేదని ఇటీవల వ్యాట్, జీఎస్టీ రాబడులపై అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆ శాఖ కమిషనర్ టికె శ్రీదేవి గుర్తించారు. దీంతో ఎక్సైజ్ అకాడమీలో కొనసాగుతున్న హాలోగ్రామ్‌ల తయారీ, డిస్టిలరీలు, బ్రీవరీలు, డిపోలకు వేసిన అమ్మకాలపై జీఎస్టీ చెల్లించాలంటూ ఎక్సైజ్ శాఖకు జారీ చేసిన నోటీసులో వాణిజ్య శాఖ అధికారులు స్పష్టం చేశారు. 2017 నుంచి 2024 వరకు జరిగిన హాలోగ్రామ్, మద్యంల విక్రయాలకు సంబంధించి వ్యాట్, జీఎస్టీ చెల్లించలేదని ఆ నోటీసులో పేర్కొన్నారు. ఒక్కో హాలోగ్రామ్ 30 పైసల చొప్పున అమ్మకాలు చేసినట్లు నోటీసులో పేర్కొన్న వాణిజ్య పన్నుల శాఖ నిర్దేశించిన జీఎస్టీ చెల్లించకుంటే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. అయితే, నోటీసుల్లో పేర్కొన్నట్లు వాణిజ్య పన్నుల శాఖకు ఎక్సైజ్ శాఖ రూ.54,53 కోట్లు చెల్లిస్తే అందులో సగం రూ.27 కోట్లు జీఎస్టీ కింద కేంద్రానికి పోతుంది. ఈ విషయాన్ని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య పన్నుల శాఖ తీసుకున్న నిర్ణయంపై పునరాలోచించడంతో పాటు ప్రభుత్వ ఖజానాకు చిల్లు పడకుండ ముందుకు సాగాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

## రైతు భరోసా డబ్బులు నిలిపివేయడం బిజెపి, బిఆర్ఎస్ కుట్ర : మంత్రి పొన్నం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులతో రైతులను ఆదుకోవాలని చూస్తుంటే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఓర్వలేక పోతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఒక్క రోజులోనే రూ.900 కోట్లు జమ చేస్తే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి నిలిపివేయించాయని ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఎన్నికల వరకు రైతు భరోసా నిధులు జమ చేయడం నిలిపివేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించిన నేపథ్యంలో రైతుల ఖాతాలో డబ్బులు జయ చేయలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రైతులందరికీ రైతు భరోసా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. ఇది రైతుల పట్ల బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఉన్న కపట ప్రేమ అని రైతులంతా రైతు భరోసా నిధులు జమ కాకుండా చేసిన బీజేపీ, బీఆర్ఎస్‌లను నిలదీయాలని, దీనిని రాష్ట్రంలోని రైతులంతా గమనించాలని పిలుపునిచ్చారు.


# నోటికాడి ముద్దను లాగేసి అన్నదాతల నోట్లో మట్టికొట్టింది

### బిజెపిపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త :** తెల్లారితే రైతుల ఖాతాల్లో పంట పెట్టుబడి సాయం జమ అవుతుందనగా నోటికాడి బుక్కను బీజేపీ లాగేసిందని రాష్ట్ర టూరిజం, పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసాను నిలిపివేయాలని ఎన్నికల సంఘానికి ఆ పార్టీ నేతలు లేఖ రాయడం శోచనీయమని మండిపడ్డారు. ఈమేరకు మంగళవారం మీడికు విడుదల చేసిన ప్రకటనలో రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందనీ, మరికొన్ని గంటల్లో రైతుల ఖాతాల్లో పడతాయనగా బీజేపీ అడ్డుకున్నదని విమర్శించారు. పెట్టుబడి సాయంపై బీజేపీ సైంధవుడి పాత్రను పోషించి పుట్టెడు ఆశలు పెట్టుకున్న రైతుల నోట్లో మట్టి కొట్టిందని పేర్కొన్నారు. ఎన్నికల వేళ రైతన్నలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందనీ, రైతులకు మేలు చేసే పార్టీ ఏదో కీడు చేసే పార్టీ ఏదో గ్రహించాలని సూచించారు. రైతు భరోసాపై బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కుట్ర రాజకీయాలు చేశారనీ, రైతుల కష్టనష్టాలతో పట్టింపు లేకుండా రాజకీయ స్వలాభం కోసం నీచంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో ఏ పార్టీ తమకు అండగా ఉంటుందో గుర్తెరిగి ముందుకు సాగాలన్నారు. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా రైతుల కోణంలో ఆలోచించి రైతు భరోసా పంపిణీకి అనుమతిని పునరుద్ధరించాలని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు ఎన్నికల సంఘాన్ని కోరారు.

# ఖమ్మంలో హీరో వెంకటేష్ రోడ్‌షో

### హస్తం గుర్తుకు ఓటేసి రఘురామిరెడ్డిని గెలిపించాలి: ఓటర్లకు పిలుపు



**ఖమ్మం, ప్రభాతవార్త:** ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రముఖ సినీ హీరో విక్టరీ వెంకటేష్ ఓటర్లకు పిలుపునిచ్చారు. తన వియ్యంకుడు ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపుకోసం వెంకటేష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఖమ్మంలో మంగళవారం రోడ్‌షో నిర్వహించారు. ఖమ్మం మయూరి సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ రోడ్‌షో పాత బస్టాండ్ మీదుగా వైరా రోడ్ జెడ్పీ సెంటర్, ఇల్లందు క్రాస్‌రోడ్ మీదుగా కొనసాగింది. జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌లో వెంకటేష్ మాట్లాడారు. సింగిల్ హ్యాండ్ రఘురాంరెడ్డి అంటూ అభిమానులను, ఓటర్లను హుషారెత్తించారు. గణేష్ సినిమాలో ప్రదర్శించిన సన్నివేశాలను కొన్ని ఆయన అభిమానులతో సింగిల్ హ్యాండ్ గణేష్ అంటూ అభిమానుల్లో హుషారు రేకెత్తించారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బ్యాలెట్ పేపర్‌లోని 3వ నెంబర్‌పై ఉన్న హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ రోడ్‌షోకు అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. కార్యకర్తలు, అభిమానులు డాన్సులతో హోరెత్తించారు.రోడ్డుకు ఇరువైపులా భవనాలపై ప్రజలు భారీగా ఉండి తన అభిమాన నటుడు వెంకటేష్‌ను చూసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎటువంటి ఆవాంతరాలు తలెత్తకుండా ఖమ్మం పోలీసులు ముందస్తుగా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ రోడ్‌షోలో రాష్ట్ర రెవిన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, నగర అధ్యక్షులు జావెద్, సిపిఐ, సిపియం పార్టీలకు చెందిన నేతలు పలువురు మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో రికార్డు స్థాయిలో కుండపోత

## ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** ఎండలకు విరామాన్నిస్తూ నగరంలో రికార్డు స్థాయి వర్షం కురిసింది. ప్రతీయేటా ఎండాకాలపు వాతావరణంలో జరిగే పరిణామానికి రెట్టింపుగా తుఫాను వలె బీభత్సమైన భారీ వర్షం కురిసి నగరం జలమయమైంది. వివరాల్లోకి వెళ్తే మంగళవారం సాయంత్రం 4:50 గంటల సమయంలో వేడిగా ఉన్న వాతావరణంలో నల్లటి మబ్బు కమ్మి ఒక్కసారిగా చల్లబడింది. దాంతో హైదరాబాద్ సిటీ మొత్తం కుండపోత వర్షం కురిసి పలు ప్రాంతాలలో రోడ్లను జలమయం చేసింది. వివిధ కాలనీలలోకి నీళ్ళు చేరడమే కాక పలు చోట్ల చెట్లు కూడా కూలిపోవడంతో విద్యుత్ నిలిపివేశారు. శేర్లింగంపల్లి ప్రాంతంలో అత్యధికంగా 10.8 సెంటీమీటర్ల వర్షం పడగా, మియాపూర్ ప్రాంతంలో గడిచిన రెండు గంటల్లో 10.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. కూకట్ పల్లి, ఆల్వాల్ ప్రాంతాలలో 7.8 సెంటీమీటర్లు పడింది. ఈమేరకు హైదరాబాద్ వాతావరణ శాఖ వర్షపాతం వివరాలు వెల్లడించింది. అంతేకాకుండా, మంగళవారం, బుధవారం భారీగా వర్షాలు కురుస్తాయని, రాగల ఐదు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు రెండు రోజుల పాటూ రాష్ట్రంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది.



# కెసివి ఆగ్రహం

>> సికిందరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రచారం విషయంలో కొమటిరెడ్డి వెంకటరెడ్డి అనసరిస్తున్న ఉదాసీనత పై కూడా ఆయన అసహనం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా నియోజకవర్గంలో ఉండి అభ్యర్థిని గెలిపించాలని ఆదేశించారు.కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ ఎమ్మెల్యేలను మంత్రులను సమన్వయం చేయడంలో విఫలమవుతున్నారని తీవ్రస్వరంతో అన్నారు. తెలంగాణలో అత్యధిక స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని కానీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. 2024 ఎన్నికలు దేశంయొక్క గతిని మార్చే అత్యంత కీలకమైన ఎన్నికలని కాంగ్రెస్ గెలుపుతోనే దేశ ప్రజల భవిష్యత్ ముడిపడి వుందని ఇలాంటి సమయంలో తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదుగురు మంత్రులు 15 మంది మంత్రులు అంటి ముట్టనట్లుగా వ్యవహరించడం తగదని హితవుచెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ గైర్హాజరుపై వెంటనే నివేదిక కూడా ఇవ్వాలని అదే విధంగా కాన్ఫరెన్స్‌కు రెస్పాండ్ కాని 15 మంది ఎమ్మెల్యే వివరణ తీసుకొని నివేదిక ఇవ్వాలని టిపిసిసి వర్కింగ్‌ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఆదేశించారు. మంత్రులు ఎమ్మెల్యేలు ఎవరు ఎవరు ఏం చేస్తున్నారో అంతా సమాచారం ఎప్పటికప్పుడు రాహుల్ వద్దకు వస్తున్నదని ఆయన తెలిపారు.పార్టీ నిర్ణయాలపై నిర్లక్ష్యం చేసే వారు ఎమ్మెల్యేలైనా మంత్రులైనా ఎంతపెద్దవారైనా చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల తరువాత పనితీరు బట్టి పదవుల పునర్వ్యవస్థీకరణ ఉంటుందని ఆయన వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనజాతర సభ నాటి నుంచి ఇప్పటి వరకు లోక్‌సభ ఎన్నికల కోసం తెలంగాణ పిసిసి క్షేత్రస్థాయిలో ప్రజాభిమానం కూడగట్టేందుకు అనుసరిస్తున్న విధానం వివరించారు. రైతుబంధు నిధులు కూడా రైతుల అకౌంట్లో వేశామని తెలిపారు. రుణమాఫి కూడా త్వరలో చేస్తామని తెలిపారు. టిపిసిసి పార్టీ నాయకత్వం బూత్ లెవల్ కార్యకర్తనుంచి మొదలు కొని ముఖ్యమంత్రి వరకు సమిష్ఠిగా ఏఐసిసి సూచించిన బాధ్యతలు నిర్వహిస్తున్నామని తెలంగాణలో మిషన్ 14లక్ష్యంగానే అందరం కలిపి పనిచేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐసిసి రాష్ట్ర ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, దామోదర రాజనర్సింహ మినహా ఇతర మంత్రులు హాజరైనారు.

# ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతం!

శ్రీనగర్, మే 7:జమ్మూ -కశ్మీర్‌లో చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. కుల్గాం జిల్లాలో మంగళవారం భద్రతా బలగాలకు ఉగ్రవాదులక మధ్య భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే మృతి చెందిన ఉగ్రవాదుల సమాచారం ఇంకా తెలియరాలేదని అధికారులు తెలిపారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కుల్గాంలోని రెడ్‌వానీ ప్రాంతంలో ఉగ్రవాదుల కదలికల గురించి భద్రతా దళాలకు సమాచారం అందించారు.

దీంతో నిన్న అర్ధరాత్రి ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో భద్రతా బలగాలకు ఉగ్రవాదులకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టాయని అధికారులు తెలిపారు. చొగ్రు గాలా ప్రాంతంలోని పనామా గ్రామంలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నట్లుగా వెల్లడించింది. ఇటీవల ఏప్రిల్ 29న అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(జమ్మూ జోన్) ఆనంద్ జైన్ మాట్లాడుతూ రెండు ఉగ్రవాద వర్గాలకు చెందిన కొందరు సరిహద్దు దాటి అక్రమంగా దేశంలోకి చొరబడ్డారని, వారు ఇదే ప్రాంతంలో తలదాచుకుంటున్నట్లు అనుమానిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలోనే భద్రతా బలగాలు తనిఖీలు ముమ్మరం చేశాయి. రెండు వర్గాలకు చెందిన ఉగ్రవాదులను గుర్తించేందుకు భద్రతా దళాలు కథువా జిల్లాలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి.

# అఖిలేష్‌యాదవ్ ప్రత్యేక పూజలు

## ఆలయాన్ని శుద్ధి చేసిన బిజెపి శ్రేణులు

**కనౌజ్, మే 7:** కనౌజ్ లోక్‌సభ అభ్యర్థి, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్ స్థానిక సిద్ధపీట్ బాబా గౌరీశంకర్ మహదేశ మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అయితే ఆయన దేవాలయం నుంచి వెళ్లిన తర్వాత.. బిజెపి శ్రేణులు ఆ దేవాలయాన్ని గంగాజలంతో శుద్ధి చేశాయి. అందుకు సంబంధించిన వీడియో.. సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అఖిలేష్ యాదవ్‌తో పాటు పలువురు ముస్లిం నాయకులు.. కాళ్లకు బూట్లు ధరించి దేవాలయ ప్రాంగణంలోకి వచ్చారని బిజెపి శ్రేణులు ఆరోపించాయి. అందుకే శుద్ధి చేసినట్లు వెల్లడించాయి. ఇక కనౌజ్ నగర బిజెపి అధ్యక్షుడు శివేంద్ర కుమార్ గవాల్ దీనిపై వివరణ ఇచ్చారు. అఖిలేష్‌యాదవ్ ఆలయంలోకి వెళితే ఇబ్బందిలేదు. ఎందుకంటే అతడు హిందువు అని తెలిపారు. కానీ దేవాలయం బయట.. సనాతనేతరులు ఆలయంలో ప్రవేశం నిషేధం అని బోర్డు తగిలించి ఉందని గుర్తు చేశారు. మరోవైపు ఈ ఘటనపై సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు ఐపి సింగ్ స్పందించారు. అఖిలేష్‌యాదవ్.. వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తి అని అందుకే బిజెపి శ్రేణులు.. ఆ దేవాలయాన్నీ శుద్ధి చేశాయని తెలిపారు. గతంలో ఇదే బిజెపి శ్రేణులు.. లక్నోలోని ముఖ్యమంత్రి బంగ్లాను సైతం గంగాజలంతో శుద్ధి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇక అఖిలేష్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. కనౌజ్ ప్రతిసారి చరిత్ర సృష్టిస్తుందన్నారు. ఈసారి కూడా అదే జరుగుతుందన్నారు. అయితే ఈ ఎన్నికల్లో భారీ ఓట్ల తేడాతో బిజెపి ఓటమి పాలవుతుందని అఖిలేష్‌యాదవ్ స్పష్టం చేశారు.



# 90 శాతం హక్కులు కాలరాసేందుకు బిజెపి కుట్ర

## ఆ పార్టీకి కెసిఆర్ వత్తాసు పలకడం సిగ్గుచేటు

## మా ప్రభుత్వం కూల్చడం అసాధ్యం

## ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** రాజ్యాంగం కల్పించిన 90శాతం ప్రజల హక్కులను కాలరాసేందుకు ఎస్సీ, ఎస్టీ,బిసి రిజ్వేషన్ తొలగించేందుకు బిజెపి కుట్ర చేస్తోందని ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క అన్నారు. గాంధీభవన్‌లో మంగళవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ బిజెపి రాజ్యాంగాన్ని రద్దుచేసేందుకు 400 సీట్లు కోరుతున్నదని అణగారిన వర్గాల అభ్యున్నతి సమసమాజనిర్మాణం కోసం కాంగ్రెస్ పెద్దలు అమలు చేసుకుంటు వచ్చినారని ఆయన తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చితే ఇక బిసిలకు,దళితులకు, గిరిజనులకు ఇక అవకాశాలు రావని ఆయన ఆవేదన చెందారు. బిజెపి అసలు ఎజెండా కులాల రిజర్వేషన్ రద్దు చేయడమేనని కెసిఆర్ బిజెపికి వత్తాసు పలకడం సిగ్గు చేటని ఆయన దుయ్యబట్టారు. 2/3 మెజార్టీ వస్తే రాజ్యాంగ పీఠికలో సెక్యులర్ పదంను తొలగించాలని చూస్తున్నారు అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ బిజెపిలు కలిసిసి పోయి రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేస్తే మూడు నెలలో చక్కదిద్దామని ఆయన తెలిపారు. హిట్లర్ ముస్సోరిలాగా కాంగ్రెస్‌ను బిజెపి నాయకులు ఇబ్బందిపెడుతున్నారని భట్టి ఆరోపించారు. పదేళ్లలో దేశంలో అల్లకల్లోమైందని ఆయన అన్నారు. దేశంలో సంపద,వనరులు అధికారం కొద్ది మంది చేతుల్లో నలిగిపోతుందని జనాభా దామాషా ప్రకారం వనరులు పొందలేకపోతున్నారని ఆయన అన్నారు. వనరులు జనాభా దామాషా పద్ధతిలో పేద అణగారిన వర్గాలకు పంపిణీ చేస్తామని అందుకే కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణ చేస్తామనితెలిపారు. రాహుల్ ఇచ్చిన మాట ప్రకారం కులగణన ప్రక్రియతెలంగాణలో మొదలైందని ఆయన తెలిపారు. బిజెపి పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో పడిందని ఆయన అన్నారు. ఆర్ఎస్ఎస్ దేశం కోసం పోరాటం చేస్తున్నట్లు నటిస్తోందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో బిజెపికి చోటు లేకుండా చేయాలని దీనికి బిసిలు, ఎస్సీలు ఎస్టీలు సంఘటితమై కృషిచేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కావాల్సినంత కరెంటు అందుబాటులో ఉంది అని ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు, ఉష్ణోగ్రతలో పెరగడ మా విద్యుత్‌శాఖ ఉద్యోగుల సమర్థతతో నిరంతం అన్ని కేటగిరిల వినియోగదారులకు విద్యుత్ అందించడంతో గణణీయంగా డిమాండ్ అనుగుణంగా వినియోగం పెరుగుతోందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో ఈ ఏడాది మే6వరకు నమోదైన సరాసరి డిమాండ్ వినియోగన్ని గత ఏడాదిదో పోల్చితే 52.9శాతం పెరుగుదల నమోదైందని ఆయన తెలిపారు. 2023లో 7062మెగావాట్లుగా సరాసరి డిమాండ్ ఉంటే ఈ యేడాది 10799 మెగావాట్లకు పెరిగిందని ఆయన వివరించారు,. సరాసరి వినియోగం సైతం 157.9 మి.యు నుంచి 226.62మిలియునిట్లు అంటే 43శాతం పెరిగిందని ఆయన తెలిపారు.గ్రేటర్ హైదరాబాద్‌లో సరాసరి వినియోగం 57.5 నుంచి 88 మి.యు పెరిగిందని 53శాతం వినియోగం పెరిగిందని తెలిపారు. హైదరాబాద్‌లో గత ప్రభుత్వహయాంలో విద్యుత్ వినియోగం డిమాండ్ ఒక్కశాతం కూడా మించలేదు. ఈ యేడాది గత రెండు రోజులుగా 4000 మెవాట్లకు మిమచి డిండ్ డిండ్ 90మిలియన్ యూనిట్లకు మించి వినిఓయగం పెరిగిది. రాత్రిపూట కూడ సరాసరి డిమాండ్ మించి నమోదు అవుతోందని ఆయన తెలిపారు. డిమాండ్ పెరుగుతున్న అప్రమత్తంగా ఉండి నిమిషం కూడా కరెంటు పోకుండా అహర్నిశలు కృషిచేస్తున్నామని ఆయన తెలిపారు. ఇలా కృషిచేస్తుంటే కరెంటు కోతలు ఉన్నట్లు గోబెల్ ప్రచారం కెసిఆర్‌మొదలు పెట్టారని ఆయన దుయ్యబట్టారు. మీ పాలనలో రోడ్లపైకి చ్చి రైతులు ధర్నాలు చేశారని అవి మర్చిపోయారా అని ఆయన ప్రశ్నించారు. సూర్యపేటలో కేసిఆర్ ఏర్పాటు చేసుకున్న జనరేటర్‌లో లోపం వస్తే దానిని విద్యుత్‌శాఖపై నెట్టి వేశారని మహబూబ్‌నగర్‌లో కరెంటు పోకపోయినా ట్రాన్స్‌ఫార్మర్ డంప్ రిపోర్టుతో కరెంటు పోలేదని నిరూపించామని ఆయన తెలిపారు.విద్యుత్ సరఫరాలో లోపం వుంటే రికార్డుస్థాయి వినియోగం ఎలా జరుగుతుందని ఆయన కెసిఆర్‌ను ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చడం ఎవరి తరమూకాదని ఉప ముఖ్యమంత్రిభట్టి విక్రమార్క అన్నారు. ప్రజల మద్దతుతో ఐదేళ్ళుపాలిస్తామనితెలిపారు. సంపదసృష్టించి ప్రజలకుపంచిపెడుతాం తమపై నమ్మకంతో అధికారం ఇచ్చినారని ఇంకా రేపటి లోక్‌సభ ఎన్నికలలో 14 పార్లమెంట్ స్థానాలుగెలిపించబోతున్నారని ఆయన తెలిపారు.




# మూడో విడత పోలింగ్‌లో పాల్గొన్న ప్రముఖులు

**న్యూఢిల్లీ, మే 7:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మూడో విడత ఎన్నికల పోలింగ్‌లో ప్రముఖులు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. 12 రాష్ట్రాలు కేంద్ర పాలితప్రాంతాల్లోని 94 లోక్‌సభ నియోజకవర్గాల్లో జరిగిన మూడో విడత ఎన్నికల్లో పలువురుప్రముఖులు పాల్గొన్నారు. ప్రధానినరేంద్రమోడీ, కేంద్రహోంమంత్రి అమిత్‌షా, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడుమల్లిఖార్జున్‌ఖర్గే, పలువురు కేంద్రమంత్రులు, సీఎంలుమాజీ సీఎంలు గవర్నర్లు, పోలింగ్ బూత్‌లకువెళ్లి ఓటువేసారు. పోలింగ్‌ప్రారంభం అయిన తొలి గంటలోనే గాంధీనగర్‌పరిధిలోని అహ్మదాబాద్‌లోని నిషాన్ హైస్కూలులోప్రధానిమోడీ ఓటువేసారు. అమిత్‌షా తన కుటుంబసభ్యులతోకలిసి పోలింగ్ బూత్‌కువెళ్లి ఓటువేసారు. భార్య సోనాల్‌షా, అమిత్‌షాకుమారుడు బిసిసిఐ కార్యదర్శి జైషాలతో అహ్మదాబాద్‌లోని ఒక పోలింగ్‌స్టేషన్‌కువెళ్లి ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే కర్ణాటకలో ఓటువేసారు. యుపి గవర్నర్ ఆనందిబెన్‌పటేల్, గుజరాత్‌ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విదిశ అభ్యర్థి శివరాజ్‌సింగ్‌చౌహాన్ తమతమ ప్రాంతాల్లో ఓటుహక్కువినియోగించుకున్నారు. ఇక కేంద్రమంత్రులుమన్సుక్ మాండవీయ, ప్రహ్లాద్‌జోషి, జ్యోతిరాదిత్య సింధియాలతోపాటు మాజీ సీఎం దిగ్విజయ్‌సింగ్‌కూడా తమతమ ప్రాంతాల్లో ఓటుహక్కు వినియోగించుకున్నారు. బారామతి ఎంపి అభ్యర్థులు సుప్రియా సూలే, సునేత్ర పవార్; మహారాష్ట్ర డిప్యూటి సిఎం అజిత్‌ఫవార్,ఎన్సీపీ చీఫ్ శరద్‌పవార్, కర్ణాటకమాజీ సీఎం యెడియూరప్పలు కూడా తమ పరిధిలో ఓట్లువేసారు. క్రికెటర్‌రవీంద్రజడేజా భార్య గుజరాత్ జామ్‌నగర్‌బిజెపి ఎమ్మెల్యే రివాబా జడేజా పండిట్‌దీనదయాల్ విద్యాభవన్‌లో ఓటువేసారు. సినీ నటి జెనీలియా మహారాష్ట్రలోని లాతూర్‌లో ఓటువేసారు. జెనీలియాతోపాటు ఆమెభర్త దేశ్‌ముఖ్‌కూడా పోలింగ్‌కేంద్రానికి వచ్చి ఓటువేసారు.

# సంజూ ఒంటరి పోరాటం వృథా

## 20 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌పై ఢిల్లీ కేపిటల్స్ గెలుపు



**న్యూఢిల్లీ, మే 7:** ఐపిఎల్‌సీజన్‌లో జరుగుతున్న మ్యాచ్‌లన్నీ కూడా ఒకదానికొకటి మించి ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. 17వ సీజన్‌లో 56వ మ్యాచ్ ఆసక్తిని మరింత పెంచింది. ఢిల్లీకేపిటల్స్, రాజస్థాన్‌రాయల్స్ జట్లమధ్య జరిగిన పోటాపోటీ మ్యాచ్‌లో ఢిల్లీ కేపిటల్స్ 20 పరుగుల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఢిల్లీజట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 221 పరుగులుచేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్‌రాయల్స్ ఎనిమిది వికెట్లనష్టానికి 201 పరుగులు మాత్రమేచేసింది. దీనితో ఢిల్లీ జట్టు 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. సంజూశాంసన్ ఒంటరిపోరాటంచేసినా వృధా అయిపోయింది. ప్లే ఆఫ్స్ రేసులో ఢిల్లీ నిలిచింది. ఢిల్లీజట్టు ఓపెనర్లు అభిషేక్ పోరెల్ 65 పరుగులు, జేక్‌ఫ్రేజర్ మెక్‌గుర్క్ 50 పరుగులచేసి విధ్వంసం సృష్టించారు. కొండంత స్కోరు చేసిన ఢిల్లీ తర్వాత బౌలింగ్, ఫీల్డింగ్‌లోకూడా చెలరేగింది సంజూశాంసన్ 86 పరుగులతో ఒంటరి పోరాటంచేసినా చివరి ఓవర్‌థ్రిల్లర్‌తోపంత్‌సేన గెలిచింది. నిలకడలేమికి కేరాఫ్‌గా నిలిచిన ఢిల్లీకీలకపోరులో పంజా విసిరింది.రాజస్థాన్‌రాయల్స్‌కు భారీ లక్ష్యం నిర్దేశించి ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది. 222 ఛేదనలో ఓపెనర్లు జోస్ బట్లర్ 19, యశస్విజైస్వాల్ నాఉలుగు పరుగులతో విఫలం అయినా కెప్టెన్ సంజూశాంసన్ 86 పరుగులతో పట్టువీడకుండా పోరాటం చేసాడు. 27 బంతుల్లో ఐదుఫోర్లు, నాలుగు సిక్సర్లతో ఫిఫ్టీసాధించాడు. రసిక్‌దర్ సలామ్సూ పర్‌బాల్‌తో రియాన్‌పరాగ్ 27ను బౌల్డ్‌చేసి ఢిల్లీ బ్రేక్ ఇచ్చాడు. శుభమ్ దూబే 25తో కలిసి జట్టు సెట్కరు 150 దాటించాడు. నాలుగో వికెట్‌కు 59 పరుగులు జోడించి ఢిల్లీచేతుల్లోంచి మ్యాచ్‌ను లాగేస్తున్న శాంసన్‌ను ముకేష్ పెవిలియన్‌కు వంపించాడు. బౌండరీ వద్ద హోప్ అద్భుత క్యాచ్ చేయడంతో శాంసన్ డగౌట్‌కు చేరాడు. శాంసన్ తర్వాత వచ్చిన రోవ్‌మన్‌పావెల్ 13 పరుగులతో రెండు బౌండరీలుచేసాడు. ఖలీల్ అహ్మద్ ఓవర్‌లో దూబే కూడా సిక్సర్, ఫోర్ బాదాడు. అంతే ఢిల్లీ శిబిరంలోఆందోళన పెరిగింది. ఖలీల్‌వేసిన షార్ట్‌బాల్‌నుఅంచనా వేయలేక స్టబ్స్‌కు దొరికాడు. కాసేపటికేకుల్దీప్‌ఒకే ఓవర్‌లో తొలిమానయచ్ కొర్రాడుడొనోవాన్ ఫెరారియా ఒకటి, అశ్విన్‌ను రెండు పరుగులతోనే వెనక్కి పంపించాడు. ముకేష్‌కుమార్ వేసిన 209వ ఓవర్‌లో విజ యానికి పరుగులు అవసరం కాగా తొలి బంతికి బౌల్ట్ సింగిల్‌తీసాడు. తర్వాత బంతికి పావెల్ బౌల్డ్ అ య్యాడు. దీనితో ఢిల్లీ విజయం ఖాయం అయి 20 పరుగుల తేడాతో ఢిల్లీకేపిటల్స్ విజయం సాధించి ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది.

# ఇజ్రాయెల్ అధీనంలోకి రఫా క్రాసింగ్!

**జెరూసలెం, మే 7:** గాజాలో కాల్పుల విరమణ ప్రతిపాదనకు హమాస్ అంగీకారం తెలిపినప్పటికీ..ఇజ్రాయెల్ తన రఫా ఆపరేషన్‌ను కొసాగిస్తూనే ఉంది. ఈ పటంలోకి యుద్ధ ట్యాంక్‌లలో అడుగుపెట్టిన ఐడీఎఫ్ దళాలు.. తాజాగా గాజా వైపు ఉన్న రఫా సరిహద్దు క్రాసింగ్‌ను అధీనంలోకి తీసుకున్నాయి. ఈ మేరకు ఇజ్రాయెల్ మిలటరీ మంగళవారం వెల్లడించింది.సోమవారం రాత్రి నుంచి తూర్పు రఫాలోని పలు ప్రాంతాల్లో ఇజ్రాయెల్ లక్షిత దాడులు ప్రారంభించింది. ఇందులో 20మంది హమాస్ మిలిటెంట్లు మరణించినట్లు తెలిపింది. ఈ ఆపరేషన్‌లో మూడు సొరంగ ప్రాంతాలను కూడా గుర్తించినట్లు పేర్కొంది. అర్ధరాత్రి దాటిన తర్వాత గాజా వైపు ఉన్న రఫా క్రాసింగ్‌ను నియంత్రణలోకి తీసుకున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఇక్కడ ఐడీఎఫ్ ట్యాంకులు పెద్ద ఎత్తున మోహరించాయి. ఈ క్రాసింగ్ వద్ద ఇజ్రాయెల్ జెండా ఎగురుతున్న దృశ్యాలు మీడియాలో కన్పించాయి. అయితే, దీనిపై స్పందించేందుకు ఐడీఎఫ్ నిరాకరించింది. ప్రస్తుతం ఈ క్రాసింగ్ వద్ద సేవలన్నీ నిలిచిపోయాని పాలస్తీనా క్రాసింగ్స్ అథారిటీ ప్రతినిధి వేల్ అబు ఓమర్ తెలిపారు. నిరంతరం బాంబులు పడుతున్నాయని,దీంతో సిబ్బంద ఇక్కడి నంచి పారిపోవాల్సి వచ్చిందని అన్నారు. ఈ రఫా క్రాసింగ్.. గాజా.. ఈజిప్టు సరిహద్దుల్లో ఉంటుంది. గతేడాది గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ దాడులు మొదలు పెట్టిన నేపథ్యంలో ఈజిప్టు దీన్ని మూసివేసింది. అనంతరం అంతర్జాతీయంగా వచ్చిన అభ్యర్థనలో మానవతా సాయం అందించడం కోసం దీన్ని తెలిచారు. అప్పటి నుంచి ఈ క్రాసింగ్ ద్వారా గాజాలో చిక్కుకున్న వారి మానవతా సాయాన్ని పంపించారు. అనేకమంది పాలస్తీనా వాసులు, ఇతర విదేశీయులు కూడా ఈ మార్గం నుంచి గాజాను వీడారు. ఇదిలా ఉండగా.. గాజాలో 40 రోజుల కాల్పుల విరమణ.. 33 మంది బందీల విడుదల..ప్రతిగా భారీస్థాయిలో పాలస్తీనా ఖైదీల విడుదల ప్రతిపాదనకు హమాస్ అంగీకారం తెలిపింది. అయితే, ఈ ప్రతిపాదన తమ డిమాండ్లకు అనుగుణంగా లేదని, రఫాపై దాడి కొనసాగిస్తామని టెల్ అవీవ్ ఉద్ఘాటించింది.



# కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం కోర్టు

## బెయిల్ ఇస్తే సిఎంగా విధులు నిర్వహించరాదన్న ధర్మాసనం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై మంగళవారం నాడు సుప్రీం కోర్టులో వాడి వేడిగా వాదనలు జరిగాయి. ఒకవేళ బెయిల్ ఇస్తే కేజ్రీవాల్ సిఎంగా విధులు నిర్వహించకూడదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అయితే కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వాలనే సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యలను ఈడీ తీవ్రంగా వ్యతిరేకించడంతో పాటు దీనికి అభ్యంతరం చెబుతున్నట్లు పేర్కొంది. ఇదే సమయంలో ఈ డీ వాదనలపు కేజ్రీవాల్ తరపు న్యాయవాద కూడా అంతే తీవ్రంగా ఖండించారు. చివరకు దీనిపై తీర్పును సుప్రీం కోర్టు రిజర్వ్ చేసింది.

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం నిర్వహించేందుకు ఆప్ పార్టీ అధ్యక్షుడుగా తనకు అవకాశం ఇవ్వాలని, ఇందుకోసం కొన్ని రోజుల పాటు మధ్యంతర బెయిల్ ఇవ్వా లని ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు సానుకూలంగా స్పందించింది. కేజ్రీవాల్ ఆప్ అధ్యక్షుడుగా వున్నందున, ఐదేళ్లకోసారి వచ్చే పార్లమెం ట్ ఎన్నికల్లో ఆయన ప్రచారం చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. కేజ్రీవాల్ ప్రజల చేత ఎన్నుకోబడ్డ ముఖ్యమంత్రి అని పేర్కొంది. ఇదే సమయంలో కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు కీలక సూచనలు చేసింది. ఒకవేళ బెయిల్ ఇస్తే సిఎం పదవి నిర్వహించరాదని కేజ్రీవాల్‌కు ధర్మాసనం సూచించింది. కేజ్రీ వాల్‌కు బెయిల్ ఇచ్చే విషయమై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలపై ఈడీ తరపు న్యాయవాదులు తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ కీలక నిందితుడని, ఈ కేసులో ఆయన ఎంతమాత్రం విచారణకు సహకరించలేదని, ఈ తరుణంలో ఆయనకు బెయిల్ ఇస్తే సాక్ష్యాలు, ఆధారాలు తారుమారు అవుతాయని ఈ డీ తరపు న్యాయవాదులు వాదించారు.

ముఖ్యమంత్రి అయినంత మాత్రాన కేజ్రీవాల్‌కు నిబంధనలు వేరుగా వుండవని, అందరు నిందితులకు ఒకే విధంగా వుంటాయని ఈడీ తరపు న్యాయవాదులు వాదించారు. కేజ్రీవాల్‌ను ప్రత్యేకంగా చూడవలసిన అవసరం లేదని వారు వాదించారు. ఈ దశలో కేజ్రీవాల్‌కు బెయిల్ ఇస్తే ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇచ్చినట్లవుతుందని వారు సుప్రీం కోర్టుకు తెలిపారు. అయితే ఈడీ తరపు న్యాయవాదుల వాదనలతో కేజ్రీవాల్ తరపు న్యాయవాది విబేధించారు. ఈడీ తరపు న్యాయవాదులు అనవసరంగా కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన వాదించారు. కేజ్రీవాల్‌కు బెయిల్ ఇస్తే ఎలాంటి ముఖ్యమైన పత్రాలపై ఆయన సంతకం చేయరని న్యాయవాది సుప్రీం కోర్టుకు తెలిపారు. ఈ కారణంతో లెఫ్టినెంట్ గవర్నర్ ఆ పత్రాలను తిరస్కరించకుండా చూడాలని ఆయన కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై సుప్రీం కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

### కేజ్రీవాల్ రిమాండు పొడిగించిన సిబిఐ ప్రత్యేక కోర్టు

ఇదిలావుండగా లిక్కర్ స్కాంలో అరెస్టయిన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై ఓవైపు సుప్రీం కోర్టులో మంగళవారం వాదనలు జరుగుతున్న సమ యంలోనే ఆయన రిమాండును సిబిఐ ప్రత్యేక కోర్టు మరోసారి పొడిగించింది.

కేజ్రీవాల్ రిమాండు గడువు ముగియడంతో తీహాడ్ జైలు అధికారులు మంగళవారం మ ధ్యాహ్నం వర్చువల్ పద్ధతిలో న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. దీనిపై విచారించిన న్యాయమూర్తి కేజ్రీవాల్ రిమాండును ఈ నెల 20వ తేదీ వరకు పొడిగిం చారు.

# ట్రాక్టర్ అదుపు తప్పి కాలువలో బోల్తా

## ఇద్దరు యువకులు దుర్మరణం



రాజేష్ (ఫైల్), షేక్ హైమద్ (ఫైల్)

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ట్రాక్టర్ అదుపుతప్పి కాలువలో బోల్తాపడి ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని హుస్సేన్‌నగర్‌లో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం.. మల్లాపూర్ మండ లం హుస్సేన్ నగర్ గ్రామ శివారులో ఎస్సా రెస్పీ డీ-29 ఉపకాలువులో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ రాజేష్ (25), షేక్ హైమద్ (18) అనే ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ముత్యంపేట గ్రామ శివారులోని మామిడి తోట నుంచి హుస్సేన్ నగర్ గ్రామ శివారుకు మొరం తరలిస్తున్న క్రమంలో ఎదురు వస్తున్న మరో ట్రాక్టర్‌ను తప్పించబోయి ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపు తపన్పి ఎస్సారెస్పీ డి-29 కాలువలో బోల్తా పడింది. ఈ సంఘటనలో ఇద్దరు యువకులు ట్రాక్టర్ ఇంజన్ కింద చిక్కుకొని అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు ముత్యంపేటకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ రాజేష్, హుస్సేన్‌నగర్ గ్రామానికి చెందిన విద్యార్థి షేక్ హైమద్‌లను గ్రామస్థులు గుర్తించి ఇరు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు యువకులు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయా గ్రామస్థులు పెద్ద ఎత్తున సంఘటన స్థలానికి చేరుకొగా..ఇరు గ్రామాల్లో మృతుల కుటుంబ సభ్యుల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# నేడు వేములవాడకు ప్రధాని మోడీ

## రాజన్నను దర్శించుకోనున్న ప్రధాని

## భారీ బహిరంగ సభకు విస్తృత ఏర్పాట్లు

## 1,200 మందితో భారీ భద్రత

**వేములవాడ, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మొదటిసారిగా నేడు వేములవాడకు రానున్నారు. ముందుగా వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుం టారు. అనంతరం బిజెపి భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. బహిరంగ సభకు లక్షకు పైగా హాజరవుతారని అంఛనా వేస్తున్నారు. సభకు సంబంధించి పార్టీల నాయకులు భారీగా ఏర్పాట్లు చేశారు. వేములవాడ కోర్టును ఆనుకొని ఉన్న 30 ఎకరాల స్థలంలో సభ నిర్వహిస్తున్నారు. మోడీ పర్యటన నేపథ్యంలో



పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లు వెత్తుతోంది. కరీంనగర్, పెద్దపల్లి, నిజామాబాద్ పార్లమెంట్ పరిధి నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు రానున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి. రెండు రోజులుగా ప్రధాన వేదిక పనులు జరిగాయి. ప్రధాని కోసం ఆలయ గుడి చెరువులోని పార్కింగ్ స్థలంలో మూడు హెలిప్యాడ్‌లు సిద్ధం చేశారు. అదనంగా మరో హెలిప్యాడ్‌ను పార్టీ సిద్ధం చేసింది. ప్రధాని మోడీ ముందుగా రాజరాజేశ్వర స్వామిని దర్శించుకునేందుకు అన్ని ఏర్పాట్లుసిద్ధం చేశారు. హెలిప్యాడ్ నుంచి ప్రధాని నేరుగా ఉదయం భారీ భద్రత మధ్య ఉత్తర ద్వారం ద్వారం నుంచి ఆలయంలోకి ప్రవేశిస్తారు. కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం విఐపి రోడ్డు, పోలీస్ స్టేషన్, చెక్కపల్లి చౌరస్తా, పెద్దమ్మ గుడి నుంచి బహిరంగ సభ స్థలికి కారు మార్గంలో చేరుకుంటారు. బహిరంగ సభ జరుగు ప్రాంతానికి మోడీ వెళ్లే దారులన్నీ స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించి వరంగల్ సభకు బయలు దేరుతారు. మోడీ పర్యటన నేపథ్యంలో 1200 మంది పోలీసులతో భారీ భద్రత చేపట్టారు. ఇప్పటికే ఆలయ ప్రాంగణం రోడ్డు మార్గం ద్వారా బహిరంగ సభ ప్రాంతానికి చేరుకునే దారులు అన్నీ పోలీసుల ఆధీనంలో ఉన్నాయి. సభా ప్రాంగణ ఏర్పాట్లన్నీ ఎస్పిజి పోలీసులు పరిశీలించారు. ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ జాగిలాలతో హెలిప్యాడ్ సభ వేదిక వద్ద తనిఖీలు చేశారు. ఐపిఎస్ అధికారులు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు సభ ఏర్పాట్లను పరిశీలించి, విఐపి గ్యాలరీ ఏర్పాట్లపై నిర్వహకులకు సూచనలు చేశారు. మొట్టమొదటిసారిగా వేములవాడకు వస్తున్న ప్రధాని మోడీని ఘనంగా స్వాగతించేందుకు బిజెపి నాయకులు భారీ ఏర్పాట్లు చేశారు.


# తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం..

# రైతులు భయపడొద్దు : సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** అకాల వర్షం కారణంగా తడిచిన వరిధాన్యంను వెంటనే కొనుగోలు చేసిరైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్లను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో రైతులు ఏమాత్రం భయపడాల్సిన అవసరంలేదని ఆయన తెలిపారు. తడిచిన, రంగు మారిన ధాన్యం సైతం కొనుగోలు చేయాలని సప్లయ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సిద్దిపేట జిల్లా కొమరవెల్లిలో పిసిసి కేంద్రం వద్ద ప్రైవేట్ భూముల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు అద్దెలు కూడా చెల్లించాలని ఆయన సూచించారు. రైతులకు అకాల వర్షంతో ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతికూల పరిస్థితుల వల్ల దెబ్బతిన్న పంటకు మద్దతు ధర ఇచ్చి పంటను కొనుగోలు చేస్తామని హామి ఇచ్చారు. తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు తరలించాలని ఆయన పేర్కొన్నారు.

# మిస్ యుఎస్‌ఎ హోదాకు విజేత నోయెలియా రాజీనామా

**వాషింగ్టన్, మే 7:** గత యేడాది మిస్ అమెరికా పోటీల్లో విజేతగా నిలిచిన నోయెలియా వోయిజ్ తాను టైటిల్ విజేత హోదాకు రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించింది.




తన మానసిక స్థితి కారణంగానే ఈనిర్ణయం తీసుకు న్నట్లు ఆమెప్రకటించింది. మిస్ యూటాహ్ యుఎస్ఎ 2023 టైటిల్‌ను గత ఏడాది ఏప్రిల్‌లో ఆమె గెలుచుకుంది. కాగా ఆమెమానసిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు తేలింది. అందువల్లనే ఆమె తన ఇన్‌స్టాపోస్టులో ఈనిర్ణయం ప్రకటించింది. మిస్‌యుఎస్ పోటీల నిర్వాహకులు కూడా అధికారికంగా ఆమె వైదొలగాలన్న నిర్ణయాన్ని ధృవీకరించారు. జీవితంలో కొన్ని నిర్ణయాలు కీలకంగా ఉంటాయని, మానసిక ఆరోగ్యపరిస్థితిని మెరుగు పరుచుకునేందుకు ఇలాంటి కీలకనిర్ణయాలు కొన్ని అవసరం అవుతాయని, వ్యక్తులుగా విభిన్న అంశాలపై మనకు విశేషానుభవాలు ఎదురవుతాయని, విభిన్న అంశాలను కూడా మనం మన జీవితంలోచూస్తామని అలాంటి అంశాలకు ప్రభావితులు కావడం వల్లనే తాను ఈనిర్ణయం తీసుకోవల్సి వచ్చిందని ఆమెచెప్పింది. మిస్ యుఎస్ఎగా తన ప్రయాణం అర్థవంతమైనదని, ఉటాహ్‌తరపున ప్రాతినిద్యం వహించిన తాను తర్వాత మిస్‌యూనివర్స్‌గా వెళ్లినట్లు తెలిపింది. తనపట్ల ఎంతో అభిమానం చూపించిన ఫ్యాన్స్‌కు, కుటుంబసభ్యులు, స్నేహితులు, కోచ్‌లకు తాను ఎంతో రుణపడి ఉంటానని, మిస్‌టీన్‌యుఎస్ ఉమాసోఫియాకూడా తాను ఎంతోరుణపడి ఉంటానని నోయెలియా తన ఇన్‌స్టాపోస్టులో వివరించింది.

# బిజెపి మహిళా మోర్చా

# రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ నియామకం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర మహిళా మహిళా మోర్చా అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి ఎగ్జిక్యూటివ్ కమిటీలను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీలో బి.మాధవి, సుజాత, రేణుక, పద్మ దేవరకొండ, పి.అలివేలు. కె.రాజేశ్వరి, ఇందిరా, రజినిరెడ్డి, పద్మా, కె.స్వర్ణలత, గుండం మనీలాశాంతి, మంజులా గార్లపాలి, అంజలిలు నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# దేశంలోనే అత్యంత ప్రమాదకర వ్యక్తి ప్రధాని మోడీ

## మతం పేరుతో దేశం విఛ్ఛిన్నానికి యత్నం

## ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలి

## మీట్ ది ప్రెస్‌లో సిపిఐ నేత కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 7, ప్రభాతవార్త:** రాజ్యాంగంపైన ప్రమాణ చేసిన ప్రధాని నరేంద్రమోదీ దేశంలోనే అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి అని, అధికారం కోసం ఏమైన చేస్తారని, కుర్చీ కోసం ఎంతకైనా తెగిస్తారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. మత విద్వే షాలను రెచ్చగొడుతున్న వారిని ముందు జైల్‌లో పెట్టారని ఆయన డిమాండ్ చేశారు. టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడుతూ బిజెపి వల్ల ఖైదీలో ఉన్న రాముడు తనను ఎవరూ విముక్తి చేస్తారా? అని ఎదురుచూస్తున్నారని అని చెప్పారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌరవప్రద స్థానాలు ఉంటేనే పొత్తు ఉంటుందని, లేదంటే ఒంటరిగా పోటీ చేస్తామన్నారు. బిజెపి, బిఆర్ ఎస్‌ను ఓడించడమే తమ కర్తవ్యంగా పనిచేస్తున్నా మన్నారు. మతం పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేశారని, రాజ్యాంగాన్ని మార్చబోమని చెపుతున్న బిజెపి ముస్లిం రిజర్వేషన్‌లను ఎలా రద్దు చేస్తుందని ఆయన ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుస్తుందన్నారు. కేంద్రంలో ప్రభుత్వం మారితే కొంత వరుకైనా మంచి జరుగుతుందన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థలోనే ప్రభుత్వాలు ప్రజలు కోరుకునేవి చేయరని, వారి ప్రాధాన్యతలు వేరుగా ఉంటాయని ఆయన ఆరోపించారు.

కమ్యూనిస్టు పార్టీలు మినహా బిఆర్‌ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఇతర పార్టీలు సమూల మార్పులు చేయబోమని ఉన్నంతలో కొంత మంచి చేయడమే మంచిదన్నారు. దేశంలో 80 శాతం మంది ప్రజల సంపద 20 శాతం మంది చేతిలో ఉంద న్నారు. భారతదేశం అకలి సూచిలో 111వ స్థానంలో ఉందని, ఆనేక యుద్ధాలను ఆపామని గొప్పలు చెప్పుకుంటున్న మోడీ దేశంలో జరుగుతున్న యుద్ధాలను ఎందుకు ఆపలేకపోయారని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో మోడీ గ్యారంటి అని చెపుతున్నారని గతంలో ఇచ్చిన గ్యారంటీలు




మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

ఏమైనాయని కూనంనేని నిలదీశారు. మాజీ సిఎం కెసిఆర్ దుర్మార్గంగా వ్యవహరించారని, కమ్యూనిస్టుల జోలికి వస్తే పతనం తప్పదని, గతంలో ఆనేకం జరిగాయని గుర్తు చేశారు. అవినీతిపరులు బిజెపిలో చేరగానే నీతివంతులు అవుతారని, కాంగ్రెస్ కంటే తాము పవిత్రులమని చెప్పుకునే హక్కు బిజెపికి లేదన్నారు. కార్యక్రమానికి టియుడబ్ల్యూజే అధ్యక్షుడు విరాహత్ ఆలీ అధ్యక్షత వహించగా సీనియర్ జర్నలిస్టు మల్లయ్య మోడరేటర్‌గా వ్యవహరించారు.

# ఎపి సెట్-2024కు 90.54శాతం హాజరు

## నేడు కొనసాగనున్న అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్ష

## రేపటి నుంచి 11 వరకు కొనసాగనున్న ఇంజినీరింగ్ పరీక్షలు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి సంబంధించిన పరీక్షల్లో భాగంగా అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్ష మంగళవారం ప్రారంభమైంది. తెలంగాణతోపాటు ఏపీలో కూడా ఈఏపీ సెట్-2024 పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నేడు(బుధవారం) కూడా అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్ష కొనసాగనుంది. రేపటి(గురువారం) నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్షలు జరగనున్నాయి. మంగళవారం జరిగిన పరీక్షలకి 90.54 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈఏపీ సెట్-2024కి ఇంజనీరింగ్‌కి సంబంధించి 2,55,158 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 99,890 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3,55,393 దరఖాస్తులు వచ్చాయి. ఇంజనీరింగ్‌ను 166 పరీక్షా కేంద్రాల్లో, అగ్రికల్చర్, ఫార్మసీని 135 కేంద్రాల్లో నిర్వహించనున్నారు. గత ఏడాది కంటే 50 వేలకి పైగా దరఖాస్తులు పెరగడంతో గతం కంటే 20 కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేశారు. తెలంగాణలోపాటు ఏపీలోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏపీలో కర్నూల్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంజనీరింగ్‌కి తెలంగాణ నుంచి 2,06,472 మంది ఏపీ నుంచి 49,071 మంది దరఖాస్తు చేసుకున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీకి తెలంగాణ నుంచి 87,911 మంది దరఖాస్తు చేసుకోగా.. ఏపీ నుంచి 12,349 మంది దరఖాస్తు చేసుకున్నారు. మంగళవారం ప్రారంభమైన అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షకి ఉదయం సెషన్‌లో తెలంగాణ నుంచి 28,893 మంది దరఖాస్తు చేసుకోగా.. 26,440 మంది హాజరు కాగా.. ఏపీలో 4607 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 3848 మంది హాజరయ్యారు. మొత్తంగా మొదటి సెషన్‌కి 33,500 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 30,288 మంది హాజరయ్యారు. వారిలో మొత్తంగా 90.41 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌లో తెలంగాణ నుంచి 28,899 మందికి గానూ 26,733 మంది హాజరు కాగా.. ఏపీలో 4606 మందికి గానూ 3838 మంది హాజరయ్యారు. మొత్తంగా రెండో సెషన్‌లో 33,505 మందికి గానూ 30,571 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌కి 91.24 శాతం మంది హాజరయ్యారు.

# నరేంద్రుడి పాలన దేశానికి అవసరం

## ఐఎస్ఐని తరిమేసిన మోడీ : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**యూసుఫ్‌గూడ, మే 7, ప్రభాతవార్త:** ప్రస్తుత పరిస్థితుల్లో నరేంద్ర మోదీ పాలన దేశానికి ఎంతో అవసరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో అసోసియేషన్ సభ్యులతో సమావేశమ య్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చాక 2014వరకు అనేక ఉగ్రదాడులు జరిగాయని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేశామని మోదీ, అమిత్‌షా, కొందరు అధికారులకు మాత్రమే తెలుసు అని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో 42వేలమంది పాకిస్థాన్ కారణంగా చనిపోయారన్నారు. హైదరాబాద్‌తో సహా అన్ని ప్రాంతాలలో ఐఎస్ఐకి నెట్ వర్క్ ఉండేదని అయితే మోదీ వచ్చాక దేశంలో ఐఎస్ఐ లేకుండా చేశామన్నారు.

పాకిస్థాన్‌ని టెర్రరిస్టు దేశంగా చేసి ప్రపంచంలో ఏకాకిని చేశామన్నారు. ఏదేశాలు కూడా పాకిస్థాన్‌కు కనీస సహాయం చేయకుండా చూశామన్నారు. అయితే మన కరెన్సీకి ఇతర దేశాలు ముద్రించి ఐఎస్ఐ ద్వారా ఇండియాలో చలామణి చేశారని గుర్తించారు. ఐఎస్ఐని దెబ్బతీయడంలో పెద్ద నోట్ల రద్దు కూడా ఒక భాగమే అని అన్నారు. బ్రెడ్ ముక్కలు బియ్యం కోసం పాకిస్తాన్‌లో ఇప్పటికి కొట్టుకుంటున్నారని పాకిస్థాన్‌లో రోజుకొక టెర్రరిస్టు ఆర్గనైజేషన్ లీడర్స్ చనిపోతున్నారు. ఎవరు చంపుతున్నారో కూడా ప్రపంచ దేశాలకు తెలియడం లేదన్నారు. భారత్‌ను దెబ్బ తీయాలని చూసిన టెర్రరిస్టులు అంతా చనిపోతున్నారు. పాకిస్థాన్ వాళ్ళు చంపేవాళ్ళు..... మనం చనిపోయే వాళ్ళం అనే భావన ఉండేదని అన్నారు. ఆర్టికల్ 370రద్దుకు ముందు వరకు జమ్మూకాశ్మీర్‌కు ఒక ప్రధాని, ఇండియాకు ఒక ప్రధాని ఉండే వారన్నారు. జమ్ముకాశ్మీర్‌లో మొన్నటివరకు చిన్నరాజ్యాంగం ఉండేదని ఇప్పుడు జమ్ము కాశ్మీర్‌లో భారత రాజ్యాంగాన్ని అమలు చేసి హక్కులను కాపాడుకుంటున్నామన్నారు.

భయంకరమైన ఆర్టికల్ 370ని మోదీ రద్దు చేశారని గుర్తుచేశారు. ఒక్క రక్తపు బొట్టు చిందకుండా ఆర్టికల్ 370 ని రద్దు చేయడం ఎంతో గొప్పవిషయం అని అన్నారు. శ్రీనగర్ లాల్ చౌక్‌లో జాతీయ జెండా ఎగరాలని పెద్దల కోరిక ఉండేదని అయితే ఇప్పుడు లాక్‌చౌక్‌లో జాతీయ



బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో అసోసియేషన్ సభ్యులతో సమావేశమయిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.

జెండా ఎగురుతుందన్నారు. 33ఏళ్ళ తర్వాత జమ్మూకాశ్మీర్ పంచాయితీ ఎన్నికలు నిర్వహించామన్నారు. దేశంలో ఎక్కడికి వెళ్ళిన అద్భుతమైన రోడ్లు వేశామని హైదరాబాద్ చుట్టు త్రిబులార్(ఆర్ఆర్ఆర్) నిర్మాణం జరుగుతుందని త్రిబులార్ గేమ్‌చేంజర్ కానున్నదని అన్నారు. రిజర్వేషన్ తీస్తే దేశంలో ఎన్నో గొడవలు జరుగుతాయని రిజర్వేషన్స్ తీసేస్తే పరిస్థితులు మన చేతిలో ఉండవన్నారు. మొన్నటివరకు బీజేపి బీఆర్ఎస్ సీట్లు పంచుకున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపిస్తూ ఇపుడు రిజర్వేషన్స్ అంటున్నాడని రేవంత్‌కు ఏమి దొరకక ఏదో ఒకటి ప్రచారం చేయాలని చూస్తున్నాడన్నారు. 10లక్షల కోట్లు అబివృద్ధి చేస్తే రేవంత్‌కు గాడిద గుడ్డులా కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. రేవంత్ ముఖ్యమంత్రి అని ఆలోచన లేకుండా పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు. రేవంత్ స్థాయి మరిచి దిగజారి మాట్లాడుతున్నాడని రేవంత్ తప్ప ఆపార్టీలో ఎవ్వరు మాట్లాడటం లేదని అన్నారు. ధైర్యంగా చెప్పుతున్నానని తెలంగాణలో డబుల్ డిజిట్ సీట్లు వస్తాయని ఈనెల 13న ప్రతి ఒక్కరు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌కు కాలం చెల్లింది

## బిజెపి సీనియర్ నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తెలంగాణలో అటు కాంగ్రెస్‌కు, ఇటు బిఆర్‌ఎస్‌కు కాలం చెల్లిందని బిజెపి సీనియర్ నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మీర్‌పేట మున్సిపల్ కార్పోరేషన్‌కు చెందిన ఆరవడివిజన్ కార్పోరేటర్ మమత ప్రవీణ్ తన అనుచరులతోకలిసి బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా చేవెళ్ల నియోజకవర్గంలో పాల్గుట్ట గ్రామానికి చెందిన సుమారు వంద మంది కార్పోరేటర్, బిఆర్ఎస్ కార్యకర్తలు, బిజెపి సీనియర్ నాయకులు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరగా వారికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ దేశం మొత్తం మోడి హవా నడుస్తుందన్నారు. మన రాష్ట్రంలో బిజెపికి 12 నుంచి 15 స్థానాల్లో విజయం సాధించబోతుందన్నారు. కార్యకర్తలు కష్టపడి పనిచేయడంతోనే తాను చేవెళ్లలో రెండు లక్షల పైచిలుకు ఓట్లతో విజయం సాధించపోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, కొలన్ శంకర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, మీర్‌పేట మున్సిపల్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, బండగ్‌పేట మున్సిపల్ అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్పోరేటర్ నీలా రవి నాయక్, శ్రవణ్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిక్కుల్లో నాయబ్‌సింగ్‌సైనీ బిజెపి సర్కార్

## మద్దతు ఉపసంహరించుకున్న ముగ్గురు స్వతంత్రులు

**చండీగఢ్, మే 7:** లోక్‌సభ ఎన్నికలు కొనసాగుతున్న సమయంలోనే హరియానాలో బిజెపి ప్రభుత్వానికి షాక్ తగిలింది. నాయబ్‌సింగ్ సైనీ నాయకత్వంలోని ప్రభుత్వానికి ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు మద్దతు ఉపసంహరిం చుకుంటున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటిస్తామని వెల్లడించారు. వీళ్ల నిర్ణయింతో బిజెపి ప్రభుత్వం చిక్కుల్లో పడింది. ప్రభుత్వానికి మా మద్దతు ఉపసంహారిం చుకుంటున్నాం. కాంగ్రెస్‌కు మద్దతు తెలియజేస్తాం. రైతులకు సంబంధించిన అంశాల తోపాటు ఇతర సమస్యల నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని రోహతక్‌లో మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యేలు సోంబిం ‘సాంగ్వాన్, రణదీర్ గొల్లెన్, ధరంపాల్ గోండర్‌లు వెల్లడించారు.

# ఫోన్ ట్యాపింగ్, మార్ఫింగ్‌ల్లో కెసిఆర్‌ను మించిన రేవంత్‌రెడ్డి

## నాలుగు నెలలు గడవకముందే

## ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయారు

## మీట్ ది ప్రెస్‌లో ఈటల రాజేందర్




**హైదరాబాద్,మే 7,ప్రభాతవార్త:** రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలోనూ ఫోన్ ట్యాపింగ్‌లు జరుగుతున్నాయని ..ట్యాపింగ్..మార్ఫింగ్‌లలో రేవంత్‌రెడ్డి కేసిఆర్‌ను మించి పోయారని మాజీమంత్రి ,బిజెపినేత ఈటెల రాజేందర్ ఆరోపించారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్‌లో విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈసందర్భంగా ఈటెల మాట్లాడుతూ కెసిఆర్ విఫలమవ్వడానికి పదేళ్ల సమయం పట్టిందని కానీ రేవంత్‌రెడ్డి నాలుగు నెలలు గడవముందే ప్రజల నమ్మకాన్ని కోల్పోయారన్నారు. లోకసభ ఎన్నికల్లో ఎపోటీ చేసే కాంగ్రెస్ బిఆర్ఎస్ అభ్యర్థులకు కనీసం డిపాజిట్లు కూడా రావని వారికి అర్థమైందని ..ఏసర్వే సంస్థకు అందని ఫలితాలు మల్కాజ్‌గిరిలో వస్తాయన్నారు. తన ఇరవై ఏళ్ల రాజకీయ జీవితంలో ఇప్పుడున్న కలుషిత రాజకీయాలు ఎప్పుడూ చూడలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై చర్యలు తీసుకోకుండా కమిటీ పేరుతో కాలయాపన చేస్తుందని కాంగ్రెస్ ఐదునెలలపాలనపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అందుకే ఓట్లు పడవని తెలిసి రైతు భరోసా నిధులు విడుదల చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే రాష్ట్రంఒ కరెంట్ కోతలు ప్రారంభమయ్యాయని కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే కేంద్రంలో ఒరిగేదేమీ లేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి రెడ్డిలం రెడ్డికి ఓటు వేసుకుందాం అని చెప్పడం ఆయన దిగజారుడుకి పరాకాష్ట అని విమర్శించారు. ప్రజాపాలకులు ఎప్పుడూ ఒకే కులం,వర్గం పేరుమీద గెలవరని ఏకులానికి ఆకులమే ఓట్లు వేసుకుంటే ఆసమాజం ముందుకు సాగదన్నారు. పాలించే జాతి మాదే, పాలించే నైపుణ్యం మాకే ఉంది అంటూ అహంకారంతో రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని ..అంత జాత్యాంకారం, కుల రాజకీయం పనికిరాదన్నారు. ముస్లిం రిజర్వేషన్ల విషయంలో బిజెపిపై ఆరోపణలు సరైందని కాదన్నారు ..ఎందుకంటే ముస్లింలో 50శాతం మందికి బిసి రిజర్వేషన్లు ఉన్నాయన్నాని తెలిపారు. ఆర్థికంగా వెనకబడిన వారికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఉన్నాయని కేవలం మతపరంగా రిజర్వేషన్లు లేవని మాత్రమే బిజెపి చెప్పిందన్నారు.

**ప్రధానిగా మోడీని మళ్లీ ప్రజలు కోరుకుంటున్నారు..**

ప్రధానమంత్రిగా మోదీని మరోసారి ప్రజలు కోరుకుంటున్నారని ..సంకీర్ణ రాజకీయాలతో ప్రజలు గతంలో చాలా విసిగిపోయారన్నారు. ఇండియా కూటమి పేరుతో రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీ మళ్ళీ సంకీర్ణ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలని ప్రయత్నిస్తున్నాయని దీనికి దేశ ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. ఇప్పటికే మోదీ చరిష్మా దేశవ్యాప్తంగా మెరిసిపోతుందని దానికి తోడు నాలాంటి నాయకుడు ఉంటే ఆ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుంద న్నారు. ఈటెల రాజేందర్‌ను మల్కాజ్‌గిరిలో ఓడించాలని ప్లాన్ చేస్తున్నారని..కానీ ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు వారిది అంత సంకుచిత మనస్తత్వం కాదని రేవంత్‌రెడ్డి గుర్తించాలన్నారు. మల్కాజ్‌గిరిలో మొదటిసారి ఈఎన్నికలకు ట్రెండ్ సెట్టయిందని ..నేను మొదటటే చెప్పానని .నాచరిత్ర ఉద్యమకారుడిగా ,మంత్రిగా ప్రజల కళ్లముందే ఉందని ఈటెల రాజేందర్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకే మా మద్దతు

## తెలంగాణ మాజీ సర్పంచ్, ఎంపిటిసి, జెడ్‌పిటిసి, కౌన్సిలర్ల ఐక్యవేదిక

**హైదరాబాద్ (ముషీరాబాద్), మే 7, ప్రభాతవార్త:** ఈనెల 13న జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో మా మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని తెలంగాణ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ, కౌన్సిలర్స్ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మేడి శంకర్ స్పష్టం చేశారు. మంగళవారం తెలంగాణ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ, కౌన్సిలర్స్ ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీలు, కౌన్సిలర్స్ అనేక సమస్యలతో బాధపడుతూ ఉంటే మా సమస్యలను కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లటం జరిగిందని తెలిపారు. మా సమస్యలపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వాటిని పరిష్కరిస్తామని హామీ ఇస్తూ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా చేర్చటం జరిగిందని, అందుకే మేము రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌కు మద్దతుగా ఉండి, కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని పూర్తిగా కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం

## రైతులు అధైర్యపడొద్దు

## పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహాన్




వరి ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి / కొండపాక, మే 7, ప్రభాతవార్త:** అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని కూడా పూర్తిగా కనీస మద్దతుధరతో కొనుగోలు చేస్తామని రైతులు అధైర్యపడొద్దని అహార, పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్.చౌహన్ అన్నారు. రాష్ట్ర అహార,పౌరసరఫరాలశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్ మంగళవారం జిల్లా లోని కొమురవెల్లి ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, కొండపాక మండలం దుద్దెడలో పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అయన పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ జిల్లాలో యాసంగిలో పండించిన వరి ధాన్యనంను వేగంగా కొనుగోలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని అకాల వర్గాలతో తడిసిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. త్వరితగతిన వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. అకాల వర్షంతో ధాన్యం తడిస్తే వెంటనే బాయిల్డ్ మిల్లులకు పంపించాలని ఇందుకు జిల్లా అధికారులు రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. కొనుగోలు చేయగానే వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు పడేలా చూడాలన్నారు. ఖాళీ బస్తా బరువుకు సమానంగా 40 కిలోలకే తూకం వేయాలని సెంటర్ నిర్వాహకులను అదేశించారు. రైతుల వద్ద కిరాయి డబ్బులు వసూలు చేయొద్దన్నారు. అయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డిఆర్‌డిఓ జయదేవ్ అర్యా, డిఎస్ఓ తనుజ, డిపిఎం కరుణాకర్, ఇంచార్జి ఎపిఎం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.




# రాష్ట్రంలోనే కోవూరు ప్రత్యేకం



**కోవూరు, ఏప్రిల్ 30ప్రభాతవార్త :** రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువుగా కోవూరు నియోజక వర్గానికి గతం నుంచే ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. కోవూరు నియోజకవర్గం నుంచి ఎంతో మంది మేధావులు పోటీలు చేసి విజయాలు కూడా సాధించారు. 1962 నుంచి ఇప్పటివరకు 15 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం 2024 ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన వైసీపీ తెలుగుదేశం పార్టీలు ఢీకొంటున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి రంగంలో ఉన్నా ఆశించిన మేర పోటీ ఇస్తున్న దాఖలాలు లేవు. 1951నుంచి 1962వరకు కోవూరు నియోజక వర్గం కమ్యూనిస్టుల కంచుకోటగా ఉండింది. అప్పట్లో కోవూరు నియోజకవర్గం అల్లూరుతో కలిసి ద్విసభ్య నియోజకవర్గంగా కూడా ఉండింది. అప్పట్లో కోవూరు నుంచి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులుగా బసవారెడ్డి శంకరయ్య, సర్దా వేమయ్యలు కూడా గెలుపొందడం జరిగింది. తొలిసారిగా 1962లో కమ్యూనిస్టులపై పోటీ చేసిన రేబాల దశరథరామిరెడ్డి గెలుపొంది అసెంబ్లీ స్పీకర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. అదేవిధంగా 1972-78 ఎన్నికల్లో రామన్నపాలెం గ్రామానికి చెందిన పెళ్లకూరు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రెండు పర్యాయాలు విజయం సాధించి ఇఫ్కో చైర్మన్‌గా, కోస్తా అభివృద్ధి మండలి చైర్మన్‌గా కూడా పని చేసిన అనుభవం ఉంది. ముఖ్యంగా కోవూరు నియోజకవర్గానికి సంబంధించి విడవలూరు మండలం అలగానిపాడు గ్రామానికి చెందిన పుచ్చలపల్లి సుందరయ్యఈ ప్రాంత నివాసే. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా పనిచేసిన బెజవాడ గోపాల్‌రెడ్డి కూడా ఈ నియోజక వర్గ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందినవారు. వీరితో పాటు కావలిలోఎమ్మెల్యేగా గెలిచిన మాగుంట పార్వతమ్మ నివాసం కూడా బుచ్చిరెడ్డిపాలెం గ్రామం కావడమే గమనార్హం. ముఖ్యంగాపార్లమెంట్‌లో మంచి పేరుప్రఖ్యాతలు సాధించిన జమీందార్ వంశానికి చెందిన బెజవాడ పాపిరెడ్డి కూడా బుచ్చిరెడ్డిపాలెంప్రాంతానికి చెందిన వ్యక్తే..



**- ఇరువర్గాలు ఢీ అంటే ఢీ**


కోవూరు నియోజకవర్గం నుంచి వైసీపీ అసెంబ్లీ అభ్యర్థిగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు రంగంలో ఉన్నారు. వీరితో పాటు బీఎస్పీ అభ్యర్థిగా కె. అనిల్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్. కిరణ్ కుమార్‌రెడ్డిలు రంగంలో ఉండగా.. మరో 9 మంది స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి 11 జరిగిన ఎన్నికల్లో 9 సార్లు నల్లపరెడ్లు విజయం సాధించగా.. రెండు పర్యాయాలు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి విజయం సాధించారు. ప్రస్తుతం ఈ ఎన్నికల్లో సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ప్రసన్న కుమార్ రెడ్డితో సామాజిక సేవా కార్యక్రమా లతో పాటు మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పోటీ పడుతున్నారు. గతంలో ప్రజారాజ్యం పార్టీ నుంచి టి. మునెమ్మ మహిళా అభ్యర్థిగా పోటీ పడగా, ప్రస్తుతం వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రెండవ మహిళా అభ్యర్థిగా ఈ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం ఇరు పార్టీలు ఈ ఎన్నికలకు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు. భారత దేశానికే పొదుపు ఉద్యమానికి పుట్టినిల్లు అయిన లేగుంటపాడు గ్రామం ఈ నియోజకవర్గంలోనే ఉంది. ముఖ్యంగా మహిళా ఓటర్లు



కూడా ఈ నియోజకవర్గంలోనే అధికంగా ఉండడం గమనార్హం. మహిళలు ఏ పార్టీ వైపు మొగ్గితే వారే అధికారంలోకి వచ్చేందుకు అవకాశం ఉంది. ఈ నియోజకవర్గం నుంచి ఇప్పటి వరకు గెలిచిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. రేబాల దశరథరామిరెడ్డి (1962), కె. వెంకురెడ్డి (1967), పెళ్లకూరు రామచంద్రారెడ్డి (1972, 1978), నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (1983, 1985, 1989), నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి (1993, 1994, 1999), పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి (2004), నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి (2009, 2012), పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (2014), నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి (2019) ఓటర్ల వివరాలు..మొత్తం 2,64,452, పురుషులు 1,27,698, స్త్రీలు 1,36,729, ఇతరులు 25 మంది ఉన్నారు.

# జహీరాబాద్‌లో బీసీలే కీలకం

**(ప్రభాతవార్త / జహీరాబాద్)** నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా 2019లో ఏర్పడిన జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలలో త్రిముఖ పోటీ నెలకొంది. కర్ణా టక, మహారాష్ట్ర సరిహద్దున ఉన్న ఈ నియోజకవర్గంలో మైనార్టీలు బీసీలు ఎక్కువగా ఉండటంతో ఆ వర్గం ఓట్లపైనే గెలుపు ఓటములు ఆధార పడి ఉన్నాయి. మూడు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌ల నుంచి బిసి వర్గానికి చెందిన అభ్యర్థులే బరిలో ఉన్నారు. బిజెపి నుంచి ప్రస్తుత ఎంపి బిబి పాటల్, కాంగ్రెస్ నుంచి మాజీ ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్‌లు ఇద్దరు ఒకే సమాజిక వర్గమైన లింగాయత్‌లు. బిఆర్ఎస్ నుంచి నూతనంగా పోటీ చేస్తున్న గాలి అనిల్‌కుమార్ మున్నూరు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. ఈ నియజకవర్గం నుంచి మొదటి సారి 2009లో కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ కుమార్ ఎంపిగా గెలిచారు. ఈ తర్వాత టిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన బిబి పాటిల్ 2014, 2019 లలో ఎంపిగా విజయం సాధించారు. ఈ నియోజక వర్గంలో 16,40,755 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 8,01,563, మహిళలు 8,39,133 మందిఓటర్లు ఉన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ శాసనసభలు ఉన్నాయి. కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఏడు నియోజకవర్గాల్లో 4 నియోజక వర్గాలైన అందోల్,నారాయణఖేడ్, జుక్కల్ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శాసనసభ్యులు ఉండగా, బాన్సువాడ, జహీరాబాద్ నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కామారెడ్డిలో బిజెపి ఎమ్మెల్యేలు ఉన్నారు. 2023 అసెంబ్లి ఎన్నికల్లె ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్‌పార్టీకి 5,43817 ఓట్లు పోలవగా, బిఆర్ఎస్ పార్టీకి 5,29,648 ఓట్లు, బిజెపికి



-పార్లమెంట్ తలుపులు తట్టేదెవరో?
-బీసీ నేతల మధ్య త్రిముఖ పోరు
-హ్యాట్రిక్ సాధించేందుకు బిబి పాటిల్ యత్నం
-కాంగ్రెస్ ప్రభుత్వ అండతో గెలిచేందుకు శెట్కార్ ధీమా
-బిఆర్ఎస్ కేడర్‌తో గెలిచేందుకు గాలి ప్రయత్నాలు



1,71,029 ఓట్లు వచ్చాయి. ఈ నియోజకవర్గంలో మూడు లక్షలకు పైగా మైనర్టీ ఓటర్లు ఉండగా మూడు లక్షల వరకు మున్నూరు కాపులు, బీసి సామాజిక వర్గ ఓటర్లు ఉన్నారు. రెండు లక్షల 50 వేలకు పైగా లింగాయత్ ఓటర్లు ఉన్నారు. ఈ నియోజకవర్గ అభ్యర్థి గెలుపుపై మైనార్టీ, బీసి వార్గల ప్రభావం అధికంగా ఉంటుందని చెప్పవచ్చు.

**-హ్యాట్రిక్ సాధించేందుకు బిబి పాటిల్ ప్రయత్నం..**

ప్రస్తుత ఎంపి బిబి పాటిల్ ఎంపిగా హ్యాట్రిక్ సాధించేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. బిబి పాటిల్ తరఫున ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇటీవలే అల్లాదుర్గంలో ప్రచారం నిర్వహించారు. దేశవ్యాప్తంగా బిజెపీ అనుకూలం పవనాలు వీస్తున్న సర్వేలు వెల్లడి చేయడంతో తాను ఈసారి కూడా విజయం సాధిస్తానన్న నమ్మకంతో ఉన్నారు. ఇప్పటికే ఆయన పార్టమెంటు నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ సిగ్మెంట్లలో పర్యటించి ప్రచారం నిర్వహించారు. పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు నలుగురు ఉన్నప్పటికీ కేంద్రస్థాయిలో జరుగుతున్నఎన్నికలు కాబట్టి ప్రధానమంత్రి మోడీని దృష్టిలో పెట్టుకుంటారని, అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తనకు అండగా ఉన్నాయన్న ధీమాను బీబీ పాటిల్ వ్యక్తం చేస్తున్నారు.

**-ప్రభుత్వ అండతో గెలిచేందుకు సురేశ్‌శెట్కార్ యత్నాలు..**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటం, పార్లమెంట్ నియోజకవర్గంలోని 7శాసన సభ స్థానాలకుగాను 4 శాసన సభ స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండటం, శాసన సభ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకే అధికంగా ఓట్లు పోలవడంతో తన గెలుపు నల్లేరు మీద నడకే అని కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్‌కుమార్ శెట్కార్ ధీమాగా ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తనకు అనుకూలంగా ఉంటాయని ఆయన భావిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సురేష్‌కుమార్ శెట్కార్ తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఇటీవల పెద్ద శంకరంపేటలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తనకున్న ఓట్ బ్యాంకుతో గెలిచేందుకు ప్రయత్నాలు చేస్తోంది. బిఆర్ఎస్ పై ఉన్న వ్యతిరేకతతో పాటు మైనారిటీ ఓట్లు కాంగ్రెస్ పార్టీకే పడతాయని, బిసీలు కూడా మద్దతుగా ఉన్నారని శెట్కర్ ధీమాతో ఉన్నారు.



**-బిఆర్ఎస్ ఓటు బ్యాంకుతో గాలి ప్రయత్నం..**

గత 10సంవత్సరాలుగా రాష్ట్రంలోఅధికారంలో ఉన్న బిఆర్ఎస్ తన ఓటు బ్యాంకును గణనీయంగా పెంచుకోవడంతో ఓ ఓట్ బ్యాంకుతో బిఆర్ఎస్అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామస్థాయిలో తనకున్న క్యాడర్‌తో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ తరఫున మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇటీవల సంగారెడ్డిలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత విద్యుత్ కోతలు అమలుకావడం, ఆరు గ్యారంటీలు సక్రమంగా అమలుకావడం లేదని గాలి అనిల్‌కుమార్ ప్రచారంచేస్తున్నారు. కేవలం మూడునెలల్లోనే కాంగ్రెస్‌పార్టీపై ప్రజలు వ్యతిరేకభావంతో ఉన్నారని దీనితో ఈసారి జహీరాబాద్‌లో బిఆర్ఎస్ విజయం తథ్యమని ఆయన పేర్కొంటున్నారు. ఏదేమైన ఈ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల తరపున ముగ్గురు బిసి నాయకులు పోటీ చేస్తుండటంతో వారి మధ్య తీవ్ర పోటీ నెలకొంది.

# పొన్నూరులో పసందైన పోరు

**(ప్రభాతవార్త / పొన్నూరు)** సార్వత్రిక ఎన్నికలకు గడువు చేరువ కావడంతో ఆయా రాజకీయ పార్టీలు ప్రచారం ముమ్మరం చేశాయి. ప్రధాన రాజకీయ పక్షాలయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు నియోజకవర్గాన్ని పలుమార్లు చుట్టేశారు. ఇంటింటి ప్రచారంలో రెండు పార్టీలు పోటాపోటీగా ఉన్నాయి. నియోజకవర్గ బలాలను అంచనా వేయడంలో రెండూ గెలుపు గుర్రం తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. గత ఎన్నికలను పరిశీలించినట్లయితే తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచి జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ ఆరు సార్లు విజయబావుటా ఎగురవేసింది. కాంగ్రెస్ పార్టీ రెండు పర్యాయాలు గెలుపొందగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో విజయబావుటా ఎగురవేసింది. స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించి ఆ ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో సంగం డెయిరీ చైర్మన్‌గా కొద్దిపాటి రాజకీయ అనుభవం వున్న ధూళిపాళ్ళ వీరయ్య చౌదరికి టిక్కెట్ కేటాయించింది. కాంగ్రెస్ పార్టీ ప్రొఫెసర్ ఎన్జీ రంగా తనయుడు నాగేశ్వరరావుకు టిక్కెట్ కేటాయించింది. ఆ ప్రభంజనంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. ఆ తర్వాత 1985 ఎన్నికల్లో తిరిగి ఆయా పార్టీలు ఆ ఇరువురికే టిక్కెట్ కేటాయించగా టిడిపి విజయం సాధించడం గమనార్హం. ఆ తర్వాత జరిగిన 1989ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిట్టినేని వెంకట్రావు గెలుపొందారు. 1994నుంచి 2014 వరకు జరిగిన ఎన్నికల్లో వరుసగా ఐదుసార్లు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ విజయంసాధించారు. రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రభంజనం నడుస్తున్న తరుణంలో కూడా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఒకే ఒక్కడుగా ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ నిలిచారు. దీంతో పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా వేళ్ళూనుకుంది. ఇక్కడఎంతటి ప్రతిభావంతుడైన అభ్యర్థిని ప్రత్యర్థి పార్టీలు రంగంలోకి దించినప్పటికీ తెలుగుదేశం కంచుకోటను బద్దలు కొట్టడం కష్టమే అనే నానుడి ప్రజల నుంచి నాయకుల వరకు వెంటాడింది. వైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీపెట్టాక తొలిఎన్నికల్లో ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌పై రావి వెంకటరమణను పోటీకి దించి విఫలమయ్యారు. ఆ తర్వాత 2019లో జరిగిన ఎన్నికల్లో వ్యూహాత్మకంగా కాపు సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని రంగంలోకి దించితే గెలుపు ఖాయమన్న నిపుణుల సూచనల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుకు బంధువు అయిన కిలారి వెంకట రోశయ్యను రంగంలోకి దింపింది. రాజకీయ చతురత కలిగిన రోశయ్య విజయం సాధించి రాజకీయ పక్షాలలో ఆలోచన నింపారు. ఇప్పటి వరకు పొన్నూరు నియోజకవర్గంలో ప్రధాన పక్షాలు కమ్మసామాజిక వర్గానికి సీటు కేటాయిస్తూ వచ్చాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రయోగాత్మకం విజయవంతం కావడంతో ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి కాపు సామాజికవర్గానికి చెందిన అంబటి మురళీకృష్ణకు టిక్కెట్ కేటాయించింది. పొన్నూరు నియోజకవర్గం 1951లో జరిగిన పునర్విభజనలో భాగంగా ఏర్పడింది. ఆ తర్వాత తొలి ఎన్నికలు 1955లో నియోజకవర్గం పేరిట జరిగిన సందర్భంలో తొలిఅభ్యర్థులుగా కెఎల్‌పి పార్టీ నుంచి గోవాడ పరంధయ్య గెలుపొందారు. ప్రత్యర్థి బరిలో సిపిఐకి చెందిన జొన్నలగడ్డ జోషి గట్టిపోటీ ఇచ్చారు. ఆతర్వాత 1962లో కాంగ్రెస్ పార్టీ విజయభావుటా ఎగురవేసింది. ఆ బరిలో నన్నపనేని వెంకట్రావు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయగా పాములపాటి బుచ్చినాయుడు ఎస్‌డబ్ల్యూఏ పార్టీ తరపున నిలబడ్డారు. 1967సార్వత్రిక ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిగా కొల్లా వెంకయ్య పోటీ చేయగా ప్రత్యర్థి పాములపాటి అంకినీడుప్రసాద్‌కు కాంగ్రెస్ తరపున పోటీచేసి విజయం సాధించారు. ఆ తర్వాత 1972లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి దొప్పలపూడి రంగారావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యలవర్తి మను అనంతరావుపై విజయం సాధించారు. ఆ తర్వాత జనతాపార్టీ విస్తరించుకొని దక్షిణ భారతదేశంలో కూడా రావడంతో తలశిల వెంకట్రామయ్య ఆ పార్టీ తరపున పోటీ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ బరిలో దిగిన గోగినేని నాగేశ్వరరావు విజయం సాధించారు. స్వాతంత్ర్య సమరయోధులు, ఉత్తమ పార్లమెంటేరియన్, ప్రొఫెసర్ ఎన్జీ రంగా నిడుబ్రోలు గ్రామవాసి కావడం ఈ ప్రాంతం రాజకీయ చైతన్యానికి నాంది పలికింది. ఆయన నిర్వహించిన రాజకీయ పాఠశాల నుంచి ఎందరో ఉద్దండులు జాతీయ నాయకులుగా కూడా ముద్ర వేసుకొని సేవలందించారు. ఆయా పార్టీలు మొదటి నుంచి విద్యావంతులైన అభ్యర్థులకు టిక్కెట్‌కేటాయిస్తూ వచ్చారు. నియోజకవర్గం పునర్విభజన పలుమార్లు జరిగాయి. గతంలో పొన్నూరు నియోజక వర్గం ప్రస్తుతం ఉన్నట్లే చేబ్రోలు, పెదకాకాని ప్రాంతాలను కలుపుకొని కొనసాగింది. ఆ తర్వాత పొన్నూరు కేంద్రంగా కాకుమాను, పెదనందిపాడు మండలంలో ఐదు గ్రామాలు కలుపుకొని నియోజకవర్గంగా భాసిల్లింది. ఈ సార్వత్రిక ఎన్నికలకు పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని మండలాలు ఓటర్లను కలిగి ఉన్నాయి. 2,27,135మంది ఓట్లు ఉన్నాయి. అందులో పొన్నూరు అర్బన్‌లో 50,437, పొన్నూరు రూరల్‌లో పరిశీలిస్తే 51,740, ఇక చేబ్రోలు 59,548 కాగా పెదకాకాని మండంలో 65,410మంది ఓటర్లను కలిగి ఉంది.





# సాలూరులో రసవత్తర పోటీ!

**(ప్రభాతవార్త -సాలూరు)** పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరులో ఎన్నికల పోరు రసవత్తరంగా ఉంది. డిప్యూటీ సీఎం రాజన్న దొర, ఎన్డీయేకూటమి అభ్యర్థినిగా తెలుగుదేశం పార్టీ నుంచి గుమ్మిడి సంధ్యారాణిల మధ్య పోరు రసవత్తరంగా ఉంది. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న తరుణంలో గెలుపే లక్ష్యంగా ఇద్దరు ఎమ్మెల్యే అభ్యర్థులు తమ ప్రచారాన్ని తమదైన శైలిలో ముమ్మరం చేశారు. సాలూరు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పీడిక రాజన్నదొర, కూటమి అభ్యర్థిని గుమ్మిడి సంధ్యారాణి తమ పార్టీల నాయకులు, కార్యకర్తలతో నియోజకవర్గంలో నిర్విరామంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే ప్రచారం జరుగుతున్న తీరుని విశ్లేషిస్తే వైసీపీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం రాజన్నదొర దూసుకుపోతున్నారు. ఈ ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆయనఓటర్లను ఆకర్షిస్తున్నారు. వినూత్న రీతిలో ప్రచారం చేస్తూ హోదాని మర్చిపోయి ప్రజలతో మమేకమై ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. నియోజకవర్గంలో ప్రజలలో మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకుని నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పీడిక రాజన్నదొర రికార్డ్ సృష్టించి మళ్లీ ఇప్పుడు ఐదోసారి ఎమ్మెల్యేగా గెలుపొందుతామని ధీమాగా ఉన్నారు. కూటమి ఉమ్మడి అభ్యర్థిని గుమ్మిడి సంధ్యారాణి 2004లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో టీడీపీలో చేరారు. అలాగే 2009లో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి కేవలం 1,400 ఓట్లు తేడాతో ప్రత్యర్థి చేతిలో ఓటమిని చవిచూశారు. నియోజకవర్గంలో రాజన్నదొరను ఎదుర్కోవడంలో ఆమె గట్టి ప్రయత్నం చేస్తున్నారు. ఎక్కడో మారుమూల గ్రామం మర్రివానివలసకు చెందిన రాజన్నదొర ఎమ్మెల్యేగా గెలిచి గిరిజన శాఖ మంత్రిగా, డిప్యూటీ సీఎంగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. సాత్వికుడు, సిద్ధాంతపరంగా మంచి వ్యక్తిత్వం ఉన్న నిజాయితీపరుడుగా ఆయన నియోజకవర్గంలో మంచి పేరు తెచ్చుకున్నారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న కవిరిపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి సంధ్యారాణి 2009 నుంచి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నారు. కానీ ఆమె ప్రయత్నాలు పెద్దగా ఫలించడం లేదని పార్టీ శ్రేణులు విచారం వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఆమెకు ప్లస్ పాయింట్ ఏంటంటే, పార్టీ అధిష్టానం ఆశీస్సులు పుష్కలంగా ఉండడం, ఓడినా, గెలిచినా ఆమెను పార్టీ అందలం ఎక్కించింది. ఎమ్మెల్సీగా చేయడంతో పాటు అరకు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షురాలిగాను చేసింది. తాజా ఎన్నికల్లో టిక్కెట్ ఎంత మంది పోటీ పడినా ఆమె వైపే అధిష్టానం మొగ్గుచూపింది. ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు ఆమె పట్ల అసంతృప్తిగా ఉన్న నాయకులు సైతం ఆమె అభ్యర్థిత్వాన్ని కాదనక ప్రచారంలో పాల్గొంటున్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి తనకు ఓటు వేసి గెలిపించాలని రాజన్నదొర, ఈ ఐదేళ్ళలో వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని గుమ్మిడి సంధ్యారాణి ఓటర్లను కోరుతున్నారు. విశేషం ఏంటంటే, వైసీపీలో కూడా కొంత అసంతృప్తి లేకపోలేదు. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆయా నేతలు కూడా రాజన్నదొర అక్కున చేరే అవకాశం కూడా లేకపోలేదు. ఈ పరిస్థితుల్లో ఇద్దరు అభ్యర్థులూ తమ పార్టీల్లో ఉన్న అసంతృప్తులను సర్దుబాటు చేసుకుంటూనే ఎవరికి వారే నువ్వా నేనా అన్నట్లు ప్రచారం నిర్వహిస్తూ నియోజకవర్గం అంతా సుడిగాలి పర్యటనలతో కలియదిరుగుతున్నారు. మరి ప్రజలుఎలాంటి తీర్పునిస్తారోవేచిచూడాలి!





# కొత్తపేటలో పీఠం దక్కేదెవరికి!

**(ప్రభాతవార్త / తూర్పుగోదావరి జిల్లా బ్యూరో)** ఎన్నికల వేళ రాజకీయ ఎత్తుగడలకు కొత్తపేట నియోజకవర్గం జిల్లాలో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలుస్తోంది. నువ్వా నేనా అంటూ వైసీపీ-తెలుగుదేశం అభ్యర్థులు ఎత్తుకుపైఎత్తులు వేస్తూ ప్రచారాల్లో దూసుకుపోతుంటే పోటీలో నేను కూడా ఉన్నానంటూ కాంగ్రెస్ ప్రచార వాహనం చక్కర్లు కొడుతోంది. తండ్రి మాజీ ఎమ్మెల్యే చిర్ల సోమసుందరరెడ్డి వారసత్వంతో పాటుగా ప్రస్తుత శాసనసభ్యునిగా ఉన్న చిర్ల జగ్గిరెడ్డి కొత్తపేట నియోజకవర్గంలో ఐదోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. నాలుగు పర్యాయాలు పోటీలో ఉన్న ఆయన 3సార్లు విజయం సాధించారు. అలాగే టీడీపీ-జనసేన-బిజెపి కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం నుండి బండారు సత్యానందరావు పోటీలో ఉన్నారు. ఈయన 8వ సారి కొత్తపేట బరిలో దిగుతున్నారు. గత మూడుపర్యాయాలుగా స్వల్పఓట్ల తేడాతో ఓటమి చెందుతున్న బండారు గతంలో 7 పర్యాయాలు పోటీ చేసి మూడు సార్లు కొత్తపేట శాసన సభ్యునిగా నియమితులయ్యారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కల్గిన సత్యానందరావు గతంలో జగ్గిరెడ్డి తండ్రి చిర్ల సోమసుందరరెడ్డిపై రెండు పర్యాయాలు గెలుపొందారు. అనంతరం జగ్గి రెడ్డిపై ఒకసారి విజయం సాధించి తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున రౌతు ఈశ్వర రావు (కాశి) బరిలో నిలుస్తున్నారు. వృత్తిపరంగా ఆయుర్వేద డాక్టరుగా పనిచేస్తున్న ఆయన గతంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. బహుజన సమాజ్‌పార్టీ తరుపున కాండ్రు వెంకటేష్‌తో పాటుగా సుమారుగా పలు పార్టీలకు చెందిన ముగ్గురు, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నలుగురు కొత్తపేట బరిలో నిలిచారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన విడివిడిగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థికి 78వేలపై చిలుక ఓట్లు రాగా, జనసేన అభ్యర్థికి 35,833 ఓట్లు వచ్చాయి. వైసీపీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డికి 82,645 ఓట్లు కైవసం చేసుకుని సుమారు నాలుగు వేల మెజార్టీతో గెలుపొందారు. అయితే ఈసారి తెలుగుదేశం-జనసేన కలిసి పోటీలోకి దిగడంతో వైఎస్సార్‌సిపి అభ్యర్థి చిర్ల జగ్గి రెడ్డి ఆందోళనలో ఉన్నారు. ఎందుకంటే ఆ ఎన్నికల్లో జనసేన చీల్చిన ఓట్లు తెలుగుదేశం విజయానికి అడ్డుకట్ట వేసాయని అంచనా. ఇప్పుడు కలిసి పోటీచేయడంతో ఆ ఓట్లని తెలుగుదేశం ఖాతాలో చేరతాయనేది సుస్పష్టం. సుమారు రెండు లక్షల యాభై వేల ఓట్లు కలిగిన కొత్తపేట నియోజకవర్గంలో ఈ ఎన్నికలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ - తెలుగుదేశం పార్టీ మధ్య మాత్రమే పోటీ నెలకొంటోంది. అమలాపురం పార్లమెంటు పరిధిలోకి వచ్చే ఈ నియోజకవర్గంలో రావులపాలెం, కొత్తపేట, ఆత్రేయపురం, ఆలమూరు మండలాలు ఉన్నాయి. కొత్తపేట నియోజక వర్గం నుంచి 1955లో కాంగ్రెస్ పార్టీ నుంచి కళా వెంకట్రావు, 1959 ఉప ఎన్నికలు. 1962, 1967లో కాంగ్రెస్ పార్టీ నుంచి మంతెన వెంకట సూర్యసుబ్బ రాజు, 1972లో డి.భానుతిలకం, 1978లో జనతాపార్టీ నుంచి సుబ్బరాజు, 1983లో తెలుగు దేశం పార్టీ నుంచి చిర్ల సోమ సుందరరెడ్డి, 1985లో ఐఎస్ రాజు, 1989లో కాంగ్రెస్ నుంచి చిర్ల సోమసుందరరెడ్డి, 1994, 1999లలో తెలుగుదేశం పార్టీ నుంచి బండారు సత్యనారాయణ రావు, 2004లో కాంగ్రెస్ నుంచి చిర్ల జగ్గిరెడ్డి, 2009లో ప్రజారాజ్యం పార్టీ నుంచి బండారు సత్యానందరావు, 2014, 2019లో వైసీపీ నుంచి చిర్ల జగ్గిరెడ్డి విజయం సాధించారు.



# ఏకపక్ష మ్యాచ్‌లకు చెక్

## హైబ్రిడ్ పిచ్‌లపై ఆట
## ఐపిఎల్‌లో మరో ప్రయోగం
### బ్యాటర్లు, బౌలర్లకు సమాన అవకాశం



**న్యూఢిల్లీ:** క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణపై భారత్ మరో కొత్త ప్రయోగానికి తెరతీసింది. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17లో ఇప్పటికే కొత్త రూల్స్‌తో ప్రయోగాలు చేస్తున్న బిసిసిఐ మరో ప్రయోగానికి రెడీ అయింది. ఏపక్షంగా సాగుతున్న మ్యాచ్‌లకు చెక్ పెట్టే లక్ష్యంతో దేశంలోనే తొలి సారిగా హైబ్రిడ్ పిచ్‌లను ఏర్పాటు చేసే దిశగా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) చర్యలు చేపట్టింది. తద్వారా బ్యాటర్లు, బౌలర్లకు సమానంగా సహకరించేలా హైబ్రిడ్ పిచ్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రస్తుతం క్రికెట్‌లో నాన్ హైబ్రిడ్ పిచ్ (డస్ట్, గ్రీన్ పిచ్)లు వాడుతున్నారు. ఇందులో కొన్ని బ్యాటింగ్‌కు అనుకూలిస్తే, మరికొన్ని బౌలింగ్‌కు సహకరిస్తాయి. ఈ నేపథ్యంలో ఈ ఐపీఎల్ సీజనులో ఎక్కువ శాతం ఏకపక్షంగా సాగుతున్నాయి. బ్యాటర్లే బాదేస్తున్నారు తప్ప బౌలర్ల విజృంభణ అంతంత మాత్రంగానే ఉంటోంది. ఇలా ఈ సీజనులో 200కు పైగా స్కోరులు తరచూ నమోదవుతున్నాయి. 200+ లక్ష్యం కూడా నిలవట్లేదు. ఇప్పటి వరకూ జరిగిన 55 మ్యాచ్‌ల్లో 30 ఇన్నింగ్స్‌ల్లో 200+ స్కోరు, 12 సార్లు 190-200 మధ్య రికార్డ్ స్కోర్లు నమోదయ్యాయి. సన్ రైజర్స్ హైదరాబాద్ అయితే ఏకంగా రెండు సార్ల ఐపీఎల్‌లో కేవలం నాలుగు మ్యాచ్‌ల వ్యవధిలో అత్యధిక స్కోరు రికార్డును బ్రేక్ చేసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో జరిగిన మ్యాచ్‌లో సన్ రైజర్సు 287 పరుగుల స్కోరు చేస్తే, ఆ కొండంత లక్ష్యాన్ని ఛేదించే దిశగా బెంగుళూరు జట్టు 262 పరుగుల స్కోరుకు దగ్గరగా వెళ్లింది. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ 223 పరుగులు చేస్తే, రాజస్థాన్ రాయల్స్ ఆఖరు బంతికి ఆ లక్ష్యాన్ని ఛేదించింది.

ఇలా ఈ భారీ స్కోర్ల పోరున్నింటిలో బౌలర్లు దారుణంగా తేలిపోయారనే చెప్పాలి. వీటన్నింటికి కారణం పిచ్ నుండి సహకారం ఏ మాత్రం వారికి లేకపోవడమే. అందుకే ఒక్క మంచి బంతిని కూడా బౌలర్లు సంధించ లేకపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో బ్యాటర్లు, బౌలర్లకు సమానంగా సహకరించేలా హైబ్రిడ్ పిచ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాల స్టేడియం వేదికగా జరిగే ఐపీఎల్ మ్యాచ్ కోసం ఈ హైబ్రీడ్ పిచ్‌లను ఉపయో గించనున్నారు.

ఈ ట్రాక్‌ల్లో సహజసిద్ధమైన గడ్డిని అమరుస్తున్నారు. వీటితో పాటు 5 శాతం పాలిమర్ కూడా కలిసి ఉంటుంది. దీంతో పిచ్‌లు చాలా సేపు తాజాగా ఉంటాయి. బౌలర్లు సమర్థవంతంగా బంతులు సంధించవచ్చు. స్థిరంగా బౌన్స్ రాబట్టవచ్చు. ఈ హైబ్రిడ్ పిచ్‌లపై తొలి మ్యాచ్ ఈ సీజనులో ఈ నెల 9వ తేదీన పంజాబ్ కింగ్స్‌కు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య హైటెన్షన్ మ్యాచ్ జరగనుంది. ఈ రిజల్ట్ ఆధారంగా త్వరలో అహ్మదాబాద్, ముంబయి స్టేడియంలలో కూడా ఈ హైబ్రిడ్ పిచ్‌లను ఏర్పాటు చేయనున్నారు.



## మహిళా టి20లో ఎదురు లేని భారత్
### బంగ్లాతో 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 4 ఆధిక్యత
### ఈ నెల 9 జరగనున్న చివరి మ్యాచ్

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ టూర్‌లో ఉన్న టీమిండియా మహిళల క్రికెట్ జట్టు వరుస విజయాలతో ఎదురు లేకుండా పోయింది. బంగ్లాదేశ్ మహిళల క్రికెట్ టీమ్‌తో జరుగుతున్న 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ మహిళా టీమ్ తమదైన శైలిలో విరుచుకుపడుతోంది. వరుసగా నాలుగో టీ20లోనూ బంగ్లాదేశ్ జట్టును చిత్తుచేసి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 4-0తో ఆధిక్యంలో నిలిచింది. తాజాగా వర్షం అంతరాయం కలిగించిన మ్యాచ్‌లో ఇండియా 56 పరుగులు (డక్ వర్త్) తేడాతో గెలిచింది. 14 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలుత ఇండియా 6 వికెట్ల నష్టానికి 122 పరుగుల చొప్పున స్కోర్ సాధించింది.

హర్మన్ ప్రీత్ కౌర్ 26 బంతుల్లో 39 పరుగులు, 5 ఫోర్లు కొట్టగా, రిచా ఘోష్ 15 బంతుల్లో 24 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్, శృతి మంధాన 18 బంతుల్లో 22 పరుగులు, 3 ఫోర్లు, దయాలన్ హేమలత 14 బంతుల్లో 22 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సులతో రాణించారు. ఇక షఫిలీ వర్మ 4 బంతుల్లో 2 పరుగులకే ఔట్ అయింది. అలాగే సజీవన్ సజన 5 బంతుల్లో 8 పరుగులు, ఒక ఫోరుతో నాటౌట్‌గాను, పూజా వస్త్రాకర్ 2 బంతుల్లో ఒక పరుతోనే ఔటయింది. ఆ తర్వాత బంగ్లాదేశ్ ఉమెన్ టీమ్ టార్గెట్‌ను 125 రన్స్‌గా లెక్కగట్టగా ఛేజింగ్‌లో ఆ టీమ్ 14 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 68 పరుగుల స్వల్ప స్కోరు మాత్రమే చేసింది. దిలారా అక్తర్ 25 బంతుల్లో 21 పరుగులు, 2 ఫోర్లు, రుబియా హైడర్ 17 బంతుల్లో 13 పరుగులు, ఒక ఫోరు, షహరోఫా ఖతన్ 11 బంతుల్లో 11 పరుగులు చేసి, 2 ఫోర్లు చేసి బంగ్లాదేశ్ జట్టు స్కోరుకు ఊపిరి పోయగా, రీతు మోని 6 బంతుల్లో ఒక రన్, ముర్షిదా ఖాతూన్ 5 బంతుల్లో ఒక రన్, నిగర్ సుల్తానా 2 బంతుల్లో 1 పరుగుతో పేలవ ప్రదర్శన చేశారు. ఈ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ మ్యాచ్ అవార్డు టీమిండియా ప్లేయర్ హర్మన్‌కు లభించింది. ఇక బాంగ్లాదేశ్, భారత్ మధ్య 5 మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటి వరకూ 4 మ్యాచ్‌లు జరగ్గా, చివరి మ్యాచ్ ఈ నెల 9వ తేదీన జరగనుంది.



## విశ్వ క్రీడలకు భారత్ అథ్లెట్ల అర్హత

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ పురుషుల, మహిళల 4/400 రిలే జట్లు బెర్తును దక్కించుకున్నాయి. నసావు (బహమస్) వేదికగా జరగుతున్నప్రపంచ అథ్లెటిక్స్ రిలేస్‌లో భారత్‌కు రెండో స్థానం దక్కడంతో ఇరు జట్లకూ ఒలింపిక్స్‌కు కోటా ఖరారైంది. మహిళల విభాగం రెండో రౌండ్ హీట్‌ను తెలుగమ్మాయి జ్యోతికా శ్రీదండి, రూపాలీ చౌదరీ, ఎంఆర్ పూవమ్మ, సుభా వెంకటేషన్ 3 నిముషాల 29.35 సెకన్లలోనే పూర్తి చేసి 3 నిముషాల 28.54 సెకన్లలో పూర్తి చేసిన జమైకా తర్వాత రెండో స్థానంలో నిలిచారు. మరోవైపు 4/400 రిలే రేసులో మహ్మద్ అనాస్, మహ్మద్ అజ్మల్, అరోకియా రాజీవ్, అమోజ్ జాకబ్‌తో కూడిన పురుషుల జట్టు 3 నిముషాల 3.23 సెకన్ల వ్యవధిలో లక్ష్యాన్ని పూర్తిచేసింది. అమెరికా 2 నిముషాల 59.95 సెకన్ల వ్యవధితో అగ్రస్థానాన్ని దక్కించుకుంది.

## ఏసియన్ బాక్సింగ్‌లో భారత్ గోల్డెన్ పంచ్‌లు



**న్యూఢిల్లీ:** ఏషియన్ అండర్-22 యూత్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో భారత యువ బాక్సర్లు తమ ప్రత్యర్థులను పసిడి పంచ్‌లతో అదరగొడుతున్నారు. ఆస్తానా వేదికగా జరిగిన వేర్వేరు కేటగిరీలలో భారత్ బాక్సర్లు ఐదు స్వర్ణాలను కైవసం చేసుకున్నారు. పురుషుల 48 కిలోల ఫైనల్‌లో బ్రిజేష్ 5-0 తేడాతో కిర్గిస్థాన్‌కు చెందిన ముమినోవ్‌ను మట్టి కరిపించాడు. 51 కిలోల విభాగంలో భారత్ బాక్సర్ ఆర్యన్ కిర్గిస్థాన్‌కు చెందిన కమిలోవ్‌ను ఓడించి భారత్ ఆనందాన్ని డబుల్ చేశాడు. అలాగే 63.5 కిలోల విభాగంలో యశ్వర్ధన్ 4-1తో తజకిస్థాన్ బాక్సర్ గపురోవ్ రుస్తన్‌ను చిత్తు చేశాడు.

ఇక మహిళా బాక్సింగ్‌లో సైతం భారత్ గోల్డెన్ పంచ్‌లు విసిరారు. మహిళల 52 కిలోల కేటగిరీలో నిషా 5-0తో కజకిస్థాన్‌కు చెందిన ఒటిస్ బెను మట్టికరిపించగా, 52 కిలోల విభాగంలో లక్ష్మి రిఫరీ స్టాప్ ది కాంటెస్ట్ (ఆర్‌ఎస్‌సి) నిర్ణయంతో మంగోలియాకు చెందిన నొముండరీపై గెలిచి స్వర్ణం గెలుచుకున్నారు. మరో తొమ్మిది మంది తమ ఫైనల్ బౌట్లలో ఓడి సిల్వర్ మెడల్స్‌తో ఇంటిదారి పట్టారు.

## వాణిజ్యం

## ట్రేడింగ్ వేళలు పొడిగింపు ఇప్పట్లో లేనట్లే!

**ముంబై, మే 7:** డెరివేటివ్స్ సెగ్మెంట్‌లో ట్రేడింగ్ సమయంలో పొడిగించేందుకు నేషనల్ స్టాక్ ఎక్చేంజ్ చేసిన ప్రతిపాదనను మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి పక్కన పెట్టింది. స్టాక్‌బ్రోకర్ కమ్యూనిటీలో ఈ అంశంపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ ప్రతిపాదనను తిరస్కరించింది. ఎన్ఎస్ఇ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆశిష్ కుమార్ చౌహాన్ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో ప్రధాన ఎక్ఛేంజీలైన బిఎస్ఇ, ఎన్ఎస్ఇ కార్యకలాపాలు మధ్యాహ్నం 3.30 గంటలతో ముగుస్తున్నాయి. క్యాష్, ఎఫ్అండ్ఒ సెగ్మెంట్‌లో ట్రేడింగ్ కూడా అదే సమయంతో నిలిచిపోతోంది. అంతర్జాతీయ పరిణామాలకు అనుగుణంగా వ్యవహరించేందుకు వీలుగా తొలి దశలో ఇండెక్స్ ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ ట్రేడింగ్‌ను సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు నిర్వహించాలని ఎన్ఎస్ఇ సెబీకి ప్రతిపాదించింది. రెండో దశలో రాత్రి 11.30 గంటల వరకు, మూడో దశలో క్యాష్ మార్కెట్ ట్రేడింగ్ గంటలను సాయంత్రం 5 గంటల వరకు పొడిగించాలి తన ప్రతిపాదనల్లో పేర్కొంది. దేశీయ కాలమానం ప్రకారం, మన మార్కెట్ల అనంతరం యూరోపియన్ మార్కెట్లు ప్రారంభమవుతాయి. అమెరికా మార్కెట్లు రాత్రి 7 గంటలకు తెరుచుకుంటాయి. దీనివల్ల మార్కెట్ అనంతరం అంతర్జాతీయంగా ఏదైనా పరిణామం జరిగితే, దానికి అనుగుణంగా ట్రేడర్లు అప్రమత్తం అవ్వడానికి వీలుంటుందని ఎన్ఎస్ఇ పేర్కొంది. ఎన్ఎస్ఇ చేసిన ఈ ప్రతిపాదన పట్ల కొందరు స్టాక్ బ్రోకర్లు అభ్యంతరాలు లేవనెత్తారు. ట్రేడింగ్ సమయం పెంపు వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై ప్రభావం పడుతుందని అభిప్రాయపడ్డారు.



దీనివల్ల అదనపు మ్యాన్ పవర్ కూడా అవసరం పడుతుందని, నిర్వహణ పరమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని సంప్రదాయ స్టాక్ బ్రోకర్లు, సెబీకి తమ అభిప్రాయాన్ని తెలియచేశారు. డిస్కౌంట్ బ్రోకర్లు మాత్రం గడువు పొడిగింపునకు మొగ్గుచూపారు. ఈ ప్రతిపాదనపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో ప్రస్తుతానికి ఈ నిర్ణయాన్ని సెబి పక్కనపెట్టింది. భవిష్యత్తులో బ్రోకర్ల మధ్య ఏకాభిప్రాయం కుదిరితే ట్రేడింగ్ సమయం పెంపు పట్టాలెక్కే అవకాశం ఉంది.

## లావాదేవీల్లో ఫోన్‌పే, గూగుల్‌పే టాప్

**ముంబై, మే 7:** యుపిఐ లావాదేవీల విషయంలో ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటిఎం వాటా నానాటికీ తగ్గుతోంది. ఈ యాప్ వేదికగా చేసే యుపిఐ లావాదేవీలు వరుసగా మూడో నెలా క్షీణించాయి. ఏప్రిల్ నెలకుగానూ ఎన్‌పిసిఐ విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. పేటిఎం వేదికగా మార్చిలో 1230.04 మిలియన్ లావాదేవీలు జరగ్గా, ఏప్రిల్ నెలకొచ్చేసరికి 9శాతం క్షీణించి 1117.13 మిలియన్ లావాదేవీలు మాత్రమే నమోదయ్యాయి. మొత్తం యుపిఐ లావాదేవీల్లో కంపెనీ వాటా సైతం 8.4శాతానికి చేరింది. ఫిబ్రవరిలో ఈ వాటా 10.8శాతంగానూ, మార్చిలో 9.13శాతంగానూఉంది. ఇక యుపిఐ లావాదేవీల్లో ఫోన్‌పే, గూగుల్ పే హవా కొనసాగుతోంది. 6500 మిలియన్ లావా దేవీలతో 48.8శాతం మార్కెట్ వాటాతో ఫోన్‌పే అగ్రస్థానంలో కొనసాగుతుండగా, 5,027.3 మిలియన్ లావాదేవీలు, 37.8శాతం వాటాతో రెండో స్థానంలో గూగుల్‌పే కొనసాగుతోంది. లావాదేవీలు, మార్కెట్ వాటా పరంగా తక్కువే అయినప్పటికీ, ఇతర యాప్‌ల నుంచి పెద్దగా పోటీ లేకపోవడంతో పేటిఎం మూడో స్థానంలో కొనసాగుతోంది. క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపుల కోసం ఉపయోగించే క్రెడ్ యాప్ నాలుగో స్థానంలో ఉంది. ఏప్రిల్ నెలలో 138.46 మిలియన్ లావాదేవీలను ఈ యాప్ నిర్వహించింది. పేటిఎం లావాదేవీలతో పోలిస్తే ఎనిమిదోవంతు మాత్రమే.



యుపిఐలావాదేవీల విషయంలో ఫోన్‌పే, గూగుల్‌పే మొదటి నుంచీ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. పేటిఎం మూడోస్థానంలో ఉన్నప్పటికీ, ఒకప్పుడు మెరుగైన మార్కెట్ వాటా ఉండేది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఎప్పుడైతే ఆర్‌బిఐ చర్యలు తీసుకుందో అప్పటి నుంచి పేటిఎం లావాదేవీల్లో పతనంమొదలైంది. మార్కెట్‌వాటాలో క్షీణత మొదలైంది. ఆ సమయంలో టాప్-2లో ఉన్న యాప్‌ల మార్కెట్ వాటా పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం థర్డ్ పార్టీ అప్లికేషన్ ప్రొవైడర్‌గా పేటిఎం వ్యవహరిస్తోంది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్ బ్యాంకులు పేటిఎంకు పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ బ్యాంకులుగా వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పేటిఎం తన స్థానాన్ని పదిలం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది.

## భారత్ ఎఫ్ఎంసిజి 6.6శాతం వృద్ధి

**న్యూఢిల్లీ, మే 7:** భారతీయ ఎఫ్ఎంసిజి పరిశ్రమ 6.6శాతం వృద్ధిని కనబరుస్తుందని ఒక నివేదిక వెల్లడించింది. 2023 మొదటి మూడు నెలల్లో నమోదైన 3.1శాతం వృద్ధితో పోలిస్తే, ఈ త్రైమాసికంలో వాల్యూమ్ పరంగా దానిని అధిగమించిందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా ఒకప్పుడు పట్టణ ప్రాంతాల్లో ఎఫ్ఎంసిజికి మంచి ఆదరణ ఉండగా, రాను రాను అది కాస్త క్షీణిస్తుంది. ఇదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ వృద్ధి క్రమంగా పెరుగుతోంది. 2024 మొదటి త్రైమాసికంలో గ్రామీణ వృద్ధి, పట్టణ వృద్ధిని మించిపోయింది. గతంలో పోలిస్తే, ఈ త్రైమాసికంలో 5.7శాతం పడిపోయింది. జాతీయ స్థాయిలో ఆహార, ఆహారేతర రంగాలు రెండూ వినియోగ వృద్ధికి దోహదపడ్డాయి. మార్చి 3, 2024 వరకు మూడునెలల్లో, నాన్-ఫుడ్ కేటగిరీకి ఎక్కువ డిమాండ్ ఉంది. అదే ఆహార రంగంలో వాల్యూమ్ వృద్ధి నాలుగవ త్రైమాసికంలో 5.3శాతం నుంచి వరుసగా 4.8శాతానికి తగ్గింది. దీనికి వ్యతిరేకంగా ఆహారేతర వర్గాలు మెరుగుపడ్డాయి. నాలుగవ త్రైమాసికం 2023లో 9.6శాతంతో పోలిస్తే సమీక్ష కాలంలో 11.1 శాతానికి చేరుకుంది. దీనిలో గ్రామీణ ప్రాంతాల్లో నుంచి 12.8శాతం వృద్ధి చెందింది. ప్రత్యేకించి వ్యక్తిగత సంరక్షణ, పర్సనల్ కేర్ అండ్ హోమ్ కేర్ విభాగాలకు మంచి ఆదరణ నెలకొంది. ఎఫ్ఎంసిజి పరిశ్రమలో పెద్ద, చిన్న కంపెనీల మధ్య పోటీ నెలకొంది. పెద్ద కంపెనీలతో పోలిస్తే గత రెండు త్రైమాసికాల్లో చిన్న తయారీదారులు ఆహారేతర విభాగాలలో ఎక్కువ వాల్యూమ్ వృద్ధి రేటును చూపించారని నివేదిక పేర్కొంది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నా, సూచీలు గరిష్టస్థాయిలకు చేరడంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. ఉదయం సెన్సెక్స్ 73,973.30 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 73,259.26 పాయింట్ల వద్ద కనిష్టానికిచేరింది. చివరికి సెన్సెక్స్ 383.69 పాయింట్లు నష్టపోయి 73,511.85 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 140.90 పాయింట్లు నష్టపోయి 22,302.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.52గా ఉంది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, టిసిఎస్, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఆసియా మార్కెట్లలో సియోల్, టోక్యో, షాంఘై రాణించగా, హాంకాంగ్ మార్కెట్లు నష్టపోయాయి.



## ఆఫీసు అమ్మేస్తున్న అదానీ..


**ముంబై, మే 7:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో అదానీగ్రూప్ కంపెనీ తనకున్న 10 అంతస్తుల ఆఫీసు కార్యాలయాన్ని విక్రయించాలని నిర్ణయించింది. మహానగరంలోని ఎక్కువగా రద్దీ ఉండే కమర్షియల్ ఏరియా అయిన బాంద్రా కుర్లా కాంప్లెక్స్ ఏరియాలో ఉన్న అదానీ రియాల్టీకి చెందిన వాణిజ్య సముదాయాన్ని విక్రయించడానికి సిద్ధమైంది. విక్రయించబోతున్నది అదానీ గ్రూప్ రియల్ ఎస్టేట్ విభాగమైన అదానీ రియాల్టీకి చెందిన కార్యాలయ భవనం అని తెలుస్తోంది. 10 అంతస్తుల ఆఫీస్ బిల్డింగ్ ఇన్‌స్పైర్ బికెసికెసిని విక్రయించేందుకు అదానీ రియాల్టీ కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్న విషయం విదితమే. తాజాగా అదానీ గ్రూప్ ఈ బిల్డింగ్ విక్రయంకోసం అమెరికాకు చెందిన ప్రసిద్ధ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ బ్లాక్‌స్టోన్ గ్రూప్‌తో సీరియస్ చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది.



ఈ ప్రాపర్టీని అమెరికా ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్న ప్రైవేట్ ఈక్విటీ సంస్థ రూ.1,800 కోట్ల నుంచి రూ.2వేల కోట్లు వెచ్చించి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే చాలా కాలంగా అదానీ గ్రూప్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ విభాగం ఈ ప్రాపర్టీని విక్రయించి 10 అంతస్తుల కార్యాలయ భవనాన్ని మానిటైజ్ చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్న విషయం విదితమే. దీని విక్రయానికి అదానీ గ్రూప్ గతంలో బ్రూక్‌ఫీల్డ్ ఇండియా, షాపూర్జీ పల్లోంజీ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్‌తో సహా దేశవిదేశాల్లోని ప్రముఖ పెట్టుబడిదారులతో చర్చలు జరిపింది. బ్లాక్‌స్టోన్ గ్రూప్ కూడా ఇంతకుముందు ఆస్తిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపింది. చాలా సంవత్సరాల తర్వాత అదానీ రియల్టీ మళ్లీ ఆస్తిని కొనుగోలు చేయడానికి అమెరికా సంస్థ ఆసక్తి కనబరుస్తోంది. కరోనా మహమ్మారి సమయంలో అనిశ్చితి కారణంగా 2020లో చర్చలు విఫలమయ్యాయి. అయితే ఇప్పుడు ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్ పెరగడంతో బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ ప్రాంతం విలువపెరిగింది. కాబట్టి ఈ ప్రాపర్టీని కొనేందుకు అమెరికాపెట్టుబడి సంస్థ తన ఆసక్తిని కనబరుస్తున్నట్లు తెలిసింది.

## ఇంటెల్‌తో మెక్‌కాఫే టైఅప్

**ముంబై, మే 7:** యుఎస్ ఆధారిత సైబర్ సెక్యూరిటీ కంపెనీ మెక్‌కాఫే అమెరికన్‌చిప్ తయారీ సంస్థఇంటెల్ సహకారంతో డీప్‌ఫేక్ డిటెక్షన్ టెక్నాలజీను రూపొందిస్తుంది. కథనాల ప్రకారం మెక్‌కాఫే డీప్‌ఫేక్ డిటెక్టర్ సింథటిక్ కంటెంట్‌ను గుర్తించడానికి ఇంటెల్‌కోర్ అల్ట్రా ప్రాసెసర్‌లలోని న్యూరల్ ప్రాసెసింగ్ యూనిట్ (ఎన్‌పియు)ను వాడు కుంటూ ఏఐ అల్గారిథమ్‌లను అమలు చేస్తుంది. డీప్‌ఫేక్ ప్రాసెసింగ్‌కోసం వ్యక్తిగత డేటాను క్లౌడ్‌కు పంపాల్సిన అవసరం లేకుండా విశ్లేషణ మొత్తం డివైజ్‌లోనే జరుగుతుందని మెక్‌కాఫే తెలిపింది. ఈ ప్రక్రియ వినియోగదారు గోప్యతకు ప్రాధాన్యం ఇస్తుందని చెప్పింది. ఈ టెక్నాలజీ పనితీరును 300శాతం మెరుగుపరిచేలా కొత్త విధానం ఉపయోగ పడుతుందని తెలిపింది. రానున్న కొన్ని నెలల్లో డీప్‌ఫేక్ సంబంధించిన వీడియోలను కనుగొనేందుకు మరిన్ని ల్యాంగ్వేజీలను వినియోగించనున్నట్లు చెప్పింది. మెక్‌కాఫే డీప్ ఫేక్ డిటెక్టర్ ఏఐ ఆధారిత టెక్నిక్‌లను వినియోగిస్తుంది. ఏఐ ట్రాన్స్‌ఫామ్ ఆధారిత 'డీప్ న్యూరల్ నెట్‌వర్క్' మోడల్‌లతో ఇది పని చేస్తుందని కంపెనీ తెలిపింది. ఈ సందర్భంగా మెక్‌కాఫే చీఫ్‌టెక్నాలజీ ఆఫీసర్ స్టీవ్ గ్రోబ్‌మాన్ మాట్లాడుతూ, 'ఇంటెల్‌తో కలిసి పనిచేయడం గొప్ప అనుభవాన్నిస్తుంది. ఏఐ రూపొందించిన డీప్‌ఫేక్‌ల్లో నకిలీ వాటిని గుర్తించేలా కొత్త టెక్నాలజీను వాడుతున్నాం.



ఇంటెల్ కోర్ అల్ట్రా ప్రాసెసర్ టెక్నాలజీకు చెందిన ఎన్‌పియును ఉపయోగిస్తున్నాం. దాంతో వినియోగదారులకు శక్తివంతమైన ఏఐ డీప్‌ఫేక్ డిటెక్షన్ సామర్థ్యాలను అందించనున్నామన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.